Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# గ్రామీణసంస్కృతి

## [అనంతపురంజిల్లా జానపదగేయాలు]

7369

F rwarded Free of Cost And
With the Complements of The
Department of Education,
Government of India, New Delhi

**డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation

Gurukul Ka

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# గ్రామీణ సంస్కృతి

## [ అనంతపురంజిల్లా జానపద గేయాలు ]

DONATION

Forwarded Free of Cost And
With the Complements of The
Department of Education,
Government of India, New Delhi

पुस्तकालय
पुस्तकालय

7969

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి, ఎం.ఏ., ఎం.ఫిల్.పి. హెచ్‌డి.
తెలుగు శాఖ
శ్రీ వై. యస్. రాజారెడ్డి డిగ్రీ కళాశాల,
పులివెందుల - 516 390 (కడపజిల్లా)

★

ప్రచురణ:
జానపద యువ కళాకారుల సంఘం (రిజిష్టర్డ్)
సుబ్బరావుపేట (పోష్టు) ధర్మవరం మండలం,
అనంతపురం జిల్లా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : 1987 కాపీలు : 1000

వెల రూ. 25-00

ప్రతులకు : శ్రీమతి సి. లక్ష్మీకాంతమ్మ
జానపద యువ కళాకారుల సంఘం (రిజిష్టర్డ్)
సుబ్బరావుపేట (పోస్టు) ధర్మవరం మం॥ అనంతపురం.

ముద్రణ :
శ్రీ. శ్రీనివాస ప్రింటింగ్ ప్రెస్,
పులివెందుల - 516 390

ఈ గ్రంథ ముద్రణకోసం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖవారిచే నాలుగు వేల రూపాయలు ధనసహాయం పొందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రథమ ముద్రణ : 1987 కాపీలు : 1000

వెల రూ. 25-00

ప్రతులకు : శ్రీమతి సి. లక్ష్మీకాంతమ్మ
జానపద యువ కళాకారుల సంఘం (రిజిష్టర్డ్)
సుబ్బరాపుపేట (పోస్టు) ధర్మవరం మం॥ అనంతపురం.

ముద్రణ :
శ్రీ శ్రీనివాస ప్రింటింగ్ ప్రెస్;
పులివెందుల - 516 390

ఈ గ్రంథ ముద్రణకొనం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖవారిచే నాలుగువేల రూపాయలు ధనసహాయం పొందింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# గ్రామీణ సంస్కృతి

## [ అనంతపురంజిల్లా జానపద గేయాలు ]

★

డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డి, ఎం.ఏ., ఎం.ఫిల్.పి.హెచ్‌డి.
తెలుగు శాఖ
శ్రీ వై. యస్. రాజారెడ్డి డిగ్రీ కళాశాల,
పులివెందుల - 516 390 (కడపజిల్లా)

★

ప్రచురణ :
జానపద యువ కళాకారుల సంఘం (రిజిష్టర్డ్)
సుబ్బరావుపేట (పోస్టు) ధర్మవరం మండలం,
అనంతపురం జిల్లా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మశ్రీ, కళాప్రపూర్ణ
డా॥ సి. నారాయణరెడ్డి, ఎం.ఏ. పి హెచ్.డి, డి లిట్.
కు ల ప తి
ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హై ద రా బా దు.

## అ భి ప్రా యం

మన విశ్వవిద్యాలయాల్లోని తెలుగుశాఖల్లో జానపదసాహితీ పరిశోధన ముమ్మరిస్తున్నది. తెలుగు జానపద గీతాల గురించి సాముదాయికంగా మొదలైన ఈ పరిశోధన క్రమంగా జిల్లాలవారిగా తాలూకాల వారీగా విస్తరిస్తున్నది. ఇది పరిశోధన రంగంలో వికేంద్రీకరణ దృష్టి ప్రత్యేకంగా పరిశీలన దృష్టి.

చిరంజీవి చిగిచర్ల కృష్ణారెడ్డి ఇదివరకే అనంతపురం జిల్లాలోని ధర్మవరం తాలూకా జానపద గేయాలపై పరిశోధన్సాసి ఎం. ఫిల్. డిగ్రీ పొందాడు. ఇప్పుడు అనంతపురం జిల్లా జానపద గేయాలను గురించి విస్తృతంగా పరిశోధించి ఈ గ్రంథం వెలువరిస్తున్నాడు. ఈ పుస్తకంలో వ్యవసాయానికి, గృహ జీవనానికి, సామాజిక వ్యవస్థకు సంబంధించిన ఎన్నో పల్లె పాటల్ని సేకరించి చేసిన పరిశీలన ఆసక్తిదాయకంగా ఉంది. ఎన్నెన్నో పాటల్ని ఎంతో ప్రయాసపడి సేకరించి విశ్లేషించి వాటిచుట్టూ అల్లుకున్న అనుభూతిని, సంస్కృతిని ఎంతో హృదయంగమంగా వ్యాఖ్యానించి చూపిన చిరంజీవి చిగిచర్ల కృష్ణారెడ్డి కృషీవలత్వానికి నా అభినందనలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య కొలకలూరి ఇనాక్
అధ్యక్షులు.
ఆంధ్ర భారతి
శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం.

## ఒక మాట

డాక్టర్ సి. కృష్ణారెడ్డి మా విద్యార్థి. విద్యార్థిగా, పరిశోధకుడుగా, ఉపాధ్యాయుడుగా మా కందరికీ అమితంగా ప్రీతిపాత్రుడు.

జానపదసాహిత్యం కృష్ణారెడ్డికి అభిమానవిషయం. అందులోను సేకరణ అతనికి అత్యంత ఇష్టం.

జానపద కళల్లో అతనికి కొంతపరిచయం, ప్రవేశం అభినివేశం ఉన్నాయి.

గ్రామజీవితంలో లభించే సాహిత్య రూపాలు సేకరించి ప్రచురించే కృషికీ గ్రంథం ఉదాహరణ.

పల్లెసంస్కృతికీ ప్రతిబింబంగా ఉండే జానపద సాహిత్యం-యాల పాటలు-కవిలిపాటలు-పాలిపాటలు సేకరించి, పరిష్కరించి, పరిచయించి ప్రచురించేపని ఉత్తమకార్యం.

పరిశోధన ముగిసి ఉద్యోగందొరికి, ఊరికే ఉండకుండా పరిశోధన ప్రాంగణంలో వెదుకులాడుతున్న డా॥ సి. కృష్ణారెడ్డి సమీపభవిష్యత్తులో ఉత్తమ పరిశోధకుడుగా సముచిత పరిశోధన గ్రంథం. ఆంధ్రదేశానికి సమర్పించగలడని నమ్ముతున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆచార్య తుమ్మపూటి కోటీశ్వరరావు
ఆంధ్ర భారతి
శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపురం.

# జానపద గేయతత్త్వం

పల్లీ నాగరికతా పట్టణ నాగరికతా అని నాగరికతలు రెండురకాలు రెండుచోట్లా మనిషే అయినా పరిసరాలు సందర్భాలు భిన్నంగా వున్నందున వాటి ప్రభావం మనిషి మనస్తత్త్వం మీద మారటం సంభవిస్తున్నది. ఇది ప్రకృతిప్రభావం ఇది సాంఘిక దృష్ట్యా చూడటం అంటేనే కాదు. మనిషికి శైశవావస్థ, బాల్యం ఎలానో సాంఘికంగా యుగ చరిత్రలవి అలాగే. ప్రాచీన కాలంలో మనిషి అమాయకుడు వాటి నాగిరికత మననాగరికతలాగాలేదు. అమాయకత్వం-ఋజుత్వం-సారళ్యం వాడి మాటవెనుక స్వభావాలు. పట్టణంలో-కాపట్యం మాయకత్వం-వక్రత మాటవెనుక స్వభావాలు. ఇవిమానసిక దృష్ట్యా కాబట్టి మనస్తత్త్వ దృష్టి సాంఘికదృష్టిలో దీన్నిచూడాలి.

జానపద నాగరికతలో వ్యక్తివుండడు. నేను-కు-బదులు 'మనం' వుంటుంది. జానపదుడంటే జానపద ప్రతిప్రతినిధి. వ్యక్తి ఆపల్లెజీవితమే అదీవీడూ వేరుగావుండరు. ఇది పట్టణ కృత్రిమ నాగరికతలో వుండరు అయితే మరి నాగరికులు అంటే ఏమిటి? హేవలాక్‌ఎల్లీస్ అన్నాడు (సెక్స్‌అండ్ సివిలిజేషన్) నాగరికులు అంటే చాలామంది గ్రంథాలు వ్రాశారు, నిర్వచించారు. కాని అదేమిటో నాకుతెలియదని కాబట్టి నాగరికత ఎవరికివాడు తనదేననుకోవటమేతప్ప ఇది ఇదని చెప్పటం కష్టం. కొన్నికొన్ని విషయాల్లో పల్లెలోవున్న సాంఘికమైన ఐక్యం పట్టణాల్లోలేదు ఈదృష్టిలో పల్లీనాగరికతే నాగరికత తప్ప పట్టణానికి కానేకాదు. కాని లోకదృష్ట్యా వేరుగా చెప్పబడుచున్నది. అందుకే జానపదుని పాటల్లో జానపదం పల్లెఅంతావుంటుంది. వాడిమనస్సు సాంఘికంతప్ప వైయక్తికం కాదు. బహుశా ఇది జానపదకవితాత్మ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జానపదక విత్వతత్త్వం ఈ దృష్టితో చూస్తే దానివిషయ పరిధిలా నిర్వచించుకోవచ్చు లేక ఈ దృక్కోణాలు అందులో ప్రధానంగా చూడ దగ్గవి 1 మనస్తత్త్వసంబంధం 2 మతసంబంధం 3 సంఘసంబంధం

ప్రాచీన నాగరకుడు వ్యక్తిబాల్యమూ పల్లీనాగరకుడు ఒకడే కనక ప్రపంచమంతా అవస్థలు మతదృష్టితో పెనవేసుకొనివున్నాయి వాడిఇల్లు ఒళ్ళు భగవన్నివాస స్థలాలు వాడిపరిసరాలు భగవంతుడివి వాడి జీవితం సర్వస్వం నాడికదు వాడిదే. ఇందుకే ఆ నాగరికతలో మనిషి ప్రతి కదలికా భగవచ్ఛలనమే అనుకొని జీవించాడు. ఇదంతా భయంనుండి పుట్టిందని కల్పనఅనీ అనుకొని నాగరకుడు తనస్వభావాన్ని వెల్లడించు కొన్నాడు. హేతువులు చెప్పుకొన్నాడు. ఇవితెలివితేటలపనితప్ప అనుభవం కాదు. జానపదుడికి తెలివితేటలతో నిమిత్తంలేదు. వాడికి మనస్సులేదు అనుభవమే హృదయమేవున్నది. వాడి న్యాయాన్యాయ నిర్ణయాలు పుస్త కాల్లోవికాదు హృదయంలోవి నిజానికి న్యాయాన్యాయ ధర్మాలు పుస్తకంలో వ్రాయబడక పూర్వం వేలసంవత్సరాలు మనిషి హృదయ ఫలకంమీదే వ్రాయబడి వున్నాయి. ఇదే ప్రమాణంగా జీవించేవాడి జీవితం వేరు.

ఇందుకే చిగిచర్ల కృష్ణారెడ్డి ఈగేయాల భూమికలో చాలాఅందమైన మాటన్నాడు. "రైతుకి కదిలే ప్రతి ఆకూ, పారే ప్రతి వాగూ నిర్జీవ పదార్థాలుకాదు. దేవతలనీ, వ్యవసాయం ఒకయోగమనీ" ఇది ఆర్ష నాగరికత. ఇందుకే రామాయణంలాంటి గ్రంథాల్లో నదులు దేవతలని వర్ణింపబడటం సంభవించింది. విశ్వామిత్రుని అక్క సత్యవతి నదిగా ప్రవహించుట, శబరి వాగైపారింది. ఈకథారహస్యమేమిటి? ఆ నదీ-వాగు తనసహచరులే జీవులేనన్న దృష్టి ఇందుకే జానపదకవిత్వం ప్రతీకాత్మక మంటున్నాం కపిలెపాటల్లో '2'వ పాటలో రైతు కపిలతోలటానికి వచ్చి "మేలుకోయెబావియిగంగా" అంటున్నాడు. ఆరే! బావి నిదురపోతున్నదా? ఆదిమనిషా కాకపోవచ్చు అక్కడి ప్రాణి ధర్మంలేదని ఎలాచెప్పగలం. ప్రతివస్తువులోనూ ప్రాణచలనమున్నది. రాయిలోనూ-మొద్దులోనూ-లోహల్లోను. ఇందుకే ఆధునిక చిత్రకళలో 'ప్రుడిటీ' అన్న కళాసూత్రం మీద ప్రతి అచేతన పదార్థాన్ని ప్రాణవంతమైన పదార్థంగా చిత్రించే శాఖ బయలుదేరింది. ఇది ప్రాచీన నాగరికతలో వున్నదే ఇందుకే తెనాలి రామకృష్ణుడొకచోట గోపికాతపస్సు వర్ణిస్తూ అమెకనులు మూసుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుండటాన్ని 'సుప్త నదియు' బోలెనన్నాడు. నిద్రబోతున్నదిలాగా వుందట ఆమె. కదలకా మెదలకా తపస్సుచేయటం. జానపదుని ఈ ఆరాధనాదృష్టి ప్రతి వస్తువునీ ప్రాణవంతంగా చూడటం మనం చెప్పుకొనే సమానతా సామ్యవాదంకంటె చాలా గొప్పది. మన సామ్యతను మనిషిదాకానే తీసుకొని పోవాలంటున్నాం నాడు అచేతన పదార్థందాకా తీసుకొని పోయాడు కనుక వాడిలోనున్న హృదయధర్మం. మనకు పోయినసంపదఅనుకోవాలి

ఇందుకే జానపదకవిత్వం ప్రతీకాత్మకమన్నాం. అక్కడ ప్రతివాడూ కృష్ణుడో, ధర్మరాజో, ప్రతిస్త్రీ యశోదో, కౌసల్యో. తల్లిలో యశోదా కౌసల్యలు, భార్యలో సీత, భర్తలో రామకృష్ణులో ఎందుకు చెప్పాలి? చెప్పుకోవాలి? ఇది ప్రధానలక్షణం అంటే జానపదుడు వ్యక్తికాదు. తనవ్యక్తిత్వం చరాచరాల జాతీయసంపదన్న బావనకు ప్రతినిధి ప్రతీక కనుక

కవిలి పాటల్లో (4) ఏడుగురక్కమ్మగారు అన్నపాటవుంది. ఇది అక్కదేవతలని పిలువబడే సప్త మాతృకల విషయం. బహుప్రాచీనమైంది అని జానపదునికి వారసత్వంగా పరిణమించి సంక్రమించిన సంపద సంప్రదాయమూ - అదృష్ట్యా ఇవిచూడాలి. ఏడుగురక్కలకు ఒకే తమ్ముడట వాడిపేరే పోతురాజు కవిలపాటల్లో పోతలన్న (6) ఇందుకే ఒకసామెతవుంది 'పనికిపోతురాజు తండికి తిమ్మరాజు' అని ఏడుగురక్కలకు ఒకేతమ్ముడు కనక పనిచేస్తే కందిపోతాడని పెంచారు కనక వాడు పనికి దొంగయినాడు

కాన్పుపాటల్లో తనకు పుట్టబోయే బిడ్డ నారాయణుడు కావాలని అతని లక్షణాలతో పుట్టాలనీ తల్లికోరుకోవటం ఈ మతదృష్టితోనే (చూడు కాన్పుపాటలు (1-2)

— మనస్తత్వ దృష్టి —

బొలిపదాలాంటి వాటిలో దేవత మర్మంగాలను వర్ణించటంలో మానవ కామభావం దేవతమీద ఆరోపితమైనది. ఇదిమానవ సహజ కామభావం పవిత్రీకృతం కవటానికి చిహ్నం నాగరకుడైన శిల్పి నుండి ఖజురిహో - కోణార్క వంటి దేవాలయాల మీద పవిత్ర కామ భావం శిల్పమై దివ్యంగా పరిణమించింది. ఈ శిల్పదృష్టి ప్రపంచంలో ఇతరత్రా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్పించదు వీనిని గూర్చి ఆధునిక మనస్తత్వ శాస్త్రకారుల ధోరణులు చూస్తే కామ భావంలోని జంతుత్వ క్షాళనమని స్పష్ట పడుతుంది అరిస్టాటిల్ ట్రాజెడీ విషయికంగాచెప్పిన కెథారిసిస్‌సిద్ధాంతం ఇక్కడా సమన్వయిస్తుంది. కామానికి రెండు దశలున్నాయి. ప్రతిభావానికీ ఇంతే. భౌతిక పశుదృష్టి, అభౌతిక కళాతత్త్వదృష్టి: భావాన్ని పరిత్యజించటం సన్యాసం అభావంలోని పశుత్వాన్ని క్షాళించి దివ్యంగా కళాబద్ధంగా ఆస్వాదించటం దాంపత్య జీవితరహస్యం. ఇందుకే పైశిల్పం కళద్వారా పశుభావం క్షాలితమై దివ్వంగా ఆవిర్భవింపచేసాడు శిల్పి. ఈదృష్టి కామదృష్టి బహిరంగంగా చిత్రితంకావటం పల్లీప్రాచీన నాగరకతో ఒకరహస్యం. కృతిమ నైతిక జీవితం దాన్నిపాడుచేసిందని హెవలాక్ ఎల్లీస్ అన్నాడు. ప్రాచీన జాతుల్లో పల్లీయుల్లో దానికి బహిరంగప్రకటన వుంది అందుకని వారు ఈవిషయంలొ మనకన్నా నాగరకులంటాడు ఎల్లీస్ మతదృష్టి కళాదృష్టి కామగత పశుత్వాన్నిచంపే సూత్రాలు ఈ దృష్టిలొ ఈ పాటలను పరిశోధించాలి. దీనిని 'ఆటోక్రిటిసిజమ్ సైకో సెక్సువలిజమ్ సబ్లిమేషన్' వంటి ఆధునిక కామశాస్త్రం మనస్తత్వ శాస్త్రం చెప్పిన మాటలదృష్ట్యా చూడాల్సిన అవసరం వుంది.

...; పరిశోధకుని కర్తవ్యం ;...

పాటలను సేకరించటం-వాటిని పైరీతిగా వివరించటం-వర్గీకరించటం వ్యాఖ్యానించటం ఈ దృష్టితో చిగిచర్ల క్రిష్టారెడ్డి పీఠికలు, భూమికలు వ్రాసాడు అందులొ ఒక క్రమబద్ధత కనిపిస్తుంది.

1 పాటబు వర్గీకరణ- ఉదా:- పాలిపదాలు-పాలిపాటలు
2 శబ్దాలకు అర్ధనిర్ణయం చేయటం ఉదాహరణకు పాలిఅంటేఏమిటి?
3 ఈ గేయాలమీద పూర్వపరిశోధన ఎలాజరిగిందో చెప్పటం.
4 గేయాల భావపరిధి విషయమూ వర్గీకరణానుగుణంగా చెప్పటం
5 ఆపాటలకు తాళలయలేవి? పాడేవారి వేషాలంకరణమెలావుంటుంది చెప్పటం ఉదాహరణకు కపిలపాటల విషయంగా అతడు చెప్పిన విషయం బాగుంది. బావిలొ మునిగేకుండ చప్పుడు బిళ్ళచప్పుడు పాటకు తాళలయలు కల్పిస్తాయనటం లాంటివి ఉదాహరణకు ఇదే విషయం శ్రీ కృష్ణదేవరాయలు వారు తనకావ్యంలొ వ్రాసాడు మునిగేకుండ చప్పుళ్ళు ఏలపాటలకు (కపిల పాటలకు) మద్దెల చప్పుళ్ళువుతున్నాయని.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకా ఈ గేయాల్లో సాంఘికదృష్టి ఆటలు-పాటలు ఆచారవ్యవహారాలు, గృహజీవితం పాటలరచనాకాలాదులు నిర్ధారితం కావటానికి ఎంతోకృషిజరిగింది అదంతా అతుక్కుంటూ ఇంకాపైకి పోవటానికిమెట్లు చాలావున్నాయి. భవిష్యత్పరిశోధనలొ అదితీరుతుందని ఆశించటం దోషం కాదు.

ఈ ప్రస్తుతదృష్టి అందులో ఒకమెట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డాక్టర్ హెచ్. యస్. బ్రహ్మానంద
రీడరు-ఆంధ్రభారతి
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం.
అ న ం త పు ర ం.

## ముందుమాట

ఇది ముందటిమాట అంటె ఆరంభం ఎప్పటిదో తెలియని గ్రామీణ సంస్కృతికి సంబంధించినదని అర్థం. మనిషిదున్నటం ఎప్పుడు నేర్చాడు? ఎప్పుడు మొదటిసారిగా అనుములు పండించాడు? ఎప్పుడు కోలాటం వేయటం నేర్చుకొన్నాడు? ఇల్లుతొలిసారి ఎలాకట్టాడు? ఇలాంటి ఆదశల్లోనే సంస్కృతి గ్రామీణ సంస్కృతి.

అనగనగనగా................అని కథమొదలెడతాం తందాన... అని పాటమొదలెడతాం. తయ్యకు తద్ధిమితా...అనికోలాటం ప్రారంభిస్తాం ఈ ప్రారంభాలు మానవుడి క్రమవికాసంలో భిన్నచారిత్రిక దశల్ని సూచిస్తున్నాయి ఒకడు హిందువు, మరొక్కడు ముస్లిం, ఇంకొకడు క్రిష్టియన్ ఆధునిక సమాజం సృష్టించుకొన్న తరగతులు వీళ్లు జానపదుడికి ఈ తగాదాలేదు. వాడికి ప్ర కృ తి తల్లి చైతన్యం తండ్రి వాళ్లదయతో తాను బతుకుతున్నానని గాఢంగా విశ్వసిస్తాడు. గంగమ్మ, మారెమ్మ,పోతేరమ్మ అందరూ తల్లులే. పోతురాజు, వీరభద్రుడు, గణపయ్య. జంగమయ్య అందరూ తండ్రులే. వాడిదాక "విశ్వ" సంసారం వాడిదాక 'మా' లోకం అందర్నీ అమ్మా, అన్నా, అక్కా, అత్తా, మామా అంటూగొంతెత్తి పిలుస్తాడు. పరాయి వాడికష్టాన్ని తనకేంపట్టనట్టు చూస్తూఊరుకోడు. వాళ్ళ బాధ తనబాధ తనసుఖాన్ని వాళ్ళుపంచుకోవాలంటాడు. కోరిసుఖాన్ని పంచుతాడుకూడా జానపద సాహిత్యావిర్భావానికి పడిమందికే తన అనుభవాల్ని పంచాలన్న తపనే ప్రధానకారణం. తనకష్టం ఇతరుల కష్టం లాంటిదే తనకు ప్రత్యేకంగా వచ్చిందేమీకాదు. అందుకే పాటలో తాను కనిపించడు. తనవారూ కనిపించరు. రాముడు-సీత-లచ్చుమన్న హనుమంతుడు, భరతుడు వీళ్లే ప్రత్యక్షమవుతారు. వీ ళ్ళం ద రూ తమకేమవుతారు? ఎప్పటివాళ్ళు? అన్నప్రశ్నలేదు. జానపదుడి భావనకు కొత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాతలులేవు. మతద్వేషాలులేవు మోహరాగం పాటల్నిపాడతాడు. జట్టిజాం పాటల్ని పాడుతాడు ఏసుమీద కీర్తనలు ఆలపిస్తారు. అన్నిటికీ జాన పదుడే ఆశించేఫలితం ఒకటే. తనతోటి మనుష్యులు సంతోషంగా వుండా లని ఈ సామరస్య మనోదృక్పథమే జానపద సాహిత్యావిర్భావానికి ప్రేరణం.

—: గ్రామీణ-సంస్కృతి-నగర నాగరికత :—

నగరంలో నాగరికత ఉంటుందంటారు; అంటే మనుష్యులు ఒక పద్ధతిలో జీవించడానికి అలవాటు చేసుకొంటారు. కేశాలంకరణ మొదలు మాట్లాడేపద్ధతిదాకా ఏదోఒక 'పడికట్టు' మార్గంలో పోవాలన్న తాపత్రయ పడతారు. గ్రామీణుడికి అనాగరికత ఉండదు. నాగరికుడి కంటికి జానపదుడు మొరటుగా కన్పిస్తాడు. దుస్తుల్లో శుభ్రత మాటల్లోనాణ్యత ఇవేం ఉండవు. తండికరాడ తనగల్లినంతా తింటారు. ఇతరులు ఏమను కొంటారో అన్న మీమాంస ఉండదు. అని అనుకోవడం వుంది. సామాన్యంగా నాగరికుల్ని జానపదుల్ని గురించి

పైన వర్ణించిన విషయమంతా స్థూలంగా కరక్టే-కాని జానపదత్వం పల్లెలో ఉండటానికి మాత్రం సంబంధించినదికాదు. జానపదత్వం ఒక ఆలోచన. ప్రకృతికీ మనిషికీ బుద్ధికీ ఉండే సంబంధానికి సంబంధించిన ఒక విశేషం. పాశ్చాత్యదేశాలలో 'రినైజాన్' తర్వాత మానవుడిలో యాం త్రికత పెరిగింది. వైజ్ఞానిక దృష్టి ప్రబలింది. ఫలితంగా ప్రకృతినుంచి ప్రతివస్తువునూ వేరుచేయడం మొదలుపెట్టారు. దాని వల్ల ఏర్పడ్డ అవగాహనే విజ్ఞానశాస్త్రం.

విజ్ఞానశాస్త్రం ఒకప్పుడు వెర్రితలలు వేసి ప్రపంచరహస్యాలను ఛేదించాలని ప్రయత్నించ సాగింది. దాని ఫలితంగానే మానవుని కున్న 'మనస్సును' ఒకమిథ్యా కల్పనగా భావించడం మొదలుపెట్టారు. నిరూ పించడానికి ప్రయత్నించారుకూడా.

నగరవాసుడు మనిషిలేని మనిషి. మరమనిషి. జానపదుడు మన సున్న మనిషి స్వేచ్ఛాజీవి. పాశ్చాత్యదేశాల్లో కాల్పనికోద్యమం (17: 18, 19 శతాబ్దులు) మళ్లీమనిషికున్న ఈభావవీథిని గురించి ఆలోచించడం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
మొదలు పెట్టింది (స్టారలీపొయిట్రీ) అని ఒకవిభాగం ఆవిర్భావం పొదింది. నగరనివాసాన్ని కవుల్నుచీదరించుకున్నారు ప్రకృతిలోని మనిషి కోల్పోయిన తాదాత్మ్యాన్ని మళ్లీసాధించడానికి ప్రయత్నించారు. నగరాల్లో నివసించినంత మాత్రాన మనిషి యంత్రం కాలేదని గుర్తించారు. కవితా దృష్టి, రసానుభవం, భక్తి, వేదాంతం ఇవన్నీ మానవుడిలో నగరవాసులైన నశించని మనోవ్యాపారాలు 'స్త్రీ' పురుషుడికన్నా ఈ మనోధర్మాల్ని ప్రపంచం మొత్తంమీద అధికంగా కల్గింది. ఈ మనోధర్మాలే జానపద సాహిత్యానికి అంతర ప్రేరణాలు

కాగా జానపదసాహిత్యం ఒకరోజునపుట్టి మరోరోజున ఆగిపోయేది కాదు. దానికి చావులేదు. ఎప్పటికప్పుడు మారుతున్న పైనచెప్పిన మనో వ్యాపారాల్ని మాత్రంమార్చుకోదు. జానపదుడెప్పుడు నాస్తికుడుకాలేడు కాడుకూడా. రచయితఎప్పుడు యాంత్రికమైన బుద్ధిసహాయంతో కవిత్వాన్ని రాయలేడు. రాయడుకూడా. అలాగే జానపద సంస్కృతికూడా నగరాలు వెలసినంత మాత్రాన పోయేదికాదు. పోదుకూడ.

మానవజీవితం అంతుచిక్కని పెద్ద 'మిస్టరీ' ప్రతి విషయాన్ని మానవుడు అంచనా వెయ్యకల్గుతున్నా వాడివాడి అనుభవము వాడిది వాడిపాప పుణ్యమీమాంస వాడిది. వాడిజగదవగాహన వాడిది అమరో 'లోకం' లోంచి పుట్టేది జానపద సాహిత్యం

జానపద జీవితం సహజంగా వుంటే సుఖమయంగా ఉంటుంది నగరవాసనవున్న నాగరికత పల్లెల్లో ప్రవేశిస్తే జరిగే దుష్పరిణామాలను మొదటిసారిగా చర్చించిన తెలుగునవల 'వేయిపడగలు' సుబ్బన్నపేట లాగానే ఈనాడు ప్రతిపల్లె పట్టు 'ముఠా' రాజకీయాల పుట్టలయ్యాయి. నాగరీకం ముదిరి అటుస్వేచ్ఛాజీవితాన్ని కోల్పోయి ఇటు నగర వాసనలు పట్టకా 'పల్లెపదాలలో ప్రజాజీవనం' తిశంక స్వర్గమైపోయింది. బతికి బట్ట కట్టగలమా అన్నదే ఈనాడు గ్రామీణప్రజల్ని వేదిస్తున్నప్రశ్న సుఖం కొరకై నిరంతరం సతమతమవుతున్నా గ్రామీణుడు తాను తర తరాల నుంచీ దాచుకొన్న సాహిత్య సంగీత కళాప్రపంచంద్వారా ప్రపంచం ద్వారామాత్రమే పునరుజ్జీవితుడౌతున్నాడు.

ఈనాడు జానపద ప్రాచీనసాహిత్యం పెద్దల ఇళ్ళలో చాలాతక్కు వగా దొరుకుతుంది. ఎక్కడో కూలీల్లో కూలీకిదొరకని బడుగువర్గాల్లో జీర్ణ మవుతూ కనిపిస్తుంది ఆప్రాచీనవిలువలు మారిన కొత్త సాహిత్యం సినిమా
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనలద్వారా సాహితీ సమాజాలద్వారా ఇంకా ఉజ్వలంగా ప్రకాశిస్తూ వున్నాయి ఏ. సి. నా. రె వంటివారు అక్కడక్కడా జానపద భావాల్ని పట్టుకున్నా నాజర్, గద్దర్ వంటివాళ్ళు జానపదుల్లో కొత్తఆలోచనల్ని పాత 'మెట్ల' లో అలవరసల్లో అందించినా అసలు జానపద సాహిత్యం సొబగుదానిదే అదిస్వేచ్ఛా సౌందర్యం.

—; జానపద సాహితీ సౌందర్యం ;—

సాహిత్యంలో భావం (కంటెంట్) రూపం (ఫ్రేం) అవి రెండూ విడివిడిగా ఉండవు. జానపదుడు స్వీకరించిన రూపం వాడిభావాని వ్యక్తీకరిస్తుంది. అందులో కొత్తభావాన్ని పలికించాలని ప్రయత్నిస్తూనే భావరూప సందిగ్ధతవస్తుంది. ఏగేయాల్లో పరిశీలించినా అందులోని'లయ' జానపదుడి జీవితగమనంలోని ఒడుదుడుకుల్ని సమతను బాధామయ హృదయస్పందననూ పలికించేదిగానే వుంటుంది.

జానపదగీతానికి 'ప్రాణం" పాడబడ్డప్పుడే వుంటుంది. దాన్ని వ్రాసి చదువుకోవడంద్వారా గేయానుభవం మనకురాదు. పల్లెపట్టుల్లోవినాల్సిందే కాని ఆధునిక సమాజాలో విశ్వవిద్యాలయ స్థాపనలో ప్రధాన ఉద్దేశం అనంతమైన సాహిత్యాన్ని అకాడమీలతోపాటు రికార్డుచేయించడం కూడా. ఆధ్యేయంతోనే డాక్టర్ చిగిచర్ల కృష్ణారెడ్డికూడా గేయాల్ని సేకరించి భద్రపరిచాడు.

సమాజంలో రచయితకు ఒకబాధ్యతవుంది. తన సమాజం పోతున్న గమనాన్ని రికార్డుచెయ్యడం ధర్మమైతే, దాన్ని ఉత్తమదశకు ఎత్తి తిప్పడం బాధ్యత. ఆదృష్టితో జానపదుల జీవితంలోనినమ్మకాలు అలవాట్లు, ధ్యేయాలు, ఈ గేయాల్లో రచయిత రాసిన ముందుమాటల్లో పదిలపరచబడ్డాయి. ఇవిపాఠకుడికి ఆయాగేయాల్లో ఉన్న ప్రధాన విషయాల్ని పరిచయం చేస్తాయి.

ఈ గేయసంపుటిలో కొన్ని విలక్షణమైన అంశాలు గుర్తింపబడ్డాయి

1 రైతన్న నిద్రలేచింది మొదలు మరల నిద్రపోయేదాకా ఒకరోజులో కార్యకలాపాల్ని ప్రతిబింబించడం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2 నాట్లపాటల్ని అమ్మాయిలు, పాలిపాటల్ని ముసలమ్మలు ప్రసవం పాటల్ని వయసులోవున్న అమ్మలు పాడడంలో ఔచిత్యాన్ని గమనించడం

3 దేవతలపైన ఆరోపింపబడ్డ బ్రహ్మ మానవమనసత్త్వం ఆహార విహార పుటలవాళ్లు సగోత్రవివాహాలు, జానపదగీతంలోని నాటకీయత

ఈరచయిత జానపద సంస్కృతికి సంబంధించి చేసిన కృషిలో ఇదొకభాగంమాత్రమే. మరోభాగం జానపదనృత్యగీతాలికి సంబంధించింది అదికూడా ముద్రణ యోగ్యంగా ఉంది. ధర్మవరం తాలూకా జానపద గేయాల మీద యం-ఫిల్ పట్టాను, జానపద నృత్యకళమీద పి హెచ్.డి. పట్టాను శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయంలో నాపర్యవేక్షణలో పొందాడు. నేనుకృష్ణారెడ్డిలో గమనించినఅంశాలు రెండున్నాయి ఒకటి అతడి జానపద మనస్తత్వం గ్రామీణజీవితంలోనిరంతర సంబంధం. తాదాత్మ్యం అయనకున్నాయి. రెండోది పదిమందిలో కలిసి తిరిగి పాటల్ని రాబట్టగల చాకచక్యం. ఇదిపరిశోధకుడికి ఉండాల్సిన ప్రథమగుణం. ఈ గుణాలతో జానపద సాహిత్యాధ్యయనంలో కృష్ణారెడ్డి పరిశోధనకు ఒక ఉత్తమస్థానం తప్పక వస్తుందని నాకు విశ్వాసం కలుగుతోంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded by the ... of Cost And ... Implements of the Department of Education, Government of India, New ...

# నా మాట

తెలుగుదేశంలో జానపద సాహిత్యంపై కృషిమొదలై రెండు దశాబ్దాలు దాటినా సరియైన కృషి జరుగలేదనవచ్చు. మన రాష్ట్రంలో జరుగుతున్న ఈకృషి చాలాతక్కువగా కనిపిస్తోంది. నాకు ఈసాహిత్యంపై మోజు పెరగటానికి కారణం పల్లెజీవితంలో పుట్టటం తర్వాత మా స్వగ్రామం (సుబ్బరావుపేట, ధర్మవరం తాలూకా అనంతపురం జిల్లా) జానపద గేయాలకు పుట్టిల్లు కావటం మా గ్రామంలోని మొత్తం జానపద సాహిత్యంపైన పరిశోధన చేస్తే కొన్ని పిహెచ్.డీ.లకు సరిపడేసామగ్రి వుందని నా నమ్మకం. ఎందుకంటే మా ఇంట్లోనే కోలాటం నేర్చుకొన్న వాళ్ళు ఐదుమంది వున్నారు ఇక చాలాపాటలు మాతల్లిగారి ద్వారా సేకరించినవే. (కలుపు, నాట్లు నలుగు, వరస, ఇసుర్రాయి) రకరకాల వృత్తులవాళ్ళు పాడుకొనే గేయాలు చాలా వున్నాయి. ఉదాహరణకి కోలాటం నేర్పే ఒకవ్యక్తి దగ్గర కోలాటం పాటలు అరవైకి పైగా సేకరించాను. ఆసాదులువున్నారు. వాళ్ళు మాఇంటిదేవత 'పెద్దమ్మస్వామి' పై కథాగేయాలు కోకొల్లలుగా పాడుతారు. ఇంకా గంగమ్మదేవతకు ప్రతి మంగళవారం పూజా పునస్కారాలు చేస్తూ చాలా రకాలగేయాలు పాడుతారు. సాంఘికంగా బడుగువర్గాల్లోని జానపదులలోనే కవిలి, కలుపు, పాలిపాటలు కనిపిస్తాయి. పాటలు పాడే స్త్రీలు అన్నివర్గాల్లోనూ వున్నారు ఈ పుస్తకంలోని గేయాలన్నీ దాదాపు మాగ్రామంలోనూ, జిల్లాలో తిరిగి సేకరించినవి. గ్రామీణవాతావరణంలో పుట్టిపెరిగిన నేను 'కోలాటనృత్యం లో మంచిప్రవేశాన్ని సంపాదించాను' అందుకోసం 'జానపద నృత్యకళ' (ధర్మవరం తాలూకా) అన్న అంశాన్ని పిహెచ్.డి.కి తీసుకోవటంజరిగింది ధర్మవరం తాలూకా జానపదగేయాలు' అన్న అంశంపై యం.ఫిల్ పట్టా పొంది గ్రంధాన్ని ముద్రించటం జరిగింది. తర్వాత జానపద జీవితంలోని వడిదుడుకులన్నీ నా విద్యార్థిదశలోనే చాలా అనుభవంలోకి వచ్చాయి. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో యం.ఎ. చదువుకొంటున్న రోజుల్లో జానపద సాహిత్యాన్ని బోధించిన గురువులు డా॥ హెచ్.యస్. బ్రహ్మానందగారు, శ్రీమతి డా॥ యం.కె. దేవకిగారు పాటలు పాడటంతో మాతరగతి విద్యార్థులమంతా ఎంతోవుత్సాహాన్ని పొందాం. ఆవుత్సాహం వల్లనే జానపద సాహిత్యాన్ని అంశంగా గ్రహించటం జరిగింది. ఆక్షేత్రపరిశోధనలోని భాగంగా ఇప్పుడు ప్రచురిస్తున్నగేయాలు బయటపడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా పరిశోధనకు కోలాటగేయాల్ని మాత్రమేకాక జానపదగేయాల్ని మొత్తం సేకరిస్తే బాగుంటుందని సూచించిన ఉపాధ్యాయులు డా॥ పి.యల్. శ్రీనివాసరెడ్డిగారు, ఆధునికదృక్పథంతో సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని నిరంతరం ప్రబోధిస్తున్న గురువులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు ఈపరిశోధనకు వెనుక ప్రేరకులు.

అనతికాలంలో జానపద నాట్యకళ (అనంతపురంజిల్లా జానపద గేయాలు), చెక్కభజన (పులివెందుల మండలం) బాలబాలికల ఆటలు అనే పుస్తకాలకు అక్షరరూపం కల్పించాలన్న ఆకాంక్షకూడా నాకుంది. ఇలాంటి తరుణంలో నాకు అన్నివిధాల సహాయపడిన జానపదసాహిత్యపై జరిగే సెమినార్స్‌కు, సమ్మర్‌స్కూలు ఇన్‌ఫోక్‌లార్‌కు పిలిపించి వెన్నుతట్టి ప్రోత్సహించిన ఆచార్య బిరుదురాజు రామరాజుగారికి ఆచార్య తూమాటి దొణప్పగారికి ఎంతో ఋణ పడ్డాను.

తెలంగాణా కర్ణాటక రాష్ట్రాల్లోవుంటూ తెలుగు జానపదవిజ్ఞానాన్ని తవ్విన ఆచార్యనాయని కృష్ణకుమారి, డా॥ యెల్దండ రఘుమారెడ్డి డా॥ గోపులింగారెడ్డి, డా॥ కసిరెడ్డి వెంకటరెడ్డి, డా॥ రావి ప్రేమలత గార్లు ఆచార్య ఆర్వీయస్. సుందరం, డా॥ జి. యస్. మోహన్ ఘట్టమరాజు అశ్వత్థనారాయణగార్లు లేఖలద్వారానే ఎంతో ఉత్తేజాన్ని కలిగించారు.

కడపట చెప్తున్నా ముందుగా తెలపాల్సింది. కవిలపాటల్ని-టప్పాల నారప్ప, బోయనరసింహులు, సూరం శివారెడ్డి, చిగిచర్ల పెద్దిరెడ్డి చిగిచర్ల నారాయణరెడ్డి, గొర్ల నరసింహారెడ్డి, నాట్లకలుపు పాటల్ని-చిగిచర్ల ఓబులమ్మ-బోయసంజమ్మ-హరిజన ఈరమ్మ-కె చంద్రమ్మ-మాల సంజమ్మ. బోయ పెద్దక్క. లాలిపాటల్ని-బోయ నరసింహులు ఇసప్రాయి పాటల్ని-బోయపెద్దక్క, కె. లచ్మిదేవి, జి. చిన్నమ్మ, జి. ఆదెమ్మ, జి. సరోజ, తలారి సంజమ్మ, నొప్పుల పాటల్ని- బోయ ఈరమ్మ, జి. శివమ్మ, సి. గంగాధరమ్మ, సి. రామప్రతాప్‌రెడ్డి, జి. సావిత్రి, జి అనసూయ: బోయ కొండమ్మ, సి. ప్రమీల. పెళ్లిపాటల్ని-చిగిచర్ల ఓబులమ్మ చిగిచర్ల ఈశ్వరమ్మ, గంగిరెడ్డిగారి చినగంగమ్మ, గంగిరెడ్డిగారి లక్ష్మి నరసమ్మ, గొట్లూరి సరోజ. కీ॥ శే॥ సూరం బాలమ్మ, పూజపాటల్ని-ఉరుముల నారాయణ, వినోదపాటల్ని- ఆసాది నాగన్న, ఆసాది చిన్న వీరప్ప, కోలాటపాటల్ని- తలారి నరసింహులు, మాల ఓలప్ప, తత్త్వగేయా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ల్ని కె. అంకమ్మ, కె. గంగులమ్మ, యం. సుబ్బరాయుడు, భజన జయ రాములు, సి. ఆదినారాయణరెడ్డి, సి. లక్ష్మికాంతమ్మ, పాడి వినిపించిన, నివేదించిన ఈ సహృదయులు వీళ్ళందరికి నా హృదయ పూర్వక నమస్కారాలు.

ఇంటర్‌లో గురువుగా సాహిత్యంమీద నాకు ఆసక్తిని పెంచిన ఎ. తిప్పన్నగారు తాము సేకరించిన గేయాల్ని నాకు పంపారు. ఇదేవిధంగా గేయాలు పంపిన శ్రీ గుగ్గిళ్ళ చెన్నారెడ్డి (లెక్చరర్ శ్రీ వై యస్. రాజారెడ్డి డిగ్రీ కళాశాల-పులివెందుల) అనంతపురం ప్రాంతంలోని కవిలిగేయాల్ని పంపారు. వీరికి నా కృతజ్ఞతలు. ఈ గేయాల సేకరణ కొన్ని అంచెల్లో జరిగింది. నేను అడపదడపా సేకరించి పంపిన గేయాల్ని, వ్యాసాల్ని అక్షరరూపాన్ని కల్పించి నాలో ఉత్సాహాన్నినింపిన జానపదం (త్రైమాసిక పత్రిక) స్రవంతి, భారతి, సప్తగిరి, మాసపత్రికల సంపాదక వర్గానికి నా కృతజ్ఞతలు.

ఇంకా ఆకాశవాణి కడప కేంద్రములో నా జానపద సాహిత్యం ప్రసంగ వ్యాసాల్ని ప్రసారం చేసిన స్టేషన్‌డైరక్టర్ గారికి నాధన్యవాదాలు

అభిప్రాయాన్నిపంపిన ఆచార్య సి. నారాయణరెడ్డిగారికి, ఆచార్య తుమ్మపుడి కోటీశ్వరరావుగారికి, ఆచార్య కొలకలూరి ఇనాక్‌గారికి, డాక్టర్ హెచ్.యస్ బ్రహ్మనందగారికి నానమస్సుమాంజలులు.

ఈగేయ సంకలనం పాఠకులకు ఏ మాత్రం సాహిత్యాభిలాషను కల్గించినా నాకృషి సఫలమైనట్లే భావిస్తాను.

పరిశోధనా వ్యాసంగం చాలా అవంతరాలతో కూడింది. ఒక వైపు దాన్నిచూచుకొంటూ మరోవైపు నిరాదృతంగా పడివున్న జానపదగేయ సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చిన శ్రీ నేదునూరి గంగాధరం, ఆచార్య బిరుదు రామరాజుగార్లవంటి వారి అడుగుజాడల్లో నాసీమలోని గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిచే గేయవాఙ్మయాన్ని పాఠకుల ముందుంచాలన్న తపనే ఈగ్రంథ ప్రచురణకు మూలం. అలాంటి తరుణంలో ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖవారు నాలుగువేల రూపాయలు ముద్రణకోసం విరాళంగా ఇచ్చింది. వారికి నా నమస్సుమాంజలులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# విషయ సూచిక


| | పుట సంఖ్య |
|---|---|
| భూమిక | 1 |
| 1. వ్యావసాయిక సంస్కృతి | 2-96 |
| అ. కపిలి గేయాలు (యాలపదాలు) | 2-50 |
| ఆ. నాట్లు, కలుపుపాటలు | 51-65 |
| ఇ. పొలిపాటలు | 66-75 |
| ఈ. ఇసుర్రాయి పాటలు | 76-96 |
| 2. గృహ సంస్కృతి | 96-120 |
| అ. కాన్పుపాటలు | 96-101 |
| ఆ. పిల్లలపాటలు | 102-109 |
| ఇ. పెళ్లిపాటలు | 110-120 |
| 3. సామాజిక సంస్కృతి | 121-152 |
| అ. పూజాపునస్కారాలు | 121-123 |
| ఆ. సామూహిక వినోదాలు | 123-143 |
| ఇ. తత్వదృష్టి | 143-152 |


CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# భూమిక

ఈ గేయసంపుటిలో పదిరకాల గేయాలున్నాయి. రైతన్న నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయేదాకా అతని దినచర్యను సూచికగా గ్రహించి గేయాల్లో ఒకవరుస పాటింపబడింది. సేద్యం ఒక నిరంతరమైన యోగకర్మ. దేవుడు ప్రకృతని ఎలా ఏకోరికాలేకుండా సృష్టించాడో అలాగే రైతు వ్యవసాయాన్ని తన జీవధర్మంగా భావిస్తాడు. "కదిలే ప్రతిఆకు పారే ప్రతివాగు" వ్యవసాయదారుడికి ప్రాణంతో కూడిన వస్తువులు. జానపదజీవితం లోని ఈ విలక్షణ దృక్పథమే గేయ వాఙ్మయంగా రూపుదిద్దుకుంటోంది.

ఇక రైతన్న "లో" జీవితం నాగరీకుడు అనుకొనేలా జానపదుడు అజ్ఞానికాడు కానీ అమాయకుడు. చదువులో, ఉద్యోగంలో లేని పెద్దతనాన్ని ఊహించుకొంటూ విర్రవీగే నాగరికుడికన్నా జానపదుడు వెయ్యిరెట్లు ఉన్నతమైన సాంఘికన్యాయాన్ని, జీవితపు విలువల్ని, ధార్మిక దృష్టిని మార్గదర్శకంగా భావించాడు. జానపద స్త్రీకి గ్రామీణలోకంలో విలువలేదన్నమాట అనాలోచితమైంది. గ్రామీణస్త్రీ పురుషుడితో సమానతను కోరుతుంది. పల్లెజీవితం ఆడదిలేకుండా ఒక పొద్దునూడా గడవదు. జానపదస్త్రీ పురుషుల మధ్య డబ్బుప్రమేయంలేదు కేవలం కామ దృష్టీలేదు. మిగిలిందంతా స్త్రీని భోగవస్తువుగా చూడటమన్నది. ఇంటిల్లపాదికి వండివార్చటం తనకు పురుషుడిచ్చిన శాపంగా జానపద స్త్రీ ఏనాడూ తలవదు. స్త్రీలపాటలు ఈస్నిగ్ధ ప్రవృత్తిని బయట పెడతాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# I వ్యావసాయిక సంస్కృతి

## కవిలిగేయాలు (యాలపదాలు)

### ఉపోద్ఘాతం

జానపద జీవితంలో శృంగార రసస్ఫోరకాలు కవిలిపాటలు 'కపిలె' అన్న గ్రాంథిక పదానికి కవిలి(1) అన్నది వ్యావహారికం. ఈ మండలంలో వాడుక. తెలంగాణాలో 'మోట', ర్యాల అంటున్నారు. ఈ గేయాలన్ని రెండు లేక మూడు పాదాల్ని కలిగి సంపూర్ణమైన అర్థాన్నిస్తూ ముక్తకాల్లాగా ఉంటాయి. వీటికి సంబంధంగానే ఈ ప్రాంతంలో రెండు, మూడు కాండ్లతో కవిలి తోలటం జరుగుతుంది. కొన్ని ఇతర ప్రాంతాల్లో ఒక కాడితోనే కవిలిని తోలుతున్నారు. గేయంలోని పాదాలు ఎన్ని ఎద్దుల కాండ్లు ఉంటాయో అన్నే ఉండటం ఒక విచిత్రమైన విషయం. ఎందుకంటే ఒక కాడితో తోలె కవిలికి ఒకే పాదంతో కూడిన గేయాలు కనిపిస్తూ సంపూర్ణ అర్థాన్నిస్తూ ఉన్నాయి.

### జానపదజీవితం - కవిలిగేయాలు

ఈ మండలంలో సుమారు పది సంవత్సరాల క్రితం అన్ని కవిలి బావులుండేవి. కాలం మార్పుతో నీటిని తోడే యంత్రాలు రావటం కవిలి అడుగంటి పోయింది కొన్ని మారుమూల గ్రామాల్లో కవిలిని బీదవాళ్ళు మాత్రమే ఇప్పటికీ తోలుతున్నారు యాతంతొక్కటం. గూడవేయటం ఉంది "వంక"ల నీటి ఆధారంగా యాతం, గూడవేసి పంటలు పండించు కొంటున్నారు. వంకలకు "దొరువు"లకు కవిలని ఏతం, గూడ మూడింటితోనూ నీటిని తోడుతూ పంటకు వాడుకొంటున్నారు. ధర్మవరం తాలూకాలో చిత్రావతి, పాలెటి వంకలకు ఇప్పటికె ఈ పని చేస్తున్నారు. అట్లె కళ్యాణదుర్గం తాలూకాల్లో పెన్నానదికి కూడా ఈపని చేస్తున్నారు. ప్రతిరోజూ కవిలిని రెండుసార్లు తోల్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కపిలి తోలుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మొదట తెల్లవారుజామున 'మూలసుక్క' పుట్టిన వెంటనేలేసి పిసురుకళ్ళను నులుముకుంటూ ఎద్దుల్ని, కాడి కట్టుకొని బావిదగ్గరకెళ్ళి కవిలిబానను బావిలోకి వదిలేటప్పుడు 'సామి - రామా - క్రిస్నా' అని అంటారు. ఈ మాటలు నిద్రలేచే సమయంలో, కాడి కట్టేటప్పుడు ప్రతిపని చేసేముందు జానపదుడు అనుకొంటాడు.

కవిలితోలుతూ అనేక రకాలైన గేయాలు వారే కవికట్టు కున్నారు. వీటిలో భక్తి, శాంత, అద్భుత భావాలకు చోటున్నా ఎక్కువ గేయాల్లో శృంగారం ప్రముఖంగా వ్యక్తీకరింప బడుతోంది. గేయం పాడేటప్పుడు కవిలిబానను మోకు ఆధారంతో ముంచుతూ ఉంటారు. కవిలిబాన మునగటానికి వీలుగా కాలితో 'పులిరుసు' (2) పైనఉండె కవిలిబాన తొండంతాడును కాలితో జరపటం, కవిలిమోకును రెండుచేతుల్తో కిందికిపైకి అదుముతూ ఉంటారు. అపుడపుడు కవిలి బిళ్ళకింద 'బొగ్గు'ను ఇరికిస్తారు. గేయం రాగంతీస్తూ మొదటి చరణంలో సగం పూర్తిచేస్తారు. రాగం ఆపకుండా గేయం పూర్తిఅయిన వెంటనే బాన నీటిలో మునగడం అపుడు మోకుపై కూర్చొని ఎద్దుల్ని అదిలించటానికి "యేయ్ చక్‌చనా" అంటారు. వెంటనే 'బారి'(3)పై యేటవాలుగా నడుచుకొంటూ పోతాయి. ఎద్దుల్ని అదిలించేవరకు ఎదురుగా ఇంకొక రుంటారు. అతడు కవిలి మోకును 'కవిలిచిల్ల'(4) సహాయంతో కాడిపూనుకు తగిలించటానికి మోకుపై ఆ వ్యక్తి కూర్చున్నవెంటనే ఇతడు పక్కకుపోయి తన 'కాడి'ని 'సేపుకట్లు'(5) దగ్గరకు తోలుకొని పోతాడు. కవిలి బావిలోని నీళ్ళు తోడటంద్వారా కాల్వలోనికిపడి పంటకు పారపెడతారు. ముందుకాడి వ్యక్తి వెంటనే మోకుదిగి కాడిపూనుకు తగిలించిన "కవిలచిల్ల" ను ఊడదీసి మోకును, తొండము తాడును రెండు చేతుల్తో పట్టుకొని బిళ్ళ దగ్గరుండే కాడికి తగిలించటానికి పోయేముందుగా గేయం పాడుతారు. ముందు మాదిరిగానే రాగంతీస్తూ కవిలిబానను పైకితోడటం. ఇట్లే మూడవ కాడి వ్యక్తి ఎద్దుల్ని తొందరగా అదిలించడానికి 'బారీ'పైన ఒక వ్యక్తివుంటాడు. తొందరగాఎద్దులు సెవుకట్లుదగ్గర కొస్తాయి. పైగాఎవరైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వ్యక్తులుంటే "మోకు"పైన[6] ఇద్దరూ కూర్చుంటారు. అలాకూర్చుంటే ఎద్దులకు భారం తగ్గుతుంది. ఇలా బారిపైననిలబడి ఎద్దుల్ని అదిలించే వ్యక్తి పైనకూగా గేయాలున్నాయి: కొత్తగా కవిలితోలే ఎద్దులుగానీ, అలవాటు లేనివి తొందరగా ఎక్కరాపనే వుద్దేశముతో ఒకవ్యక్తి, లేదా స్త్రీ అయినా పైగా వుంటారు. అలవాటు అయినవి తొందరగా వచ్చి నిలబడుతుంటాయి. బారిపైన ఏటవాలుగా పైకిఎక్కుతూ మోకును కాడిమానుకు తగిలించేటపుడు రెండుచేతుల్ని ఒక్కసారి మోచేతి నుంచి భుజాలపై వరకు మధ్యచేయి అంతా గట్టిగా తగిలిస్తారు. అపుడు ఎద్దులు కొంచెం వెనక్కు పోతాయి అపుడు "చక్ చనా" అంటారు. వారిచేతులు కండరాలు బలంగా ఉంటాయి. వీరు "నిక్కరు" మాత్రముదరించి వుంటారు. కొద్దిమంది బనియను వేసుకొని వుంటారు. గేయం పాడుతూ కవిలబిళ్ళ బొగ్గు సహాయముతో కీసుకిసుమనే శబ్దం బారిపైన ఎద్దుల గిట్టల శబ్దం, కవిలిబానలోని నీళ్ళుకొన్ని బావిలోకి పడే శబ్దం, తొండముద్వారా కాల్వలోకి నీళ్ళు వెళ్ళునప్పటి శబ్దం ఇవన్నీ ఈ గేయాలకి తాళ లయలుగా వుంటాయి. పిరిగొంతు గ్రామాల్లో వ్యాపించి నిదురబోయేవాళ్లు మేలుకొనేలా చేస్తుంది. రెండు మూడు మైళ్ళదాకా ఈ రాగాలాపన వినిపిస్తుంది. ప్రయాణీకులకు అండ దండగా నిలుస్తాయి. ఇవే యాలపదాలుగాకూడా చలామణిలో ఉన్నాయి.

ఈ గేయాలన్నీకూడా జానపదుల జరిగినవి, జరుగుతున్న నిజజీవితాలకు సంబంధించినవే. ప్రతిగేయానికి యొక ఇతివృత్తం వుండి తీరవలసిందే. ఎందుకంటే గ్రామాల్లో అన్నివిషయాలు కళ్లారా చూసినవారి మాటలే అలవోకగా గేయరూపాన్ని ధరించినాయి.

## ఊహలు

జానపదుని ఊహలు డొంకతిరుగుడుగా వుండవు. ఇదినిత్య సత్యం. వారివారి గ్రామాల్లోని గేయాల ఆధారంగా లోతుగా పరిశీలించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చూస్తే గేయానికి అర్థం, నిదర్శనం కూడా మనకు దొరుకుతుంది. ఈ గేయాలన్ని శృంగార రసస్ఫోరకాలు వీరు స్త్రీ పురుషుల మర్మాంగాల్ని వర్ణించటానికి కూడా వెనుదీయరు. కానీ నాగరీక పాఠకుడికి అశ్లీలంగా కనిపిస్తాయనే ఉద్దేశంతో ఆగేయాలు ఉదాహరించబడలేదు. నేటి జీవితంలో లేని సుఖాన్ని కళానుభవ రూపంగా తీర్చుకొంటున్న రసపిపాసులు జానపదులు.

## గేయాలు - భావాలు

కొన్ని గేయాలు భక్తిరసానికి, తర్వాత బాయిలోని "గంగమ్మ దేవత"ను తెలిపేవి ఎద్దుల్ని తెలియజేసేవి, ఇంకా శృగారములోకి దిగితే ఏపని చేస్తున్నారో వారికేగుర్తుండదు. అలా పనిని మరచిపోవడానికి పాట పాడుకుంటారు. ప్రొద్దున్నే కనీసం "ఇడుప్పొద్దు" (సుమారు 10 గంటలు) కు కాడి విడుచుకొని వస్తారు. తర్వాత "మావిటాల" (సుమారు 3 గంటలు) కు ఎద్దుల్ని మేపుకొనిపోయి కవిలి కట్టుకొంటారు. ఇలా రెండుపూటలు కవిల్ని తోల్తారు. కొన్ని చోట్ల పొద్దునపూట మాత్రమే తోల్తారు. ఇది ఎద్దులకు, మనుషులకు చాలా కష్టం. ఓపికతో కవిలి తోల్తూ పాటలు పాడుకొంటారు. కనీసం "వరి" పంటకు మూడునెలలు పైగా తోలాలి, ప్రతిదినం తెల్లవారుజామునే లేవటం, కవిలితోలటం చాలా కష్టమైంది. మనిషి రానురానూ సుఖంగా బ్రతకటంనేర్చుకొంటూ ఉండటంతో "కవిలి" మాసిపోయింది అయిలుఇంజను, కరెంటు ఇంజనులతో చిన్నపిల్లవాడు కూడా పంటకు నీటిని సునాయసంగా పెట్టుకొంటున్నాడు. ఆనాడు కవిలితోలటానికి కనీసం ఇద్దరు అవసరం నీటిని పంటకు పారపెట్టడానికొకరు అవసరమయ్యేవారు అపుడు ఎంత కష్టపడినా జీవితం మాత్రం ఎంతో సుఖంగా గడిపేవారట కానీ ఇపుడు ఇన్నిసౌకర్యములున్నా జీవితం గడపటం చాలా భార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పోతుందని జానపదులు తెలియజేస్తున్నారు. గ్రామాల్లో కవిలితోలే టప్పుడు వారి అనుభవాన్ని తెలుసుకొంటే ఈ విషయం మనందరికి అవగతమవుతుంది.

ఈ గేయాల్ని 'యాలపదాలన్నాం[7] ఇవి తోవవెంటపోతూ ఒక రొకరు పోటీగాపాడుతారు. ఇంకా మడిని దుక్కిచేయటానికి మడకలు[8] దున్నుతూ యాలపదాలు వేసుకొంటారు (పాడుకొంటారు) మడకల్ని ఐదారు కట్టుకొంటారు ఒకరు గేయాన్ని పాడితే మిగిలినవారు వంత పాడుతూ రాగాలాపన చేస్తారు. మడకలు ప్రొద్దుటిపూట మాత్రమే కట్టు తారు. ఇవి ఏవిధంగా పాడుకున్న అర్థంచెడదు. ఒక్కొగేయంలో ఎంతో అర్థం ఇమిడి, పూర్తి జీవితానికి సంబంధించిన విషయాలనేకాలు ప్రతిబింబిస్తాయి.

## పూర్వాపరిశోధన

జానపద సాహిత్యంలో విస్తృతమైన పరిశోధన చేసినవారిలో బిరుదురాజు రామరాజు తెలుగు జానపదగేయ సాహిత్యంలో శ్రామిక గేయాలు అనే శీర్షిక క్రింద కవిలిపదాల్ని గురించి తెలియజేశారు తెలంగాణాలో కవిలికి "మోట" అని వ్యవహారం.

జానపదసమితివారు ప్రచురించిన ఆలిచిప్పలు – ఆణిముత్యాలు అనే గ్రంథంలో కవిలిపాటలు యాభైఆరు వున్నాయి (పుట 1-7)

యస్. గంగప్ప "తెలుగుదేశపు జానపదగేయాలు" (పుట 26-28) లో కొన్ని కవిలి పదాల్ని ఉదహరిస్తూ, కవిలి తొలే విషయాన్ని, కవిలి పదాన్ని గూర్చి చర్చించాడు,

ఆర్వీ. యస్. సుందరం తెలుగు కన్నడ జానపదగేయాలు [పుట 42-43]లో కవిలిగేయాలకు రాయలసీమ పెట్టిందిపేరని కవిలి బావు లెక్కువంటూ ఐదుగేయాల్ని ఉదహరించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పల్లెపదాలలో ప్రజాజీవనం [పుట 40-45] అనే గ్రంథంలో యెల్దండ రఘూమారెడ్డి గారు కవిలితోలి పండించే పంటల్ని వివరిస్తూ కవిలిపదాలు రాయలసీమలోనే ఎక్కువగా కన్పిస్తున్నాయనీ, రాయలసీమలో విలక్షణమైన జీవన విధానమున్నదనీ "గాదాసప్తశతి" ఇంకా కొన్ని గ్రంథాలోనుంచి ఉదాహరించారు.

తెలంగాణా ప్రాంతంలోని మెదక్‌మండలంలో మాత్రం కవిలి పాటల్ని "ర్యాలపాటలు" అంటున్నారనీ గోవులింగారెడ్డి తెలంగాణా గ్రామికగేయాలు [పుట - 47] అనే గ్రంథంలో తెలిపారు. కవిలితోలే విషయాన్ని, చర్మాన్ని, బారి, తొండపుతాడు అన్నింటిన్ని చిత్రాలద్వారా తెలిపారు. ఇవేపేర్లు రాయలసీమలో కూడా వాడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో కవిలితోడే విధానాన్ని ఒంటిమోట, సంగండి, రాటు అని కూడా అంటాను. జానపదగేయాల్ని గ్రామికగేయాలని నొక్కిచెబుతూ మోట,ర్యాల పాటలక్రింద తెలియజేసారు [పుట - 43 - 54]

చిగిచర్ల కృష్ణారెడ్డి "ధర్మవరం తాలూకా జానపదగేయాలు" [పుట- 32-39] అనే గ్రంథంలో కవిలిపాట స్వరూపం" మేలుకొలుపు పాటలు ఆరు, ఎద్దులమీద పాడేపాటలు పది. పనిముట్లను సూచించే పాటలు ఎనిమిది, కవిలిపాటల్లో స్త్రీస్మరణ పాటలు పదహారు, కవిలి పాటల్లో రామాయణం పాటలు నాలుగు, గొబ్రాలిఆవేదన పాటతోసహ నలభైఐదు గేయాల్ని ఉదాహరించారు.

ఇంకా చిల్లర సేకరణలో కన్పించేవ్యాసాలు

1. కపిలెపాటలు - తూమాటి దొణప్ప - స్రవంతి ఏప్రిల్ 1958
2. కపిలెపాటల తీరుతెన్నులు తెలుగులో కొత్తవెలుగులు డిశంబరు 1972
3, కపిలెపదాలు - సేకరణ - ఘట్టమరాజు అశ్వర్థనారాయణ జానపదం - మార్చి - 1981

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



4. కవిలిపాటలు లేక యాలపదాలు - చిగిచర్ల కృష్ణారెడ్డి - జానపదం మార్చి - 1981

5. కవిలిపాటలు - సేకరణ - సి. పి. రెడ్డి - జానపదం - మార్చి 1982

6. కవిలిపాటలు [హంపాపుర] అనంతపురం జిల్లా - జి. కాటమయ్య జానపదం - మార్చి - 1982

7. అనంతపురం జిల్లా కవిలిపాటలు - చిగిచర్ల కృష్ణారెడ్డి - భారతి 1985

## గేయాలు

1. కవిలిపేరు కలికిరతమూ - "బిల్ల"[9] పేరు బీస్మరతము
బాన బానకు రాముడన్న - బయిలెల్లె గంగమ్మ

2. యేడమట్ల బాయిలోన - నాదివక్క దండపాయ
దండతీసె నాతుడుంటె - దర్మరాజు పేరుపెడుకు

3. బాయిలోన నీల్లులేవు - బరిపోతులెక్క రావు
నీల్లుకట్టే సిన్నవానికి - కాల్లుసేతు లెటురావు

4. బాయికి మేమొచ్చినాము - మేలుకోమె బాయిగంగ
బాయిడిచి మేముపోతే - నిమ్మలంగ నిదరపో

5. యేకుమట్లబాయిలోన - యేకుగు రక్కమ్మగారు[10]
బాయిగడ్డన బాలుడమ్మ - సల్లగా కాపాడుతల్లి

6. గంగపుట్టె గటము చేగ - గంగతమ్ముడు పోతలన్న[11]
సారపోతును సుంకమడిగె - సల్లపోతును గావులడిగె

7. దిన్నమీద దీపముబెట్టి - దేవుడనే మొక్కబావా
దిన్నమీద దీపమార - దేవుడనే దాయదప్పె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



8 ఇంటిలోన యిప్పుడుంటివి - కొప్పులోన పూలేక్కడివే
ఆకుతోట మెరుగునొత్తె - కొమ్మవాలి కొప్పునిండె

9. ఎదురింటి పడుచుదాన - ఎందరమ్మ మిండగాళ్లు
అంచనొకడు పంచనొకడు - పక్కలో వస్తుండుమంది

10. ఫుత్త వుత్త బాణులాకి - ఆవులాకి పొట్టమేపు
ఆకేనా యెద్దుమొనగాల్లు - నేను తాగకాడు

11. కొడివొక్క కొట్టమిరగ - వాని మెడ్డి కీలిరగ
అక్క సెల్లెలుండగానే - యెదురుదెబ్బ తీసికట్టుకట్ట

12 యాపమాను యెండిబర్ర - యాడయిరగ గుర్రమోడ
గుత్తిలోన జగడమాడ - గుర్రమోని రొమ్ములిరగ

13 యాపమాని యెదురింటిదాన - నీఇంటికొచ్చె దారిచెప్పు
కొమ్మమీద కాలుపెట్టి - రొమ్ము[12]మీద చెయితీర

14. ఆకాశాన గాలితోలె - ఆకుతోట గాలితోలె
మూలమూలగాలితోలె - ముంతమాడిడాకురాలె

15 దూల్లురెండు కట్టకోని - దూలి ఎగవు తోటేటివాడ
దూలిమెగువు గాలికిపోయె - బండినిలిపి బలముసూపు

16. దానంటి పోయేదాన - దారాల రైకదాన
దారాలరైక మీద - దోగింది[13] నాదిమనసు

17. బంగరాలు ఆకుకుంటు - అంగడి బజారునొత్తి
అంగటి మేనేజరు పాప - బంగరమాను మానుకుండ

18. ఇంటి నాయింటి పడుచు - సప్పిటి వారాడకనుము
చెప్పులన్ని పెట్టుకోని - కప్పిడి కాకుండ రారా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



19. పొద్దు పొద్దు పుట్టేటపుడు – పడమటి ఎండలు కాసేటపుడు
బాలుడు చెండాడేటపుడు - బాలుడా బాసింగమడిగె

20. కొండ కడపట కొర్రసేను - కొయ్యబోనునల్లి
ఎడమకొప్పుకు ఎండ తగిలె – ఎత్తైర ముత్యాల గొడుగు

21. చింతకొమ్మ పట్టుకోని - చింతలాల సేసేవన్న
చిన్ననాటి ముద్దుబాలు - యల్లకాల ముండనేల

22. చిట్టి చిట్టి కొమ్మలోన - చిగురు ఏరే సిన్నదాన
యర్రగాలి ఎగిరిపాయ - పైటకొంగు చేతిసిక్క

23. ఏలపాపా ఏడిసేవు - ఎవనికొంప కూలిసేవు
పెండ్లి కాని బాలుడుంటే - పేరుసెప్పి కూలిసేను

24. చిలకటమ్మ తీసుకొని - రామచిలకల మాటపాయ
చిలకటమ్మ చిల్లులాడ - రామసిలక లేచిపాయ

25. గొల్ల పల్లి సిన్నదీర - పిల్లనిత్త నన్నదీరా
'పెద్దదయ్యేదాక' [16] దాని తల్లీ - వత్తానన్నదీరా

26. ఉంగరాల చేతిపాప - ఆడుదాము బంగరాలు
బంగరాలు బాగలేవు - బలపములాట లాడుదాము

27. నాదుసరము నూదుకుంటూ - నాయింటీముంద రెల్లి రారా
నాగుసరము నాదులాడు - నాగుపాము నయ్యివత్తు

28 బావయ్యా పరసరపుడు - బాగుంటి పాప
కదిరి వున్న మొచ్చె - కాకుండపాయ[17]

29. నీల్ల కంట నొత్తిగదురా - నీల్ల కాడ నీవు లేవు
నీల కాడ నీవు లేక - కంటినీరు కడవనిండె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



30. దావంటి పోయేవాడ - దోసకాయ మొగమోడ
తిరగన్న సూడరా - తిత్తికడుపోడ

31. మా బావ వస్తాడు - నల్లరెగట్లో
నల్లంచు చీర తెస్తాడు - నా కిస్తాడు

32. ఉడుకు ఉడుకు నాకాసి - ఉడుకునాకు తెలీసుపాప
ఉడికోడె కోరిపాల్లు - పోతులీనె గొర్లు

33. బట్టంత పసుపాయె - బాలింత రూపాయ
రూపాయ కాశపడి - రూపంత చెడిపాయ

34. ఈ పొద్దె యీ వూరిసంత - రేపు పాగొండ సంత
సంతోసమై ముంత - వొంగితాగే గొల్లభామ

35. ఈతచెట్టు పుట్టినపుడు - ఈడిగది చిన్నపిల్ల
ఈతచెట్టు కోతకొచ్చె - ఈడిగది యాగటికొచ్చె[18]

36. రాగితోట తొంగేవాన్ని - రాళ్ళతోనే ఏసేనన్న
వొట్టిపిల్ల రెట్ట తగిలె - వచ్చితగిలె వొట్టికాలి

37. నల్గొండ నడ్డిలోన - గెడ్డికోసె గిడ్డదాన
గెడ్డిమోపు బారమేమి — నిన్నుపోతే న్యారమేమి[19]

38. పాముతోక 'వట్టిడార'[20] — ఎలకతోక 'చెలుకోల' వార[21]
అదిలిచ్చి గుమ్మిషేను - మద్దిగిరి మల్లుబారు

39. అమ్మనేను సిన్నదాన్ని - యర్రగుంట కీయవద్దు
యర్రవడ్లు దంచలేను - యేటినీళ్ళు మోయలేను

40. నీటుసీకు కట్టనీరు - సినిమాలు చూడనీరు
'లోషలబాడి'[22] తొడగనీరు - లోకమన్నా సూడనీరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



41. ఇల్లలికి ముగ్గుపోయ - ఇంటిమొగుని కవిలకంపె
పాలుపోసి కాపీచేసె - కంసలోని పిలవనంపె

42. నిన్నుసూసి నిలువలేను — నన్నుసంపి పారగుమ్మ
నీవుపోయే దారిలోన - నిత్యమల్లి చెట్టునగుదు

43. ఆడోల్లార అక్కలార - ఆడోల్లంత వక రేగదురా
సంకబిడ్డను పట్టండమ్మ - సంగూలంటి పోయివత్తును

44. పొద్దు పొద్దు పుట్టేటపుడు — పడమటయండలు కాసేటపుడు
సద్దికట్టన గుడ్డలేదు - సాగనంపను పొద్దులేదు

45. ఆవులన్నీ 'పయ్య'లీనె[23] - ఆవులకు మేపు లేదు
సాకిరేవు సన్నజొన్న - కోయవచ్చి మోయలేదు

46. చుట్టు పట్ల చిత జొన్న — నట్టనడమన న్యాతజొన్న
కోయ్యబోతె నేతజొన్న - మోసలెల్ల[24]

47. గుండు గుండు తిరగవల్ల - గుంపుడు మేకలు కాయవల్ల
పచ్చిపాలు తాగవల్ల - పాయముదాన్ని పట్టవల్ల

48. ఓరోరి నేత్తగాడా - వూరుమంచిది కాదుగదురా
వూరిలోని నగిరోల్లు కనుకుంటె "నలుగుపెట్టి"[25]పంపేరు

49 కొండగెడ్డి బాదగెడ్డి కోసెదానవో - బండనీరు తాగవేమి

బండనిరు గుండుపట్టె - బలిమికాదు కొంగుపట్టె

50 మానుమాను పూలుకోశ - మానికింద రాశిపోశ
విప్పమాను పూలకోశ - విప్పివిడగ దాని మనసు

51, మాయత్త మాదిగీది - మామామ మాలోడు
నామొగుడు వడ్డోడు - నేను రెడ్డిసాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



52. వాడుకొట్టి వీడుగొట్టి - మొఖ్ఖటింట్లో మొగుణ్ణి కొట్ట
సూరుకింద చుట్టాముకొట్ట - సూసినోడు చీరపట్టె

53. కోమటీది దీనెప్పడాల - కోకలిస్తానన్నరాదు
కోడిపలుసు పోస్తానంటె - కోటగోడ నెగిరివచ్చె

54. ముందిరి మడకతో లేటివాడ - ముత్యాల తురాయిజడలు
సాలుతప్పక నీవెతోలు - మాటతప్పక నేనేవత్తు

55 ప్రొద్దుపుట్టి బారెడెక్క - ఏదిపాట సద్దిగంప
కుచ్చుల సెలకోలుసూడు - పిచ్చిలి కావల్లపాప

56. బీటికి జొన్నలేసి - వానకేమి ఎదురు చూడద్దన్న
దావ గానకేను - ఎదురు చూడద్దన్న

57. నక్కలాండు లేవడగట్టి - ఎక్కడ పేసూరుదిన్న
తమలపాకు న్యాలవడ - మల్లురామన పూరిదిన్న

58. ఎరుదాటి 'షోకాశ'[26] - ఎన్నాల్లు కాస్తావు
ఎదలో దుఃముంటి - ఏరు అడ్డమేరా

59 గజ్జెలె గల్లాఘుమన - ఎద్దులా పూరివన్న
ఎద్దులో రెడ్డోరివన్న - 'మూగలే'[27] ముట్టూరివన్న

60. అలికిపోక ముగ్గువోకా - కలికి కుచ్చులే
కమ్మిడేసె - అలుకులన్ని తీరేదాక

61. వక్కలాంకులే వేయమరిగ - వక్కవప్ప
తక్కవైతే వప్పదన్న - దాని ఘనను

62. కల్లి కొమ్మ నిమ్మకొమ్మ - కొమ్మ కొమ్మని పెండ్లాము
ఆరు నెలలు మోసినాది - కిందపిల్ల నేసినాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



63. ఆకసాన పోయేటిగద్ద - వడ్డిసాకమ్మ గుద్ద 'కల్లిమాను'[28]
కేసిరుద్ద
ఆకసాన పోయేటిగద్ద - కోమటిరత్నమ్మ గుద్ద కల్లిమాను
కేసిరుద్ద

64. మెత్తగాల్లు యంకటమ్మ - యాడబాయ బెండుగమ్మ[29]
కొత్తమిద్ది కొట్టెడిల్ల — జారిపాయ బెండుగమ్మ

65. బల్లారి బాటంటి లంద — పోతుందాంజనేయ
చేతిలోన కాసులేదు - దానిమీద చూపులేదు

66. కట్టమీద కలివిచెట్టు -- కాతపూత మోసులేదు
ననకోట ముత్యాలమ్మ - సన్నమత్తెలు మోయలేదు

67. కల్లకట్టెర సన్నపిసికేర - నేలవట్టిగాలి సోలితేలేర
తోటమేర నొచ్చి — కొమ్మవాలికొప్పనిండెర

68. ఆకసాన గాలితోలె - అంటుమామిడి కొమ్మలిరిగె
నేలబట్టి గాలితోలె - నేతమల్లెలన్నరాలె

69 ఏడుమల్ల బాయిమీద - ఎక్కితోలె దొక్కనాడు
ఆడదాని ముంచాలపైన - జూదమాడె జామశేరు

70. డిల్లెడిల్లో మనాపులవిగోడిల్ల - కొమ్మగా లెక్కవరుపు
ముంచరపోయే ముశాపుతరుపు — ముత్యాలమ్మ పేరుపెట్టు

71. పొద్దుపుట్టి బారడెక్కె - బాపనమ్మ పేడకొచ్చె
ఎద్దుతన్న ఎలకలపడె - పడితే యాగటామె

72. అదిగదిగో మనవూరు — నా బెంగాయవనము
రాజుగట్టిన 'రామగిరి'[30] - రాతికోటలు కానవచ్చెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



73 నీటుచీర కట్టుకోని - నీటుగా పొయేటిదాన
నీటుచీర నీకు చెల్లు - నిలిచి రెండుమాటలాడు

74 అలికి పూచిన్నింటిలోన - మలికి పూచకన్నుల నీకశేక
అలుకులన్ని తీరెతలికె - అన్నికారె కోడికూసె

75. చేతికి నేరెండుకడుము - చెవుల పోగులుంగరాలు
వజరంపు పిల్లగోవు - అదుగో మా మేనమామ

76 య్రరపిల్ల నల్లపిల్ల - యిద్దరూను దావంటిపోయిరి
య్రరపిల్ల నెదురుకుంటె - నల్లపిల్ల నగుతుబాయి

77. ఉత్తమామలేని దాన - ఇత్తుదామ గుండుసేను
గుండుసేను గురుగుకుండె - 'గుత్త'యాకలు నెత్తికొచ్చె

78. వంటి వంటి చినుకులపుడు - వుంటిరా ఆయింటియనక
దూడదాని మాటయిని - దుప్పటి రుమాలుతడిసె

79. కమ్మలు కటియాలదాన - కుమ్మరోల్ల చిన్నదాన
బంగారు గాజులదాన - బోగమోల్ల చిన్నదాన

80. కలుకులాడి కురువోల్లపిల్ల - చిలుకులాడి బాపనోల్లపిల్ల
వగలాడి వడ్డోల్లపిల్ల - పట్టెదురద పెట్టెపాపె

81. కుమ్మరోడు కుశాలకాడు - శాలికొప్ప కొండతీర
వడ్డివాడు వగలకాడు - వరసముక్క రాయలేడు

82. గాజుల సిల్లాడకుండ - గంధాము పేడెల్లకుండ
వజ్రాలు వదలకుండ - వచ్చిపోర వక్కగాతిరి

84. మా తమ్ముడుగా - నీకు మేనమామరారా
'యింటిలోపు దేవుడు' రారా[31] - యీరబద్ర సామిరారా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



84. కూడితేను కూడవల్ల — కుర్రపాయము చిన్నదాన్ని
పొందితేను పొందవల్ల - పెండ్లిగాని చిన్నదాన్ని

85. తుమ్మమాను తూట పొడిసి — తుమ్మవడ్లు వాయిపోసి 32
కులికి కులికి దంచపోతే — కులికినడుము ఇలుకుపట్టె

86. అమ్మనేను చిన్నదాన్ని - అల్లుడొస్తె పంపవద్దు
అల్లుడొచ్చి మల్లిపోతే పిల్లరంపులెల్ల గొడుదు

87. నల్లనల్ల గుండు నడుమ - పిడికెడుండ వల్ల
కొప్పు సన్న గున్నసాలు — కోరకొప్ప లుండవల్ల

88. వచ్చి పోయె దావలోన - మందులాల నూరేవన్న
మందుకాదు మామిడీ చెక్క - కాదు చిగురు వసిడి

89. బండ్లపల్లి బైలపురము - బాపనోల దాడిపురము
ఇంటి ముందు ఇల్లుకట్టి - ఈడుగోడు దీని పరమాయ

90. వస్తానని రాకపోతే — చచ్చునేర దాని మనసు
అత్తింటీ కోడలు కదురా — జాగు చేస్తే నేనే వస్తు

91. వంకాయ ముక్కుదాన - వరుగు సన్నాల దాన
బాలునికి పాలియ్యావే — బలి జరంకు దాన

92. పొద్దు కొంచెము పోవద్దన్న - పందిలాట గంటనాదె
నాదులాకు వేటకుక్క —లెంటరావు

93. గాలెమ్మ దూలెమ్మ — బల్లారి మారెమ్మ
కోరిన వర మీయవె - కొల్లా పురమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



94. అ తొట్టె యీ తొట్టె - పై తొట్టె మెరిసెరా
పై తట్టె మేరిసేటె — బంగారు బుగుడా మెరిసెది

95. నిన్నపాయ నీలి గుర్రము - మొన్నపాయ పైడి గుర్రము
కాలికురచ నీలి గుర్రము — కను ములెల్ల దండపాయ

96. ఇద్దరము 'ఇరసము' అముదాలు — యెద్దు మీద వేసుకోనే
కొనివచ్చె రామన్నకి — కానదీయ యలెద్దుపాయ

97. మామ బిడ్డ మంచి దీర - చెప్పకుండ తోలుకొత్తి
సొప్పకట్ట సప్పిడాయ - సెప్పకుండ పా[illegible]పాయ

98. పట్టుకోర పట్టుకోర - కొనరెట్ట పట్టుకోర
తిరపతి కట్ట కింద - తిర గట్టుకోర

99. కుత్ర కుత్ర ముగముదాన - కుందిలి పచ్చేది కానవేమె
కుచ్చెండ్లు మొరుగాయె - కుంది తెల్లిపాయ

100. వట్టికొవిరి పాకము - దొబ్బితింటివి కన్నోల్లసోమ్ము
వక్కనాడు రమ్మంటే - ఎవరోగాదు పొమ్మంటి

191. గుర్రమున్న - గుడిసెలోనే తావున్ని
నా పాలి ముద్దున్న - నా మీద దయవున్ని

102. చెట్టుదాపు గుట్టదాపు — పట్ట వద్దు నాదికొంగు
వసి బిడ్డ తల్లినేరా - పట్టికి పాలెల్లు గదురా

103. కట్టకింద నువ్వేరారా - కట్టపైన నేనే వత్తు
కన్న ముందు మెరుగాయె — కలిసి పోదామె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



104. మిద్దిమింద మిరపచెట్టు – వానలేక వాడిపాయ
సుద్దులు గుంటోల్ల ఆడబిడ్డ - మొగుల్లు లోనికి పారిపోయిరి

105. సుక్క బొట్టు పెట్టరాదు - సూర్యునికి మొక్కరాదు
అడ్డ బొట్టు పెట్టరాదు – ఆడదాన్ని నమ్మరాదు

106. మేకలన్ని తోలుకోని - మాసేను మేరకురారా
మాట ఏ మన్న అంటె - మేకలన్ని ఓలిగట్టు

107. మాదిగోల్ల చిన్నదాన – మాడలిత్తా నన్నరాదు
కోడి పుల్సు పోస్తానంటె – కోటగోడ లెగిరి దుంకె

108. గోడ దుంకి గొర్రిని తెత్తి – తునకలేవే తుడుగుదాన
తుప్పటున్న గొర్రినికల్ల – తునకలాడివి యెర్రిమొగుడ

109 ముడిచిన పువ్వు ముడవరాదు - ముండదాన్ని తడవరాదు
చేతీనిండా గాజులుంటె - చేయవల్ల చెలియపొందు

110. వానవచ్చె నేల నానె - నేల తీగ మానికల్లె
మాలదాన నిన్ను గూడి - నా మానమంత యీనమాయె

111. మాటలు బొలె సెప్పుతావు - మా అన్నలు లొస్తారు లేచిపోర
నీకు నాకు యిట్టముండె - మీ అన్న లొస్తె అడ్డమేమి

112. వట్టినేల జొన్న యిత్తనేల - వానకెదురు చూడనేల
దూరము పెండ్లేడనేల – దోవ కెదురు చూడనేల

113. ఎద్దులు ఎగిరిరావు - కాలవంటి నీల్లుపోవు
నీల్లు గట్టె చిన్నవాడు - ముండ మోపూలిడిచి రాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



114. కల్లపుల్ల లేరుకుంటూ - కన్నుసైగ చేసెలేమె
కన్నుసైగలు నాకుతెల్సు - కవిలి తోలను మంచిలేడు

115. గుట్ట గుట్ట తిరగలేను - గుంపును మేకలు కాయలేను
పచ్చి పాలు తాగలేను - పాయం పిల్లను పట్టలేను

116. నీకునేను తెచ్చినాను - నీల మొగ్గల వన్నె రైక
కటినమైన కన్నతల్లి - కట్టెలకైన లెల్లనీదు

117. ఏద్దులావులు ఏమి కోరె - ఎర్రజొన్న చొప్పగోరె
దూడపాప ఏమి కోరె - పాయమోని పక్క కోరె

118 నూగునూగు మీసమోడ - నూకర ని కేమి సేటు
పందేండేండ్ల బాలునమ్మ - బలము చాలదేమి చేతు

119 యగవపల్లి యంగటమ్మ - యందరమ్మ నీకు మిండగాండ్లు
పాయమప్పుడు పదిమంది - ముసలి ముప్పన ముప్పైమంది

120, యర్రపిల్ల నల్లపిల్ల - కొయ్యకూర కెల్లబారె
యర్రపిల్ల కేటుపడె - నల్లపిల్ల నగుతు బాయె

121. సందకాడ వాడొచ్చి నాడు - సంగటంత దొబ్బి తినె
పొద్దు పొయినంక లేపి తేను - పొత్తి కడుపు నత్తాదానె

122. నల్లరాతి సరికిలోన - నాది వక్క దండపాయ
దండ తెచ్చిన చేనాతు దుంటే - పైటకొంగు పరుపు నీకు

123. ఎద్దులంటి నేనె వత్తా - నుగ్గులాకు నువ్వురాయ
బాపనమ్మ బండచేను - ఇద్దరికి తలంబ్రాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



124. కట్టంటి పొయెదాన - కమ్మలిత్తా వత్తావేమే
కమ్మలొద్దు గిమ్మలొద్దు - కట్ట కిందికి నీవెరారా

125. బొటికి చెట్టు కింద గొల్లపిరా - గొల్లదాంది బెల్లముర
ఈతచెట్టు కింద ఈడిగిదిరా - ఈడిగ దాంది బెల్లముర

126. గిడ్డాది గెడ్డికిపాయ - నారిగాడు యంటపాయ
ఈడిగది దానెప్పడాల - మూడు ముంతలు కల్లుతాగె

127. సంగటిచ్చి గంజిపొసి - పార్నవల్లి చెరువు నిండె
ఈటికిన్నిప్పు లాయె - ఇల్లు మునిగె కాలమాయె

128. కాని కాని కాపోల పాప - కాలిమెట్టు వుండనెయ్య
ఒంటిగా చిక్కినపుడు - సంగబెట్టి వెయ్యాలనా

129. రాపుతోట గడ్డు మొగుడు - పుంగనూరు జైలుచూసె
ఏటుకాలు యఱ్ఱపిల్ల - కోట గోడ ఎగిరి దుంకె

130. మంచినీళ్ల చెలిమి కొచ్చె , బోడిలింగడు-మునిగొతెరె
నిమ్మచెట్ల నీళ్లబాయి - బుద్ధిలింగడు తాన మాడె

7969

131. నేలముల్లు కాలికి తగిలె - నీగి తీవె నిండు కడవ
వుప్పిడి 'జల జారి బంఢ 36' - చప్పిడి కాకుండ రారా

132. జొన్నచేను యెన్ను పాయ - దొంగలాకు కాయలెవరో
చెరుగు మాని37 పక్కనుంటి - చినిగి పువ్వాడ

133. అడ్డ కాండ్ల పెద్దపులి - అవులాకు దాడి కలిగె
మామగారి మట్టి కుర్ర - రాయి దొక్కి రంకె వేసె

CC-0. In Public Domain, Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



134. కొత్తచెరువు కట్ట కింద - కలుపు తీయు కమ్మదారి
దార ముసుకేసు కోని - వంగి నాక నాటే దాన

135, బసంపల్లి బావ కొడుకా - బండితోలె బావ కొడుకా
యెద్దుల కేసిన గెజ్జిలేవి - బావ కొడుకా

136. ఒరోరి బండోడ - వరిగడ్డి బండోడా
బండి నన్ను సిలపర - బల్లారి తురకోడ

137 కాలికి 'మెట్లు' లేవు38 - కనముకు దారిలేదు
కిరికిరి కన్నేరు - వోడు నట్లు పోతావు గాలి వోడు

138. దూల్ల యెద్దులు బండిగట్టి - దూలి ఎరువుతోలె గంగిరెడ్డి
చుక్కబొట్టుసూరినాము - యవరు బెట్రి యర్రనాము

139. కాపుది కడగౌరి దన్నా — 'కమ్మగెగ్గిరి'39 సదనాటే
కానికాని కపుదాన కాపురి కరి సిందన్న కాలి సట్ల ఫులుసు పోసె

140. 'గుంతకెయ్య' చెరుకుతొక్కె - మిటుకులాడి సోగకొచ్చె
మిద్ది మింద మిరపచెట్టు — వానలేక వాడిపాయ

141. రాగినాటె కాల మాయె - రంకులిన్ని గుంపులాడె
సంక బిడ్డ చల కడవ - ఏ పూరమ్మ గొల్లదాన

142. పుటక నిండా పూలుపీకి - మొగ్గలాల గిల్లే వమ్మ
పూలపూల రవికదన్న — పుల్లరేవు బాయిదన్న

143. మంచిది మామిల్లపల్లి పిల్ల - మజ్జిగమ్మ దువ్వురాయా
ఆవులొచ్చె రేపులోన - అదిమూర్తి నిద్రపాయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



144 సంతలోన చలిగాలి తోలె – దుప్పటీర40 దూరుకుంటా
కమ్మడీర కప్పుకొంటా - ముసుగులోన వాడుకోరా

145. కంచిమేకల కోరిపిల్ల – పెంచితీవె జాలికురులు
నిమ్మకాయ నీల్లగుబ్బ - నీల్లకు తాడు దూరమాయె

146. మంచిది మన్నీలకోట - బామలుండేది గండికోట
కావచ్చు కానలేదు - కల్లికొమ్మ మొరగమాడు

147 కట్లు కట్లు కడవదాన - మిట్టబావికి నీల్లకొచ్చె
మంచివి మీబాయినీల్లు – ముంచుకోయె కడవ నిండ

148. అద్దె ఇప్టె వసంతపురము - అవిసికొమ్మల మొరగనుండు
వేపమాను చేనులోన - వెండినగల బండి యిరిగె

149. కొండక్రింద కొర్రచేను – కోతురాయకురువదాన
సద్దలిరస సామలిరస – బాలవాల్ల పిల్లవరుస

150 పత్తిచేను పాడుపాయె - పాముకోబల్లాటమాయె
ఏడుమట్ల చావిడికి – ఏలరాడు రెడ్డికొడుకు

151. నలికిరికి ఎమకలులేవు – గటుముచీలేముగా
కల్లక్రింద చేరుకోని – పూలసైగ చేసేవు

152. నల్లనల్లగా వున్నవాల్లు – నడుము పిడికెడున్నచాలు
పొద్దుపుట్టీ బారెడెక్కె - బాపనమ్మ నీల్లకొచ్చె

153. డిల్లి డిల్లి ఆవులవిగో - డిల్లికొమ్మలెక్కి మరపరా
యుర్రపిల్ల యాగటాయె - వాల్లత్తకు సంతోసమాయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



154. తల్లికి తమ్ముడు రారా – నాకు మేనమామ రారా
యర్రపిల్ల నీల్లకొచ్చె - కవిలిబిల్ల ఎగిరిపాయ

155. కవిలబిల్ల కిరుకులాకు - యఱ్ఱపిల్ల కులుకులాకు
కాలికి మెట్లులేవు - కనకమెక్కను లగువులేదు

156. బానుకోట నిలులపైన - బంగారమ్మ పూలవనము
పూలతోట వారనొచ్చె - కొమ్మవాలి కొప్పునిండే

157. నిమ్మమానుకు నిచ్చెనేసి - నిమ్మపండ్లు కోయబోతి
నిమ్మముల్లు రొమ్ముగ్నాటె - రవికముడి రకతమాయె

158. మంద మంద పాలుతాగి - మందమేమి కొల్లదాన
బాపనమ్మ పేడకొచ్చె - దూడతన్నితె గోడకొరికె

159. అత్తగారి అల్లుడు రారా - కొత్త పెండ్లికొడుకు రారా
కవిలికె మంచిని పెడతా - కదలకుండ రారా

160. కుచ్చులు పంతాలులేక - పలుకుతాది దేశపెద్దు 42
అద్దాలు పంతాలులేక – అలుగుతుంది దాపుటెద్దు43

161. మాదిగె మాలేక్కపొందు - మానుకోర నాగిరెడ్డి
వంటి వంటీ చినుకులాకు - పుంటరా దానింటయనక

162. గుంటిమీద గువ్వవాలె – గుండునాకు దూరమాయ
ఎద్దులు యెన్నెద్దులైన - యఱ్ఱెద్దుకు యీడేలేదు

163. మేడిమాను కుంటలోన - మేకలెట్లు మేపావన్న
మేకలన్ని మేపేగాని – మేడిపట్టి దున్నలేను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



164 చిక్కంటి, దువ్వాని 44 లేక – చిక్క నేర తలపేను
చక్కంటి నా మాలవాడు - చినకుంట్ల నరసింహుడు

165. పట్టుకుంట గుబ్బలపుడు - పోదామన్న రావు చెలియా
మటమటమయ్యాబండె - పీకేద్దాం దూళ్ళదొడ్డి

166. దండిగా బావయ్యపరస - బండికడతా వత్తావేమె
చిన్ననాడె ముండమోసె - పాయమెవరు పాలుపోసె

167. వంకలోటి చాపకన్న - వంగిమేసె గొర్రెమేలు
నీమకన్న చీరలేసె – పాముకన్ను పయిటవేసె

168. కట్లికిపోదాము రాయ - కట్లోల్లంతా ఎల్లిపోయిరి
పుట్టపర్తి దేవరెల్లి - తమలపాకుల తోరనాలు

169. యడమచెయ్యి వూపుకొంటూ – ఏటుకాలు ఏసుకుంటూ
కొండ కొండను రాయా – కోనలోన యిల్లుగట్టె

170. ఆకలైతే నేనడుగలేను - రాకిలెత్తిదంచలేను
అంచనంచ నంగిడిల్లు – అందుకోయ కొబ్బరిగిన్నె

171. కొండకు మనయావులు పోలా - కొయిలకొమ్మత్తెకూసె
కొకులు కడగాకుతన్నె - కోయిలాల కొమ్మలుండె

172. కాసివేతంబాలు - కదిరివే గుబ్బాలు
మనఇద్దరం కూకుంటె - బద్దరం పాప

173. యాలగాని యాలకాడ - యాలనిద్రలేపే
నిద్దరట్ల కొల్లబాని – నిన్నులేపి తెల్లవారె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



174. పొద్దుపోయ్యే మనవీకులోన - యెల్లెవాడు ఎవ్వడన్న
బాయిగేరింటినుండి వచ్చె - బొమ్మలాకిరీటివాడు

175. యర్రగడ్డి కోసేటిదానా - బండనీరు తాగేటివాడ
బండనీరు గుండుబట్టె - బలముకాడు గొంగుఏల

176. పత్తిచేను బూడుపాయె - పాములాకు చిల్లాటమాయె
యర్రపిల్లయాగటాయె - ఎదురుచూసె కాలమాయె

177. పొద్దుమాను మానుకాదు - మారుతల్లి తల్లికాదు
ఎన్నిమాటలాడుకొన్న - కన్నతల్లికీడులేదు

178. చుట్టూమోతజొన్న - నట్టనడుమున నేతజొన్న
నేతజొన్న మొదలోన - మోసపోయె మొగునాలి

179. పెద్దచీర పెద్దనల్లగొండ - చిన్నచీర చిన్న నల్లగొండ
తల్లెట్లాది గుండ్లకొండ - తలచుకుంటె దుక్కమొచ్చు

180. కూడవల్ల కూడవల్లి - కుర్రపాయమాడవాన్ని
కూడినంక దానిగునము - కుదురుగానె నిలుపవల్ల

181. కొండమాయావులెల్ల - కోగిలాలకాయమన్న
కొండదిగి మాయావుకొచ్చె - గండుకోయిలెయ్యికూసె

182. పుట్టిమీంద పులవశారు - సట్టిమీద సాముకాడు
ఇంటీదేవుడెల్లిపాయె - తిందురారా తారకాడ

183. పొద్దుపుట్టి బారడెక్కె - బాపనమ్మ పేడకొచ్చె
ఏట్లోయెలమ్మ తల్లి - యలవనీదె యలవగంప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



Forwarded Free of Cost And With the Compliments of the Department of Education, Government of India, New De

184 చిలకటంబులు తీసుకొని - కలికిజింకల ఝూటభ్రేతిని
చిలకటంబుల సీలలాడె - కలికిజింకలు కదతెపాయె

185. ముందర మడకదున్నేవాడ - ముండమోపుల బేరగాడ
యనకల మడకదున్నేవాడ - యంగటమ్మ బేరగాడ

186. అడుగునిల్లు బిడుపుతగిలె - ఆడుగుపాప ఏమడుగుతావు
ఆకలైతే అడుగలేను - రాకిలెత్తి దంచలేను

187. అవతలకొండ్లో గెడ్డికోసి - ఇవతల కొండ్లో మోపుగట్టి
మోపుచూచి కేకలేసె - కొకలోన యాగటాయె

188. వాడుగొట్టె వీడుగొట్టె - మబ్బుడింట్లో మొగుడుకొట్టె
బాయికాడ బావకొట్టె - సూరుకాడ సుట్టాముగొట్టె

189 అరవచేను కుర్రదాన - కురులాలా పెంచినావు
ఇంటిమొగుడు వొంటిగాడు - ఇల్లుకప్పను బాదలేదు

190. సందకాడ సప్పిడాయు - సగిరిపొద్దున యాగటాయె
కోడికూసెజాములోన - కొడుకు రామన్నపుట్టె

191. పాలకఃపోయేటిదాన - పావురేవులు కొనవేమె
జంగమొప్పె గుండ్లకాడ - జోడురెండు గుడుగుతాయి

192 గుత్తికొండ చెంచురాము - గుర్రమెచ్చేది కానవేమె
కాలుకురస నీలిసూగ - నిన్నపాయెకనమనెల్లి

193. నీకు నాకు దూరమాయె - నిమ్మకొమ్మ లద్దమాయె
సెలికిలిచ్చి దుంకపోతే - సన్నమల్లె లద్దమాయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



194. ఏటికి యాలాలుగట్టి - ఏలని(దపోయెవన్న
ఏటీచేపలెక్కవచ్చె - లేచియాటలాడుకోర

195. చింతకొమ్మపట్టి - చింతలాల చేసెవన్న
చిన్ననాటి నాత్తాలు47 - యల్లకాలముండపొవు

196. సుక్కపుట్టేది సూపెట్టుకోర - వక్కదాన్ని నేనువత్తా
నీల్లరేవుకు నీవుర్రాక - కంటినీరు కడవ నిండె

197. కొప్పునిండ పూలదాన - యవరికొంప కూలుత్తావె
పెండ్లీకాని బాలుడుంటె - పేరుసెప్పికూలుత్తాను

198. సుక్కబొట్టు సూరునాము - యవరుపెట్టి యఱ్ఱనామము
యాపమాను ఎదురింటిపాప - సాదిపెట్టి సాదినాము 48

199. దూల్లురెండు కట్టుకోని - దూలిఎరుపుతోలెవాడ
దూలిఎరువు గాలికిపాయ - బండినిలిపి బాదయెయ్యర 49

200. కంచియావుల పాలుపోసి – పెంచినార దానికురులు
ఎడమరొమ్ము దానికురులు - ఏసుకోర తోకతాడు 50

201. తాటిమాను తలముకాదు - ఈతపూను యిల్లుకాదు
తగరము బంగారుకాదు - తగులుకున్నోడు మొగుడుకదు

202. ఏటిగడ్డన పచ్చగాయు – ఏనుపుదూల్లు బేరమాయె
కందిగింజల 51 కాలమొచ్చె – కమ్మదీబేరమాయె

203. సిగిచర్ల చిన్నదాన – సిగ్గులేనియాడదాన
వంకబార్లు బాయికాడ – వంగిబాసలిచ్చిపోయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



204 మాను మాను పువ్వుగోసె - మానికిందరాసిపోసె
ఒక్క పూవ్రతక్కువైతే - దానిమనసొప్పదన్న

205. సొట్టకట్టిపట్టలేను - గుంపుడుగొర్లు కాయలేను
పచ్చిపాలు తాగలేను – పాయమొచ్చినదాన్ని పట్టలేను

206. సందమామ నిన్నుగూడి – సముద్రాలు దాటిపోయె
జీవిగడ్డతో పొద్దుమునిగె – జీవనాదుడెవరిపాలు

207. అయిగైగో మనాపులయిగో - ఆవలోడు మొగుడుకాదు
మేడిమాను కంటలోన – మేకలోడు మేలిమొగుడు

208. కాలెకాలెబండమీద – పండమంటెడు ముండకొడుకు
నాగుపాము నాదినడుము – నేలపొంద నేమిసేతు

209. నువుపోయె డావలోన - నీలంపురాతికాడ
నీలంపురాతికాడ - నీరూపమన్న కొట్టిపోర

210. అత్తమామను గానకుండ - యిత్తనాల కందులిత్త
ఇంటిమొగుని కానకుండ - వుత్తమైన చాటుకొత్తు

211 అక్కడా ఒక్కవాన్నిగూడి - ఇక్కడ దయదప్పినాడు
నాతగుబ్బల చిన్నదాన్నిగూడి – నెలకొక్కదినముగాడు

212. 'కుండిలీకి కులుకులమిరె - నెమలీకి సోకులమరెని
నడమపాయ్యె సల్లసేడమ - ఎడమచేతి గాజులమరె

213. నూగునూగు మీసమోడ - నూగుచేను కాయితోడ
నూకరానీతాడుతెగ - కపలనూకర కదలబండి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



214. వూరుముందర చేనుదున్ను - వుల్లినార నాటనొత్తు
వుల్లినార నాటనేల - వుట్టిదూరు నేనువడతి

215. బట్లబట్ల బలిజోల్లపాప - బత్తిమెట్లదొర్లె
కొండకింద కమ్మోల్లపాప - కాలమెట్లదొర్లె

216. వానకురిసె నేలతడిసె - నేలతీగ మానికదిలె
మాలదాన్ని నిన్నుగూడి - మానమల్ల యీనమాయె

217. సందకాడ సప్పుడాయె - సగంపొద్దుకేగటాయ
సమర్తాయె సందమంటె - సన్నమల్లెలపూవలంపు

218. మిరముకారము నూరుకుంటూ - మిండగాన్ని 52 చూచుకొంటూ
తిరగమాత 53 మాడిపోయె - తిరిగిచూడు 'లంజముండ'

219. గుట్టగుట్ట తిరుగలేను - గూనిమేకలు కాయలేను
పచ్చిపాలు తాగలేను - పాయమొత్తెపట్టలేను

220. యాలపొద్దుమించిపాయ - ఏమికూడు వండినావు
సంకురాత్రి పండుగొచ్చె - సామకూడు వండినావు

221. పొద్దుపొయ్యెనీవెరారా - 'పంతపట్టి' 54 నీల్లెపోతు
జామాపొద్దున నీవెరారా - జాజకాయ జూదమాడు

222. కూటోనికుచ్చెండ్లుతీయ - పండుకోని పైటతీయు
కుచ్చిలి సల్లాడమిడిసి - గెజ్జిలి గడారునింపు

223. కొత్తగిత్తలు 'గొర్రుకట్టి' 55 యర్రపిల్లనే యిత్తబెట్టి
అదికులికె కులుకులాకు - నడిమికొయ్య నాటుకుండె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



224 వజ్రాలు పుల్లగొయ్యి - వడుగోరా మేనమామ
ఇంటిముందర యెల్లిపోర - నాగుపాములు యేమిచెయ్యావు

225. ఏటిగడ్డపచ్చగాయె - ఎనుపుదూడ్లు బేరమాయె
కందిగింజ కాలమాయె - కమ్మదాని బాగుతాయె

226 పాయమిత్తె పమ్మకోర - గుంటకిత్త యిత్తుకోర
అడదాని రొమ్మాలిపైన - యిత్తుకోర రాజునాలు

227. సంకబిడ్డ సల్లకడవ - యావూరమ్మగొల్లబామ
పుత్తమైన వురవకొండ - సత్తిమైన గొల్లదాన్ని

228. అట్లకాదు యాలపదము - ఇట్లపాడు మరుట్లదంక
రాగిమానుసిలకవాలె - రాగమెత్తి నన్నుపాడు

229. కొండకింద కొర్రసేను - కొయినుబాయె రెడ్డిసాని
ఎడమసెంప కెండతగిలె - ఎత్తరా ముత్యాలగొడుగు

230 మాయమ్మ తమ్ముడురావా - నాకుమేనమామవురారా
వ్రజంపు పుల్లగొయ్యి - నాకుతేర మేనమామ

231 అదిగదిగో మనవూరు - అరటిమాను సాటునుండు
అడదాని సక్కదనము - పైటకొంగు సాటునుండు

232. దాన్ని నేను పోతానని - దానిమొగుడు రచ్చకెక్కె
రచ్చులోటి రామిరెడ్డి - దాన్నినన్ను వకటిచేసె

233. యాలగాన్ని యాలకాడ - యాలపత్తివి వన్నెకాడ
మిద్దిమింద నిన్నుచూచి - ముద్దులాడ నేనువత్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



234. వుండలేక ఫుండలేక - వుప్పరొన్ని తగులుకొంటి
వుప్పరోడు తప్పరొడు - వుప్పుగంప నెత్తి కెత్తె

235. ఈటికిన్నిప్పులాయె - ఈడిగిండ్లు మానుకోర
కొంపమునిగె కాలమాయె - కోమటిండ్లు మానుకోర

236. మంచిదీ మామిల్లపల్లి - మజ్జిగమ్మేది గొల్లపల్లి
కడుపెట్టి మామిల్లపల్లి - రెట్టబట్టి బట్టబయిలు

237. కట్టంటిపోయెదాన - కమ్మలిత్తవత్తవేమె
కమ్మలొద్దుగిమ్మలొద్దు - కందుకవాతుదావజాపు

238. మాటలాకు మంచిదన్న - మాలవాండ్లచిన్నవన్న
దానికన్న మంచిదన్న - దాసరోండ్ల చిన్నదన్న

239. ఏమిపిల్ల ఏడుత్తావు - ఎవనికొంపకవాలుత్తావు
పెండ్లికానివాడుంటె - పేరిసెప్పికవాలిసేను

240. దావంటిపోయెదాన - సన్నులాల సాగినాయి
వాడుపీకి వీడుపీకి - పెద్దకొలిమి తిత్తులాయె56

241. విన్నమెన్న తగులుకొంటి - నీలంపల్లె గాజులొన్ని
రాముగాని చెయితగిలె - రాలిపాయె గాజులన్ని

242. అగ్గురారం ఆడదన్న - బిడ్డనిత్తాననిసెప్పె
బిడ్డ నెరవాదయ్యేదాంక 57 తల్లివత్తాననిసెప్పె

243. వంకాయముక్కుదాన - వట్టిగింజ రంకుదాన
బాలునికిపాలియె - బలిజరంకుదాన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



241. చూసిపోను చుట్టమొచ్చా — వండబెట్టను కుండలేదు
వండబెట్టను నేనుపోతె - పొరుగులంజలు పొందనిరు

245. నీకునాకు దూరమాయె - నిమ్మకొమ్మలడ్డమాయె
కానవచ్చె కనగానిపల్లె - కల్లికొమ్మలడ్డమాయె

246. అమ్మమ్మవాడుజూడు - రవికలోటికాయలడిగె
కన్నులు కాకులుపీకె - సన్నులు దబ్బలాయె

247. అమ్మనేను చిన్నదాన్ని - అల్లుడొత్తె పంపవద్దు
అల్లుడొచ్చి మల్లిపోతే - చిల్లరప్పాలు చెల్ల చెడుదు

248. నిమ్మచెట్లపాలుచేసె - నిమ్మరు నిలవాటలేదు
వంకదొరువు పాలుచేసె — వక్కబిడ్డసలముతప్పె

249 బాయిలో బంగారుపాప - బంగపోయినచూపదు
పులవచేస్లకాలమొత్తె - పూరికాలింగమొచ్చె

250. పొద్దుపుట్టి బారడెక్కె - యెల్లిరాయెరెడ్డిసాని
వన్నెకయి వన్నెచీర - పొద్దుకెక్కసాయితీర

251. పూరికే వుండలేక — వుప్పారొన్ని తగులుకొంటి
వుప్పారొడు తప్పుడోడు - పూరుపూరు తిప్పుతాడు

252. అవులన్ని ఇంటికొచ్చె - అవులోడు యింటికిరాల
పుంగరాల గుంటమీద - బంగరాలాడుతాడు

2:3. పటికమాలాలుగట్టి - యాలనిద్రపోసేవన్న
యాటకాడు యవరుశేరు — యేమిసెతు ఆడదాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



254. వూరికేను నాయంటరావద్దు - వుడతవన్నె చీరకడత
పిల్లరేవుదాంకరాయ - పిల్లికండ్లరవికతొడుగుత

255. సన్నసన్నమల్లెపూలు - సెన్నునికి తోరనాలు
యర్రపిల్లయాగటాయె - నల్లపిల్లనగతపాయె

256. ముందర మడకదున్నేవాడ - ముత్యాలమ్మపోగులోడ
యనకల మడకదున్నేవాడ - యర్రపిల్ల వేరకాడ

257. పూలపూలరవికదాన - పూలంవల్లి గాజులదాన
పూలకుంట దంకవస్తే - నిపూలరవికసాయితేలె

258. గాజులు చిల్లాడకుండ - గందముపేరెత్త కుండ
వజ్రాలు వదలకుండ - వచ్చినట్లుమల్లిపాయె

259. యర్రపిల్లగడ్డికిపాయ - లాలిగాడుయింటపాయె
బట్టబట్లసూనికింప - బట్టపరసి బంగపాయె

260. గుమ్మడు గసాలేటిపాయె - గుడిసెలోకి నివెరాయె
గుమ్మడొచ్చెయాలలాయె - గుడిసెలన్ని గుంజలాయె

261. కట్టకిందపల్లెదాన - కందరీగ నడుముదాన
వన్నెవన్నెల చీరదాన - వుందవాకు వూరిలోన

262. సందకాడవత్తానని - సంగటంతదొబ్బితినె
పొద్దుపోయిలేపితేనె - కడుపునొప్పిలేసిందానె

263 గడ్డిపీకె గిడ్డదాన - గడ్డిమోపువేరమేమి
నిలువుసన్నానిదాన - నిమ్నపాతె నేరమేమి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



264. పైనపొయ్యేపుల్లఢేగ - పిల్లలాడలేపినావె
నాగస్వరము కట్టకింద - నల్లాటిపాదలోన

265. ఏటిలోన బండినిలిపె - యెన్నులాకు బారమాయె
తలుపుకొండ యేటిలోన – తల్లడించె పుల్లకోడి

266. బాయిబాయిబొమ్మన్ననీకు - బావడొడ్లు అనవాలు
మాబాయిబొమ్మన్న నీకు – ఆవునెయ్యి అరటిపండు

267. బాయిలోన నీళ్ళులేవు - ఎద్దులూ యుగబారిరావు
నిల్లుకట్టేసిన్నవాడు - ముండమోపులెంటపాయె

268. కట్టకిందపల్లెదాన – కందరీగ నడుముదాన
పన్నెవన్నెల చీరదాన - పుండవాకుపూరిలోన

269. ఎద్దుల యాపారికాడ - మిద్దిమింద పండుకోర
పొద్దులేని పొద్దుకాడ - మిందికట్ల పార్లుకోర

270 దావంటిపోయేదాన - దవనమిత్తవత్తవేమె
దవనమొద్దు గివనమొద్దు - దాసరోల్ల చిన్నదాన్ని

271. ఏమిపిల్ల ఏడుత్తావు - నీమొగునికేమన్నయిందపాపా
మొగునిమిందబండపాడ - మిండగానికి డొక్కపోటు

272. మోటలాకు చిన్నదన్న - మాలవాండ్లచిన్నదన్న
అట్లగాదు యాలపదము - ఇట్లయయ్యేర వన్నెకాడ

273. అట్లగాదు యాలవదము - ఇటయెయ్యేర వన్నెకాడ
రాగిమోన్లోరామచిలుక – రాగమెత్తన్నపాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



274. మంచిదిషూమిల్లపల్లి - మజ్జీగమ్మె గొల్లదొచ్చె
అద్దనాల పొద్దుమునిగె - దద్దనాలుదాటనీరు

275. సంకబిడ్డ సల్లకడవ - యాపూరమ్మ గొల్లబామ
వుత్తమైన వురవకొండ , సత్తెమయిన గొల్లదాన్ని

276. ఎద్దుతొక్కిన అడుగులోన - లేచినమ్మ పుట్టగొడుగు
అదెక్కడ పుట్టగోగు 58 - కాటిమయ్య కందిగొడుగు

277. యాపమాను ఎదురింటిద్దాన - ఎవ్వొచ్చిన సందులేదు
రాగిమాను నాదియిండ్లు - రచ్చలేని దినమూలేదు

278. కట్టంటిపొయేదాన - నీకట్టు చెఱుగు రకతమేమి
వుల్లోల్ల 'సాడు 59 పోయ' - కంగోరి చీరగదర

279. కుందిలీకి కుబుకులమరె - సీమలీకి పొగలమారె
నాతకుప్పలచిన్నదాన్నిగూడి - నెలకొక్కదినమురాడు

280 అక్కడావకదాన్నిగూడి - ఇక్కడవకదాన్నిగూడి
నాతగుబ్బల చిన్నదాన్నిగూడి - నెలకొక్కదినమురాడు

281. ఏటికియాలాలుగట్టి - ఏలన్నిదపోయెవన్న
ఏటిచాపలెక్కివచ్చె - లేచిమాటలాడుకోర

282. పాలకుపొయేటదాన - పావురేవులు కానవేమే
జంగమప్ప గుండ్లికాడ - జోడురెండుగుడుగుతాయి.

283. సద్దిసంగటికాసపడి - సాకలోన్ని తగులుకొంటి
సత్తెమైనసాకలోడు - సల్లడాలు వుతకపెట్టే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



284. యాలకానియాలకాడ - యాలనిద్రపోయెవన్న
నిద్దరట్ల కాల్లబాని - నిన్నులేపితెల్లవారె

285. పొద్దుపుట్టిబారడెక్కె - బాపనమ్మ పేడకొచ్చె
ఏట్లొయల్లమ్మతల్లి - యలవనీదె యలవగంప

286. నల్లదాన్నినమ్మరాదు - యఱ్ఱదాన్ని ఏలరాదు
సావుసలుపు సిన్నదాన్ని - సచ్చేరంక వదలరాదు

287. సందిప సందికాసపడి - సాకలోన్ని తగులుకొంటి
బుక్కపట్నం సాకలోడు - బూదిలి గోరంట్లవేర్చె
సత్తిమైనసాకలోడు - సల్లడాలు పుతకబెట్టె

288 దుప్పిలుండెకోనలోన - దుంకిరారా నిళ్ళలోన
ముందర మడకదున్నేవాడ - ముండమోపుల బేరగాడ
మూగలెద్దుల బండిగట్టి మూలమిద్దికిబేడతోలె

289 బాయిదిబందుత్త మాయె - కాపుదికాకుండచేసె
బారిముందరికెద్దులొచ్చె - మేలుకోయెబాయిగంగ
ఇద్దరము బాలులము - మేలుకోయెబాయిగంగ

290. కందుకూరి కమసలన్న - కమ్మలిత్తా మెరుగుపెడతావా
ఏడుమట్లబాయిలోన - పూటిగుడ్లు కానవచ్చె
బండమీద బయమ్మ - మడిగుంటిమింద గుఱ్ఱప్పగుడి

291. యెద్దులావులు ఏరుదాటె - కట్టుడావులు కనముదాటె
కఱ్ఱిపిల్లనీల్లకొచ్చె - కవిలిబిల్లకిఱ్ఱుమానె
కనగానిపల్లిపెదబోడిదాన - కట్లుకన్నపోదామురాయా

292. లంజలుండెగేరిలోన - ముండలుండె కొంపపాడు
కోరకొప్పుకట్టుకోని - యవరికొంవకూలుత్తావె
పెండ్లికాని బాలుడుంటె - పేరుసెప్పికూల్చుతానె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



293. రాపుతోటకమ్మరిదన్న - రాతికన్నగట్టిదన్న
నీకటింట్లోదప్పికయితే - చిన్నచెంబులో నిల్లుతాయ
మావిటాలదప్పికయితే - మట్టియావులపాలుతాయా

294. కొండకు మాయావులొచ్చె - కోయిలాలకూయదన్న
నల్లరాతి సరికిలోన - నాదివక్క దండపాయ
దండపేరు గుండ్లదండ - దానిపేరు మల్లిమొగ్గ

295. దున్నిదున్నిదుక్కిమాడి - దుక్కిఎద్దుల రవిలదూలి
కొత్తగిన్నెలను గొర్రు 60 గట్టి - యర్రపిల్లను యిత్తపెట్టె
యర్రపిల్లకులుకులాకు — నడిపికొయ్యకీలుయిరిగె

296. నిన్నుచూసి నిలువలేను - నన్నుచూడు నగావన్దు
కోమటిది దానెబ్బిడాలో - కోకలిత్తానన్నరాదు
కోడిపులుసు పోస్తానంటె — కోటగోడలెగిరివచ్చు

297. యండకాల బండమీద - సామలెండబోసెదాన
సామలాకు సీమలొచ్చె - సద్దలాకుగద్దలొచ్చె
గద్దలాడెగుంటికింద - గుద్దితెగూనెల్లివచ్చె

298. ఇప్పుడిప్పుడుసన్నులొచ్చె — యిప్పపూల రవికెతొడిగె
సన్నుసక్కగాపుట్టె - సన్నుతాగేబాలుడేడు
ముండమోపె యంకటమ్మ - ముందరుండి యమునిబాద

299. కిరికిరికిన్నెరుమందు - పదితేదు లంజమందు
సుక్కురారం పక్కపొద్దు — చక్కరసేరు అప్పుమూమ
నాగలచవితినాడు - నేను నాగులయ్యకు కొక్కపొద్దు

300. బీటిపల్లిబీమనకొడుకా - బీసిగింజలకూటకట్ట
పదముపాడుతా చూడుపిల్లా - నీమనసుట్లాకుదరవల్ల
కుమ్మరీ కపాలీపాగాడు — కూతకొక్క కుండలేపె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## జ్ఞాపికలు

1. కపిలి నిర్మించాలంటే 'బాయి'కి గుట్ట అవసరం. ఇది బాయికి రెండంచుల (దరి) కలిసినమూల కడతారు. ఎందుకంటె చర్మం పైనుంచి కిందికి, కిందినుంచి పైకి పోయేటప్పుడు పక్క బాయి అంచులకు తగలకుండా గుట్టమూల అవసరం. దీన్ని ఆగ్నేయమూలనే కడతారు జానపదులు దేవరమూల అంటారు. కట్టేసమయములో పూజ తీస్తారు. గట్టితనం వచ్చినతర్వాత అడుగుభాగాన అడిబండలు పరుస్తారు. ఇవివరి అంచుకు బాయిలోకి కొంతముందుకు వుండేట్లుపరుస్తారు. 'గుట్టపడిపోకుండా ఇవి కాపాడుతాయి. తర్వాత 'సూడిరాళ్ళు' అనేబండలు గోడపైవేస్తారు. ఇవి 14 లేక 16 అడుగులుంటాయి. ఇవి నాలుగు లేదా ఆరు రాళ్ళుంటాయి. ఈబండలపై మూతబండఅని ఆరు అడుగుల వెడల్పుగలఇంకో బండను అన్నిటిపై పరుస్తారు. దీన్నిపై 'నాలికబండ' అని మరోబండవేస్తారు. ఈబండపై 'ముక్కరమాన్లు" అనేరెండు బండల్ని వుంచుతారు. వీనికి చివర రంధ్రాలుంటాయి. ఇవి ఆరు లేక ఎనిమిదిఅడుగులు రెండు లేక మూడడుగులు వదలి నాలికబండపై మూడులేక నాలుగుఅడుగుల దూరంలో పెడ్తారు. ఈ బండలపై తొక్కుడుబండలు రెండు ఒకదానిపై ఒకటి ఉంచుతారు. దీనిద్వారా నీళ్లుబయటకు పోతాయి దీనిక్రిందిభాగాన బండవేసి నీళ్లుగుట్టలోకి పోకుండా సిమెంటుతో కడతారు ఇలా బావిగుట్ట కట్టుకొంటారు. గుట్టతర్వాత 'బారి' తయారుచేస్తారు. ఇదిఏటవాలుగా వుంటుంది. బాయి ఎంతలోతుగావుంటే బారి అంతపొడువు వుంటుంది, ఇది రెండెద్దులు నడిచేటప్పుడు రెండుదారులుగా వుంటుంది. మధ్యలో అడుగు ఎత్తు గడ్డవుంటుంది. దీన్ని 'పొత్తలగడ్డ" అంటారు. ఇదిలోబారి; పెబారి అని రెండురకాలు ఇలా గుట్టబారి తయారైనతర్వాత ముక్కరమాంట్లకుండే రెండు రంధ్రాలపై 'నిలువుగుంజలు" అనేరెండు కట్టెలు ఆరు లేక ఏడు అడుగులు పొడవు గల్గినవి వాటిలో పెడ్తారు. వాటిపై ద్వాన్షంపట్టి అనే మరోకట్టిని అమర్చుతారు. దీనిమధ్యలో రెండురంధ్రాలు ఒకటిన్నర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అడుగుదూరంలో వుంటాయి. ఈరంధ్రాల్లో బిళ్ళచెపుకటు అమర్చుతారు బిళ్ళపై మోకువుంటుంది. ఈనిలువు గుంజలు కదలకుండ వుండటం కోసం మర్రారెండు పొదుగుంజల్ని (పంగలు కల్గినవి) ఆపుగావుంచుతారు తోకతాడు, బావిలోనుంచి పైకివచ్చేక 'పులిరిసు"ను ఏర్పాటుచేస్తారు.దీనిపై తోకతాడు వస్తుంది. ఇది మూడుఅడుగులు పొడవుకల్గిన కట్టెను గుండ్ర ముగాచేసి రెండుపైపుల ఇనుపకడ్డీలను దిగగొట్టివుంటారు ముక్కరమూన్ల పై బొమ్మకొయ్యలు నిర్మించి వానికి గాడి'చేసి వానిపై ఈపులిరుసును వుంచుతారు. తోకతాడు పులిరుసుపైవచ్చి బారిపైనుండే 'నాసరాళ్ళ" పై పోతుంది. ఇవి నున్నగావుంటాయి. తాడుతెగిపోదు. ఇలా కవిలినిర్మాణం చేసుకొంటారు. చర్మం మునగటానికి వీలుగా బాయిలో 'మునుగు" ఏర్పా టుచేసుకొంటారు చర్మాన్ని ఒలిగం, బిళ్ళచర్మం. తొండం, మోకు. గర్బంమోకు, గొలుసు, చిల్లపోటు, చిల్ల, తోకతాడు, అరితాడు, వడదోలు కాడిమాను, వార్ని, పట్టెండ్లు, పైపల్పు, తగిరితాడు, చలకోల, ఎద్దులు (మనుషులు) ఇవన్ని కవిలితోలాలంటే తప్పనిసరిగాఅవసరం వీటినంతా కలిపితే 'కవిలి" అవుతుంది.

2 పుల్లిరుసు:– ఇది రెండు మూడు అడుగులుకల్గి, గుండ్రంగా వుం టుంది. రెండువైపుల అడుగు పొడవు ఇనపకడ్డీల్ని దిగగొడతారు. తర్వాత బానిగట్టుకు నిర్మించిన ముక్కరమాన్లపై బొమ్మకొయ్యలు అనె రెండు కట్టెల్ని అమర్చి వానికి గాడి నిర్మించి ఆగాడులపై పుల్లిరుసు ఇనుపకడ్డీ ల్ని ఉంచి తగిలిస్తారు. తోకతాడు ఈపుల్లిరుసుపై తిరుగుతుంది.

3. బారి:– ఇదిఏటవాలుగా వుంటుంది. బావి ఎంతలోతు వుంటే బారి' అంత పొడవు వుంటుంది. కాడెద్దులు నడిచేకి రెండుదారులుంటాయి. మధ్యలొ గడ్డవుంటుంది. దీన్ని 'పాత్రలగడ్డ" అంటారు పైనవుండే కాడికి కవిలి చిల్లను తగిలించటానికి. మోకును పట్టుకొని పాత్రలగడ్డపై వస్తారు. ఇదిలోబారి, పైబారి అనిరెండు రకాలు. బావిలోనీరు పైకివచ్చినపుడు పై బారిదగ్గర ఎద్దులుతిరుగుతాయి. నీరు అడుగుభాగంలోవుంటే లోబారిదగ్గర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తిరుగుతాయి. వర్షాకాలంలో నీరు సమృద్ధిగా వుంటే నీరుబారిలోకూడ వూటపుడుతుంది. అపుడుబారిలో నీటిదగ్గర 'పండ, వేస్తారు. దీన్నికట్టెలు జొన్నసొప్పవేసి మట్టినిపోసి తయారుచేస్తారు. బారికి రెండువైపుల నీడ కోసం చెట్లను పెంచుతారు.

4. కవిలిచిల్ల;– ఇది అడుగుసొడవు కల్గి, ఒకప్రక్క మొన తేలి వుంటుంది కట్టెతో తయారుచేస్తారు. మోకుచివరగల చిల్లపోటుకు కాడి మానుకు 'వార్ని" తగిలించి అడ్డంగా వుంచుతారు. అప్పుడు ఈచిల్లపోటు వార్నినుంచి తప్పించుకొనిరాదు.

5. సెవుకట్లు;- నిలువుగుంజలు, ద్వారసంపట్టి, బిళ్ళచెవుకట్లు. అంటారు వూదుగుంజలు, అన్నింటిని కలిపి సెవుకట్లు అంటారు.

6. మోకు;- కలమందనారతో తయారుచేస్తారు. గబ్బింమోకు మోకు తాళ్ళ అని రెండురకాలు. గబ్బింమోకు తొమ్మిదిపుర్లు పెంచుతారు. మూడుమూడు పుర్లుతర్వాత అన్నింటిని కలిపిపెంచుతారు.

7. యాలపదాలు = కవిలిపాటల్నే యాలపదాలంటారు
శిష్టసాహిత్యలో యాలలు అనేకరకాలు

8. మడక = నాగలి, అరక

9. బిల్ల = రెండడుగుల వెడల్పుకల్గిన చెక్కను గుండ్రాకారంగా తయారుచేసి, మధ్యలో రంధ్రాన్నిగొట్టి మూరెడు పొడవు కల్గిన కట్టెను దిగగొడుతారు చుట్టు'మోకు తిరగడానికిగాడి తయారుచేస్తారు

10 ఏడుగురక్కమ్మగారు = గ్రామాల్లో జానపదులుపూజించేదేవతలు (సప్తమాత్రికలు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



11, పోతలన్న = ఏడుగురక్కమ్మగార్లకు తమ్ముడు

12. రొమ్ము = వక్షజం

13. దోగింది = పోయింది

14. వారాదికనుమ = కొండప్రాంతం

15 బాసింగము = జొన్నదండులోని బెండుకు బియ్యాన్ని దారంతో కట్టి తయారుచేస్తారు. పెండ్లిసమయాల్లో వధూవరుల ధరిస్తారు,

16. పెద్దదయ్యేదాంక = పుష్పవతి అయ్యేదాక

17. పెనుగొండబావయ్య పరస, కదిరి పున్నమితేరు ఈ ప్రాంతంలో చాలా ప్రాముఖ్యం

18. యాగటి = మొట్టునిలవటం

19. న్యారమేమి = నేరమేమి

20. పట్టిడార = కాడిమానుకు ఎద్దులమెడకు కట్టేది

21. చెలుకోర = ఎద్దుల్ని అదిలించడానికి ఉపయోగించేది

22. లోపలబాడి = స్త్రీలు రవికలోపల ధరించేది

23. పయ్యేలు = ఆవులు (పైదూడలు)

24. మోసలెల్లె = మొలకెత్తుట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



25. నలుగుపెట్టి = పెళ్ళిళ్లసమయాల్లో నూతన వధూవరులకు నలుగు పెడ్తారు. కాని ఇక్కడ కొడతారని అర్థం

26. పోతాశ = స్త్రీని తిట్టేటప్పుడు ఇంకోస్త్రీ 'ఒశేవ్, అని అలనాడు నేను పోతానువుశ అని అర్థం

27. మూగలే = మూగలు, గెజ్జల్లోని ఒకరకం

28. కల్లిమాను = కల్లిమానుపాలు కండ్లలో పడితే మంట, అపాలు శరీరంపై పడినామంట.

29. బెండుగమ్మ = బంగారుతో రాళ్లులేకుండా చేస్తారు

30. రామగిరి = బంగారు గనులకు ప్రసిద్ధి

7969

31. ఇంటిలుపుదేవుడు = ప్రతికులానికి ఇంటి దేవుడుంటాడు. కొన్నికొన్ని వంశాలకు ఒకే దేవుడుంటాడు.

32. వాయి = రోటిలో పట్టేన్ని ధాన్యాన్నిపోస్తే వాయిఅంటారు.

33. సొప్పకట్ట = జొన్న, సద్ద, పంటకోసిన తర్వాత కట్టలుకడతారు. జొన్నసొప్ప, సద్దసొప్ప అనిఅంటారు

34. ఓలిగట్టు = పెండ్లిండ్లసమయాల్లో స్త్రీలకు పురుషులు ఓలిచ్చేవారు (కొంతడబ్బు దానం)

35. ముండమోపులిడిచిరాడు = భర్తచనిపోయినతర్వాత స్త్రీలు ధరించే కుంకుమ, గాజులు, తీసివేస్తే ముండమోసింది అంటారు వీరు తెల్లటి చీరల్ని ధరించాలి కానీ ఇపుడు అడుగంటిపోయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



36. జలజారిబండ = స్నానపుగదిని 'జాలారు' అంటారు స్నానం చేయ డా కి బండను కిందపాతుతారు. అలాంటిదాన్ని జాలారు బండ అంటారు.

37. చె గుమాసి = బైటచ్చేరింది, ముట్టయింది, ఇంట్లోకి రాకుండా అయింది, మూలకూసుంది, రజస్వల మొ॥

38. మెట్లు = చెప్పులు(మెటికలు అనిఇంకో అర్థ. కూడ వుంది(Steps)

39. కమ్మగెగ్గిరి = ఘుమఘుమలాడే చెట్టు

40. దుప్పటి = జానపదులు నూలుతో తయారు వేయబడిన దుప్పట్లను కప్పుకొనేవారు (రగ్గులు)

41 కమ్మడి = గొర్రెల బొచ్చుతో నేసేవి

42 దేశపెద్దు = ఎద్దుల్లో సోగ్గావుండేరి ఒకరకం ఎద్దు

43. దాపుటెద్దు = దాయిచెవుకోలఅని రెండెద్దులు కుడిఎడమలకడతారు

44. చిక్కంటి, దువ్వాని = స్త్రీల వెంట్రుకల్ని చిక్కు తీయడానికి చిక్కంటినుపయోగిస్తారు. దువ్వానిలో అనేకరకాలు చెక్కదువ్వాని, రబ్బరు దువ్వాని అని అంటారు (Coomb)

45 సాముకూడు = సాములు అనేధాన్యంతో తయారుచేసేకూడు (అన్నం)

46. బాద = ఇండ్లకు కప్పువేయటానికి బాదనుపయోగిస్తారు

47 నాత్రాలు = నేస్తాలు (Friendships)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



48. సాదినాము = తుమ్మకాయలతో తయారుచేసే సాదు

49. బాదయెన్యుర = కొండల ప్రాంతంలో బోదనుకోసి బండికేసుకొని వస్తారు

50. తోకతాడు = కవిలితోలె సమయంలో తొండానికి కట్టేతాడు తోక తాడు అంటారు. ఇంకా బండితోలే సమయంలో మడకలుదున్నే సమయంలో ఎద్దులతోకకు కాడిమాను కట్టేతాడుకు తోకతాడు అంటారు. పేడతోలేవారికి ఎగరకుండా వుండటానికి తోకతాడు కడతారు

1. కందిగింజలు = ఏడాదికొకసారి కందులు పండుతాయి. దాన్ని కందిగింజల కాలం అంటారు, కందిపూత పూస్తే యంద్రకాయలు గుడ్లుపెడతాయి.

52. మిండగాని = భర్తగాక స్త్రీ ఇంకో పురుషుని మరిగింటే అతన్ని మిండగాడు అంటారు

53. తిరగనూత = తిరగవాత కూరలో తిరగవాత వేస్తేరుచిగావుంటుంది

54. పంతపట్టి = పొయ్యిదగ్గర మట్టికుండను పెడతారు. దాంట్లో నీళ్ళు కాగుతాయి. దాన్ని పంత (పొంత) అంటారు

55. గొర్రు = ధాన్యాన్ని భూమిలో ఇత్తటానికుపయోగించే పనిముట్టు 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



56. కొలిమితిత్తిలాయె = పల్లెల్లో కంసాలివాండ్లు కొలిమిపెడ్తారు దీనికి గాలివూదటానికి చర్మంతోచేయబడిన తిత్తులువాడుతారు. దీంట్లో చిన్నకొలిమి తిత్తులు పెద్దకొలిమితిత్తులు అని రెండురకాలు

57. నెరవాదయ్యేదంక = పుష్పవతి అయ్యేదంక

58. పుట్టగోగు = వర్షాకాలంలో ఉరుములకు చెట్ల క్రింద పుట్టగోగు లేస్తాయి. కూరచేసుకొని తింటారు.

59. సాడు = కామోద్రేకంలో స్త్రీ మర్మాంగం నుండి ప్రసరించే జలం.

60: యిత్తనాలు యిత్తే వ్యవసాయపు పనిముట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## ఆ. నాట్ల పాటలు - కలుపు పాటలు

ఉపోద్ఘాతం:- జానపద జీవితంలో మొట్టమొదటిపని నాటు వేయటం. అంతకు మునుపే నెలముందుగా నసి 1 పోసివుంటారు. ముఖ్యంగా 'నసి నెలపైరు అయినతర్వాత నాటేస్తారు. అసమయంలో పాడేపాటలే 'నాట్ల పాటలు" ఇలానాట్లువేసిన నెలకు వాటిలోవుండే ‹ కలుపుమొక్కల్ని" తీసేటప్పుడు పాడేపాటలు ‘కలుపుపాటలు’ అంటారు.

గేయాలు భావాలు:-

స్త్రీలు నసి (నారు) పీకి కట్టలు కడుతుండగా పురుషులు నదును చేసిన కయ్యిలో వరుసగా మునాలకు 2 వేస్తుంటారు. తర్వాత ఎవరెవరి మునాల్లో వారు వెనక్కి వెనక్కి నాట్లువేస్తారు. ప్రొద్దునుంచి విరామం లేకుండా నడుములువంచి నసికట్టల్ని విప్పుకొంటూ నాట్లువేస్తారు. చాలా కష్టించి పనిచేస్తారు. ఈ కష్టంలోని అలుపును మరవటానికి పాడేపాటల్ని 'నాట్లపాటలు' అంటారు. వీటిలో ఎక్కువగా రామాయణానికి సంబంధించినవి ఉన్నాయి. ఇంకా గ్రామదేవతలకు, గ్రామాధికారుల చరిత్రలకు, కొన్ని భారతభాగవతాలకు సంబంధించిన పాటలుకూడా ఉన్నాయి. నాట్లు వేసేవాళ్ళలో బాగాపాడటం స్త్రీ వచ్చిన పాటపాడితే మిగిలిన వాళ్ళలో యిద్దరు వంతపలుకుతారు. వీటిలో కొన్నిగేయాలు వంతపాడేవి కొన్నింటిలో పల్లవిమాత్రం. జావడి 3 పలికేవి ఉన్నాయి. నాటువేసేటపుడు బురదలో కాళ్ళుమార్చుకొంటున్నపుడు వచ్చేశబ్దం. చేతుల్లోని గాజుల సవ్వడి నడుములు నొప్పిపట్టినపుడు పైకిలేవటం లేస్తూ మోచేతితో ముంగురులు పైకి సర్దుకొంటున్నపుడు వచ్చేశబ్దాలుమాత్రమే ఈ పాటలకు తాళలయ.

యవ్వనంలోవుండే పడుచులు చకచకా నాటు వేసుకొంటూ వెనక్కి వెనక్కి పోతున్నప్పుడు కాళ్ళు మార్చుకోవటంలో ఒకలయాత్మకమైన శబ్దం వినిపిస్తుంది. వీరికి కొద్దిసేపు విరామం లభిస్తుంది. అదికూడా భోజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



నం చేసేంత సమయంమాత్రమే. వెంటనే రైతుభార్య 'కేక' వినిపించిన వెంటనే అందరూ వెళ్ళి తమతమ మునాళ్ళి పట్టుకొంటారు. వీరికి పురుషులు సహాయంగా వుంటారు. వారినిచూచి స్త్రీలు గేయాలుపాడడానికి సిగ్గుపడతారు. వీరిగొంతు కనీసం రెండు మూడు ఫర్లాంగులు వ్యాపిస్తుంది దారివెంట పోయేవారు కూలీల సౌందర్యాన్ని చూస్తూ వాళ్ళపాటల్ని వింటూ ఆనందపడుతూ వుంటాడు. ఎందుకంటే నాట్లువేసేస్త్రీ ఒక స్నిగ్ధశృంగార మూర్తి. మోకాలివరకు చీరను ఎగజెక్కి, గోసిపోసుకొని, పైటకొంగును బిర్రుగా కట్టుచెరుగులో చెక్కడంతో కన్పించే అంగాంగ సౌందర్యాన్ని చూసిన పురుషుడు చూపుమరల్చుకోలేడు. ఇంకా వారంతా ఒకేవరుసలో ఆకాశంలో కొంగల బారుల్లా కనిపిస్తారు. కొంగల బారులన్నీ ఒకేరంగులో కనిపిస్తాయి. తెల్లగా పాలిపోయి చూడముచ్చటగా వుండవు. నాట్లువేసే స్త్రీలు ఒక్కొక్కరు ఒక్కొక్క రకంచీర కట్టడంతో రకరకాల రంగులు వారిశరీరపు సొంపుతో కలిసి నేత్రపర్వం చేస్తాయి. ప్రొద్దుమునిగిమునగక ముందే అందరూ గబగబ ఇండ్లకొస్తారు. వారికి ఎగిరిన బురద అంటుకొని వుంటుంది. కావి ఇంటిదగ్గర అత్తమామలు అరుస్తారనీ పిల్లలుఏడస్తారనీ ఆలాగే వస్తారు, ముఖంపాలిపోయి వారిశరీరాలు కనిపించటం చూస్తున్న గ్రామంలోని పురుషులుకొద్దిమంది సిగ్గుపడాలని పరోక్షంగా అర్థంకావాలనే చేస్తున్నారా అనిపిస్తుంది. ఇదంతా సమకాలీన ఆర్థికవ్యవస్థకి మానవుడి లోని శృంగారభావ ప్రాధాన్యాన్ని దృష్టిలో వుంచుకొని చూడాల్సిన విషయం.

నాటువేసిన నెలరెన్నెళ్ళుజరిగాక వాటిలో పెరిగిన కలుపుమొక్కల్ని ఏరటానికి మరలా కూలీలవసరం. నాటుమాదిరిగానే మునాలు పట్టుకొని మరలా అవేగేయాలుపాడతారు. ఇవన్నీ నాటువేసేటప్పుడు, కలుపు తీసేటప్పుడు ఒకేమాదిరిగానే పాడుతారు. కానీఇక్కడ చూడముచ్చటగా పచ్చని పైరులో బారులుగా వుంటూ కలుపును బురదలో పూడ్చటం, 'ఊదర'ను తీసి బయటపారవేయటం చాలా రమ్యంగా కనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


నాటు వేసేటప్పుడు కూలీలెలావుంటారో అలాగే కలుపుతీసేటప్పుడు వుంటారు. రెండుచోట్లా పురుషులు తక్కువే. నాట్లపాటలు, కలుపుపాటలన్నీ స్థలపురాణానికి, స్థానిక చరిత్రలకి, గ్రామదేవతలకు, ఇంకా కొన్ని పుణ్యక్షేత్రాలకు సంబంధించినవి.

## పూర్వపరిశోధన:-

కలుపుపాటల్ని దొణప్పగారు విపులంగా చర్చించారు. (జానపద కళాసంపద, పుట 107) ఆర్వీయస్ సుందరం (తెనుగు, కన్నడ జానపద గేయాలు పుట 44) వీటి విషయాన్ని ప్రస్తావించారు. యెల్దండ రఘుమా రెడ్డి (పల్లెపదాలలో ప్రజాజీవనం: పుట 146) చేని కలుపులుఅనే శీర్షికలో తెలియజేశారు.

జానపద గేయ సాహిత్యానికి అత్యంత సేవచేసిన ఆచార్య రామ రాజుగారు గ్రంథవిస్తరభీతితో (తెలుగు జానపద గేయ సాహిత్యం పుట 511) వీటిని ప్రస్తావించలేదు.

గోపు లింగారెడ్డి (తెలంగాణా శ్రామిక గేయాలు పుట 59-70) నాట్ల పాటలు, కలుపుపాటలు ఎలాపాడుతారో చిత్రంద్వారా మనముందుంచారు.

చిగిచర్ల కృష్ణారెడ్డి (ధర్మవరం తాలూకా జానపద గేయాలు, పుట 39-50) భారత రామాయణ సంబంధమున్న నాట్లపాటలు, గ్రామాల, గ్రామాధికారుల పేర్లుతెలిపే కలుపు పాటల్ని చర్చించారు.

1. లాలి వుయ్యాల లాలి శ్రీహరేనవత్నంబే లాలి
పుత్రపావసనము వేలె దశరాజు (4) పుత్రులు అప్పసూలాలు
పది రెండు నెల్లుమోసె కౌసల్య పసుపు కాల్వలు నాటెను
సుకముతో ముగ్గురిని కౌసల్యసుతులు నల్గురి కల్గిరి
అడున్ని దశరాజు అరాజు వస్త్రదానము లిచ్చెను
నూరుపుట్ల శనిగెలు నారాజు పాలుల్లపోసెను
వచ్చిన ముత్తైదులకు నారాజు వావనాలు యిప్పించెను
తప్పకా ముత్తైదులకు నారాజు తాంబూల మిప్పించెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వచ్చిన ముత్తైదులు కొందరు నిద్రలోకి సాగిరి
కొందరు ముత్తైదులు ఎంత సంబరమాయిరో
ముత్యాల రాగిరేకు రాములకు ముద్దుమొగమునకు రుద్దా
పగడాల రాగిరేకు రాములకు పైయుల్ల తరియించిరి
వజ్రాల రాగిరేకు రాములకు వొల్లాల్ల తరియించిరి
జిట్టిబొట్టులు (5) పెట్టిరి రాములకు దీవనాలె యిచ్చిరి
కన్నుసోగులు దిద్దిరి రాములకు కలియమోచ్చాలిచ్చిరి
కునాసి కుసికుడమ్మ యీబిడ్డ జనకుని నల్లుడమ్మ
సీరామచంద్రుడమ్మ యీబిడ్డ సీతకే పురుసుడమ్మ

2. దండమో సీరామదండమో జయరామ దండమని దండమని
దండమన్నోరికి గండాలు (6) గాయువయ్యా రామా
యీగండములు గడచి గండేరుదాటితే కట్టిత్తు కనికీడు
మునికీల్లువాపులు మెడిమలు సన్నాలు మగకాడుపుట్టించి
మగముదుడుకెంచి ఈడకోరిన కోర్కె
అడకోరితే నరులు మెచ్చుకుడె దేవరా రామా
నాగలోకాన వుండే నాగకన్యకు ఆడమెచ్చర దేవరా రామా
ఎమిెరుగని సీతను ఎల్లనంపితేను లోకులు ఎమన్నారు రామా
నామాటకు నీవు నదులిత్తివి ఎట్లుంటివి లచ్చుణా రామా
ఆమాటువంటూనె గడగడవనికినాడు కిందటేమొనగడు రామా
ప్పూనిన్నాకిళ్ళులు మూసినట్లుండగా సీతగనముకెల్లను
యన్నడుకానోడు మరది వస్తాడని కిలకిలనవ్వుతాది రామా
యతిసెప్పనొత్తాడో కతసెప్పనొత్తాడొ కిలకిల నవ్వుతాడు రామా
కతసెప్పరాలేదు యతిసేప్పరాలేదు దండమమ్మ
వదినగారు మాయన్న సెలవాయె నీవంత నీకావె
వాపు మాకు సాలసమ్మరము అప్పజాది జైలక్క సూడ రామా
చిట్టుడు బియ్యమొండి సద్దిగట్టి అడవులకు పయనమై రామా
ముందరా లచ్చునుడు యనక సీతమ్మ అడవులకు పయనమయిరి రామా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మూలగొందికాడ ముగ్గురత్తగారు ఓమాట తెల్పుతాను రామా
యన్నడురాని కోల్లి వస్తుందని కిలకిల నవ్వుతారు రామా
యతిసొప్పనొత్తుందో కతసొప్పనొత్తుందో కిలకిలనవ్వుతారు రామా
కతసెప్పరాలేదు యతిసెప్పరాలేదు దండమమ్మ అత్తగారు
నీకొడుకు సెలవాయె నాపంతమారాడు అడవులకుపయనమత్తగారు
నీవుకొడుకు బలబద్రా, బలబద్రాశేఖరుని అరునెల్లుజరిపిన
ఇప్పుడాడినమాట ఎన్నేండ్లకైనను ఎన్నిదినములకైనను
యీమాట మనసున మింగిరామా కైవరోచిన్నత్త కైకమ్మ
సుమిత్ర నడిపెత్త, కౌసల్య పెద్దత్త ముగ్గురత్తగారికి దండమమ్మ
ముందర లచ్చనుడు యనక సీతమ్మ అడవులకు పయనమయిరి
కీకోకునేటి వనములు నాటికి కొప్పిరి వనములు దాటిరి రామా
కల్కి వనములు దాటిరి నిమ్మవనములు దాటిరి పీడవనములు
దాటిరి చీమలుదూరని చిట్టడవులు దాటిరి కాకులు అమ్సలింక
కాకులు దూరని కారడవులు దాటిరి ఏకునో కూయకుఓరనారామ
నడిసి నడిసి కాల్లుబొబ్బలేపాయి నడువలేను లచ్చనా
వూపినచేతులు వాపులెక్కినవి వూపలేను లచ్చనా
చూచినయినాల్కు రక్తాలు చిగినాయి చూడలేను లచ్చనా
ఎంతదూరమైన యంతసామ్రాజ్యము సమసూదిమయన లచ్చనా
అగ్గంటిలచ్చనికి కోపమువచ్చి సూర్యబానము తొడిగెను
సూర్యబానము తొడిగి సిరుసుధరించితే కిరిటిపై ని[illegible]
యీబానము ఒక్కటి దారిదప్పినాని ఇప్పుడీ [illegible]
చంద్రబానము తొడిగెను చంద్రబానము తొ[illegible]లు
గన్నించితే కడియలకెనించె రామా
ఈబానముఒక్కటిదారితప్పినాది ఇప్పుడుల[illegible]
తొడిగెనా రామా నాగుబానముతొడిగి నడుమ[illegible]
నడుముడాపు అయినిలిచెనా రామా
వకటిచూస్తేనమ్మ రెండుచూస్తేనమ్మ మూడుచుస్తేనమ్మ
ముప్పలేకమ్మ నీకు నిన్నుచంపకనీవయోద్యబెంతి
నీవెంటనే నొచ్చితే మీరమ్మలకు జెట్టిత్తువిరామముకాకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కాంచిని భూమిలో కస్తూరిసేదున్ని కన్నుగుడ్లు రక్తాలు
డావులకు నించుకొని వానగొడ్డిన్ని వెల్పుమూల గొడ్లన్నివిని
అన్నమూకిగో వచ్చెనోరామా
నీకుచూచి రమ్మంటే చలకేసి వత్తినిరామా
దులముబోము తేరినా లచ్చునారామా

3. అన్నలచ్చున రారా నా చిన్నితమ్ముడా లచ్చుమన్న రారా
నిసికిపొరుమల్లిరో చెమట చల్లార్చిరారా
చిక్కంటి (7) తీరునాకు లచ్చున చిక్కగా దిద్దిరారా
జాజికాయ వత్తరామలచ్చున వీలైఅటకాచినాడు
వాడవాడల తిరుగెనె లచ్చున కనకవాడలు తిరిగెచ్చెనో
చిక్కంటి తీరునాకు లచ్చున చక్కగా దిద్దినాడు
జాజికాయ వత్తులాతె లచ్చున పల్లాడలేచినాడు
వుక్కుతే బీగాలుగావూది కొండలేసినాడు
కంచులే బీగాలుగా వురుమల్లె కదలకుండ లేసినాది
కాగలేబాగు తలుపులు వురుమల్లె కాకొండలేసినాది
సందుగొందులు తిరుగుచు తెజ్జంపు తేటెంపు మీరెవరయ్యా
అద్దంపు రాత్రివేళ వురుమల్లె నీపాలి దేవున్నినేనె
కమ్మకన్న కొడుకు వురిమల్లె నీపాలి దేవున్నినేనె
కిలకిలనవ్వుకొంటూ వూరుమల్లి అంతగెడితె తీసినాది
పాయనేలచిచ్చుమన్న నట్టిలోనడి మంచమెక్కినాడు
నిమ్మకారము నీర్ముమట్టిగా వూరుచుల్లిబోవాన కంధినాది
మాయక్క సీతమ్మయుండగా నాకేమి భయములేదు రామా

4. పుండరీకాచ్చయ్యా వానదండిగా కురిపించావయ్యా
పుండరీశెనయునో బోమండలంబున నిండువైరులు
నిండిపోతగాచూచి కాపులుగుండలదరెను కన్నెట్టంబగు
బిడ్డలిపారితిగా మాయఎంతోచెడ్డకాలము ప్రాప్తమాయె
అన్నమన్నమని రామరామఅని కిన్నులై కన్నీరు కాల్చుసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తెత్తుపొయ్యికాటికి బాగాతెరువచూపి శ్రీనివాస
బామరతినతిస్వల్ప కారపెగా బామద్దెతక్కువాయె
కథఘనడిపె విటిత్తైకును ఇతువుగా అన్నంబు అయ్యో
కుక్కలపల్లి శ్రీనివాస మమ్మురచ్చించు శ్రీ వెంకటేశా
గక్కున సతిమోగుని కిప్పుడు సిల్యాసిన్నముదే

5. మట్టిపక్కలు రెండు మాయపక్కలు రెండు
మల్లెలా సిరిబొమ్మలు నరసిమ్మ మల్లెల్లిసిరిబొమ్మలు
ఆబండిచేసిన్న ఆవంతకీరునికి ఏమేమి బవ్వానము (8)
నరసమ్మ ఏమేమి బవ్వానము
ఆబండిచేసిన్న ఆవంతకీరునికి బంగారుకోడి పీట (9)
నరసమ్మ బంగారు కోడిపీట
చిప్పలతో గందము చిలికెన్నికస్తూరి ఆబండికి కందెన 10
నరసమ్మ ఆబండికి కందెన
కదిరప్పపేరటిలి కనకముసిలెద్దులు అవిరెండు మొదటేద్దులు
నరసమ్మ అవిరెండు మొదటెద్దులు
యెండిదెసెలకోల(11) పగిడెద్దె పగ్గాలు(12)ఎక్కానేమగరాయుడు
నరసమ్మ ఇగ్గానెనగలెద్దులు
ఇసకనేల బండిరిగె ఇరుసుమురుసులాయె ఇకచూడుబండిపరుగు.
నరసమ్మ ఇకచూడు బండిదౌడు
ముత్యాలమ్మ చెర్లోన ముగ్గురూముత్తైదులు మునిగితానము
చేతురు చిన్నమ్మ వంగితానము చేతురు
చిన్నమన్నగారు ఏడుగురన్నగారు ఏడుమడకలు (13) గట్టి
పట్టిదవనలత్తిరి చిన్నమ్మ పచ్చిదవనం పండెను

అల్లివారింటెనక చిక్కుడూచెట్టు
అందెంది మేసెనా నందిదేవుడు
ఎద్దునుగల్ల ఇల్లాల ఎద్దును కట్టెయ్యి
మాయెద్దు కలయెద్దు గాటాన నిలవాడు
నీయెద్దును కట్టేసె తలుగు (14) పేరేమి
నీయెద్దును కట్టేసె గూటాము (15) పేరేమి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యండిదే గూటంబు పగిడిదే పలుపు
అల్లదిగో నా యెద్దు పలుపు పేరదిగో
నీ యెద్దు మేసేటిమేత పేరేమి
సన్నది వన్నంబు సిరిసెనగపప్పు
కమ్మంగకాసెన్ని కరియావుల నెయ్యి
అల్లదిగో నాయెద్దు మేపుపేరదుగో

7 నందిలోన బుగ్గపుట్టి నాలుగు సముద్రాలుపారె
నూనివెకుండాలవంటి నురుగులు యెగిసెర గంగ
తెనివెకుండా లవంటి తెప్పల పెట్టెరగంగ
సాగల్లిగుంటి మిందికి సేతులుసాపెర గంగ
గాలిగోపుమెక్కి సూసె పెన్నవిలేసుడు
ముంటిమడుగు పోతురాయి మునిగిమునిగి పారెనన్న
కెవిటిపల్లి గొండ్లూరు చెప్పలాకె పాయగంగ
పుల్లికలు పుప్పలపాడు పూపులాకె పాయెనన్న
తాడిపత్రి గోప్రాలు తాకలాకె పాయెనన్న (16

8. పన్నెండు తంబాలు పడసాలిలోన-కిట్నమ్మ సెల్లిలికి పుయ్యాలకట్టి
కిట్నమ్మసెల్లిలికి పుయ్యాలుకట్టి - పూగవే సుబద్ర పూగవేదేవా
పూగవేసుబద్ర పూగవేదేవా - పురుసుడొత్తె లేకుంటెగెరివితనమానీరా
పురుసుడొకతెలేకుంటె గెరివితనమనరా - వత్తానెసుభద్ర పోదాము మనము
వత్తానె సుభద్ర పోదాము మనము-నారోతినాయంటవచ్చినట్లయితే
వరుసడు సీరలు కలవు మానగరిలో - వండనూ వరికూడు కలదు మా నగరిలో
పాములుదూరని పచ్చడవి దాటి - సీమలుదూరని చిట్టడవిదాటి
సీమలుదూరని సిట్టడవిదాటి - కాకులుదూరని కారడవిదాటి
కాకులుదూరని కారడవిదాటి - గుర్రాలుకట్టేసె గూటావులుదాటి
గుర్రాలుకట్టేసె గూటావులుదాటి - తొత్తుల్లు పండేటిపడసాల్లు దాటి
తొత్తుల్లుపండేటి టోరిల్లుదాటి - ఏనుగులు కట్టేసె ఎదురిల్లుదాటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఏనుగులుకట్టేసె ఎదురిల్లుదాట్రి - పనతులుపండేటి పడసార్లుదాట్రి
పనతులుపండేటి పడసాల్లుదాట్రి - పంచనావారక్క నల్లిసేయంగ
పంచనవారక్క సల్లసేయం - నట్టింట్లొ వారత్త నిద్దరంబోగి
నట్టింట్లొవారత్త నిద్దరంబోగి - సెంతనా సెయిజెట్టి తప్పకదెజరాగేది
సెంపనాసెయిబెట్టి తప్పకదెజూగె - వొంటిగావచ్చినా వద్దారమేమి?
వొంటిగావచ్చినా వద్దారమేమి - కాలినడకవచ్చిన్న కారనామేమి?
కాలినడకవచ్చిన్న కారణమేమి - మూగల్లముద్దరుడు కలిగించే
మొదలు
మూగల్లముద్దరుడు కలిగిందెమొదలు - ముందరరాగిరేకు కట్రా
మావారు
మావారికేముంది మరిపేదవారు - పెట్టగలవారింట పెండ్లాడరాద
గంటల్లకాముదె కలిగిందెమొదలు - కాల్లకవాగజ్జెలు కట్రాలావారు
మావారికేముంది మరిపేదవారు - పెట్టగలవారింట పెండ్లాడరాదా
అమాసనాడన్న అట్లుకాల్సి (17) అల్లుడారమ్మని పెట్రామావారు
మావారికేముంది మరిపేడవారు - పెట్టగలవారంట పెండ్లాడరాదా
పున్నమ్మునాడన్న పుల్లగమ్ము (18)చెసి - పున్నుడారమ్మనిపెట్రా
మీవారు
మావారికేముంది మరిపేదవారు - పెట్టగలవారింట పెండ్లాడరాదా
గోడుగోడునా దుక్కొత్తానగురు బయటికొచ్చె
యీదులోవారన్న చెండాడుతుంద-పెట్టిన్ని జూదమ్మపెడకాలదన్ని
వాడేటి బంగరమ్మ అటుపారవేసె - ఏమమ్మ సుబద్ర ఏడికెవాని
ఎంగిలుతీమనా ఏరుండమనా - కసువుసూకమనా
సొమ్ములులేవని వొగిసిరి మావారు
కోడూరిదున్నిన కాలింతోగించె - కొలిసితూమాడమాడల
కోలానపోకొ (19)
కొలిసితూమాడ మాడలుకోలానపోకొ - పూరూరికంసలిని
పూరిపేరిట పిలికె
పూరూరికంసలిని పూరిపేరిటపిలికె-తానూరకంసలిని తనపేరపిలికె
తానూరకంసలిని తనపేరపిలికె - ఆరుమూరంగస్ల అగ్గితెప్పించె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అరుమూర్రంగన్ల అగ్గితెప్పిచ్చె - చేయరాకంసాలి శెల్లిలికి సొమ్ములు
పదివేలకుతీరా పందరపు కమ్మలు-ఐదువేలకుతీరా అస్తకడియాలు
నాలుగువేలకుతీరా నడిమిడావులు-మూడువేలకుతీరా ముత్తెరుపు
నోత్తు
ఇంకేమి కొదువాయె వడుగు సెల్లెలా
నూరేలుకల్లన్న నీతోడబుట్ను నూరరాకిలిలేదు యావాడబోతు
యెండిదే రాకిలి బండిపై పెట్టి యింకేమికొదువాయె నడుగుసెల్లెలా
నూరేలుకల్లన్న నీతోడబుట్ను చేరగచాటలేదు యావాడబోదు
యెండిదే చాకొకటి బండిపైపెట్టి యింకేమి కొదవాయెనడుగుసెల్లెలా
నూరేలుకల్లన్న నీతోడబుట్ను కోతకూ కొడవలిలేదు యావాడబోదు
యెండిదేకోతకొడవలొకటి బండిపైపెట్టి యింకేమి కోదవాయెవడుగు
సెల్లెలా
చిన్నింటి చిన్నోదిన పోయివత్తాననే
సేమానపోయమ్మ ల్యాబాన రావమ్మ
పెద్దింటి పెద్దోదిన పోయివత్తాననే
పోయ్యేదానివి నీవు యట్లాపోతావు
పంచటరుగుల బాగము పెట్టకపొరాదా
ఇంటివాస మొకటి కుంచకపోరాడా
గోడుగోడున దుక్కుస్తా నగురుబయిటికొచ్చె
ఏమమ్మ సుబద్ర ఏడిసేవానె
చిన్నింటి చిన్నోదిన పోయివత్తానంటి
సేమానబోయి లాబాన రమ్మానె
పెద్దింటి పెద్దోదిన పోయివత్తానంటి
పొయ్యేదానివి నీవు ఎట్లాపోతావు
పంచటరుగుల బాగము పెట్టకాపొవమ్మ
ఇంటివాస మొకటి కుంచపొవమ్మ
నేనాడబిడ్డగాన అపుపొయెగాని
మగపిల్లాడయింటె సరిభాగముకాదా
ఏటిగటపుండాయి ఎర్రావులమంద
అవి మాసుబద్ర అరిలమ్మకాదా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కనమాగటుండాయి గొర్లమంద
అదిమాసుబద్ర అదిలమ్మకాదా

9. వోరి లచ్చునా నాచిన్న తమ్ముడా
జూవనంబెతొ సుందరమ్మ
సుమిత్ర తనయు తమ్ముడా లచ్చునా
మివదిన కోసరము వారదిబొందితి
మీవదినబోయి వనముచేరె తమ్ముడ లచ్చునా
చిక్కంటి నామము నొసటతిరిమె
దియ్యనాల వెలుగాయె తమ్ముడా లచ్చునా
జూపాడు భూమిలో పగవారిచేనిలో
పంతమెట్లు చెల్లునయ్య తమ్ముడా లచ్చునా

10 మామామ దశరతుడు రతముతోలేటప్పుడు రామసిలకనై వుంటిని
అక్కడికా రాముడెక్కడున్నాడో కాని ఇక్కన్నె సెరచిక్కితి
ఆరటినీకాయలు వందముగ వున్నంగ అయ్యోద్ధి నిడనాడితి
అక్కడికా రాముడెక్కడున్నాడోకాని ఇక్కన్నె సెరచిక్కితి
ఆకును గంధము అలికినట్లున్నంగ అత్తగారినిడనాడితి
అక్కడికా రాముడెక్కడున్నాడో గాని ఇక్కన్నె సెరసిక్కితి
చాటలతో గంధము చెరిగినట్లున్నంగ శెల్లిలినిడనాడితి
అక్కడి కారాముడెక్కడున్నాడోకాని ఇక్కన్నె శెరచిక్కితి
ఆకులుతోటలు వందముగనున్నంగ అనుమంతునిడనాడితి
అక్కడి కారాముడెక్కడున్నాడోగాని ఇక్కన్నె శెరచిక్కితి

11 నీలిసీరలుగట్టి నీల్లకేపోవంగ
కామంచి వనములో కాముడెదురాయె
రత్నకమ్మడి పరచి రమ్మానిపిలిచె
కుంచిశెరుగులుపట్టి కూచున్నబెట్టి
నోరుతెరసి నోరునిండా బోగాలెపోశె
చెయితెరసి వరహాలెపోశె వొప్పితివా వొప్పలేదా వేలరగన్నె
వొప్పితిమె వోలినేనెరగ వాడలా మాయమ్మ నడిగొత్తనానె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వమ్మరో మాయమ్మ మముగన్నతల్లి
నీలిచీరలుగట్టి నీళ్లకేపోవంగ
రత్నకమ్మడి పరచి రమ్మానిపిలిచె
కుంచి శెరుగులుపట్టి కూచున్నబెట్టి
నోరుతెరసి నోటినిండ వరహాలెపోశె
చెయితెరసి చెయినిండ వరహాలెపోసె
వొప్పితివా ఒప్పలేదా వోలారేగన్నె
వొప్పితిమే వోలినేనెరుక వాడలా మాయమ్మ నడిగొత్తానంటి
ముప్పైరూపాయలు వోలైనసాలు సముద్రుడు మనయింట యల్లుడైసాలు
ఇరవైరూపాయలు వోలైనసాలు వర్జునుడు మనయింట యల్లుడైనసాలు
సెంబుడు రూపాయలు వోలైనసాలు శంకరుడు మనయింట యల్లుడైనసాలు
బండెడు రూపాయలు వోలైనసాలు భీముడు మనయింట యల్లుడైనసాలు

12 నారీ నిసుగూడి నానెల్లుపొద్దాయె నార మొలతాడయ్యేనే
ఓనారీ నార మొలతాడయ్యేనే
పాపిట్టి బామ్మన్ని పంచాంగమడిగితే పొద్దున్నే పయనమానె
ఓనారీ పొద్దున్నే పయనమానే
సీరనేసినవాన్ని సిరుసుకుంగనాని సీరంతగక్కునాయె
ఓనారీ సీరంతగక్కునాయె
రవికపోర్చినవాన్ని రక్తకుంగనాని రొవికంత గక్కునాయె
ఓనారీ రవికంతగక్కునాయె
బండినేసినవాన్ని బలముకుంగనాని బండెంతగక్కునాయె
ఓనారీ బండెంతగక్కునాయె
కమ్మలనేసినవాన్ని మకటమెరుగనాని కమలెంతగక్కునాయె
ఓనారీ కమ్మలెంతగక్కునాయె
మీసేనుమేరనా మాసేనుమేరనా సీరూపురాసిపాయె
ఓనారీ నీరూపురాసిపాయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కొన్నేడు ముందర కన్నేడు యనకాల నేనెట్లురాసిపోదు
ఓసామిగా నేనెట్లు రాసిపోదు
సంకలోపిల్లోనికి సలిజరమురానాని యీడన్నతుమ్మలేదే
ఓసామిగా యీడన్నతుమ్మలేదే
కాపురముకాకున్న కాలికమలానాని జోలెల్లనిమిలితేలె
ఓసామిగా జోలెల్లనీమితేలె
నేపొయ్యి ఆరుపోరు ఆయితేను పొద్దన్న పయనమయితే
వొల్లేటివక్కాకుదల్లేకి యగజల్లి దయితప్పి నేపోదునా
ఓసామిగా దయితప్పినే పోదునా

13 ముంగారి వర్షంబు దరినిపై వంగింది
సామపెద్దుల కోడి చెలియంపుగుంటక
ఆమరిన్ని పసికోడి అవిరొండ గొర్రుకట్టి 20
రెడ్డినిరొడ్డిసాని సేనిబాటలు బట్రి
నట్టిసడిసేనులో గొర్త్రిన నిలిపేది
ముత్తెంపురెడ్డిసాని వడిగట్టి (21)
గొరితినిమీద వోసేతిని వెసేటియాలలో
సీరామసల్లంగ సేనుపండితె
రగురామ మాసేను సల్లంగపండితే
పచ్చుల పవురేవుల యిటుచేరనిచ్చేము
దాసల జంగముల దానమిచ్చేము
అన్నగోవులపుగో ఇటు చేరనిచ్చేము
ఆవార్నసరికాన అయిన మాదరదొడ్డి
నాలుగుమూల్లానే సేనునేయిత్తిరి
ఆటినుంటిరొడ్డీ నగిరిబాటలెపట్టె
నగరిబాటలుబట్టి నగరికేవచ్చిరి
మున్నాళ్ళ కొకదినము పాతారు పాడిబింది
యేడునాల్లకుదినము బొమ్మెత్తుపైరాయే
మూనెల్లకొకదినము వెన్ను మూరెడుగలదు
వెన్నుమూరెడుకలదు గంటతొగుడు కలదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వినవినవెలచ్మివివరా మెరుగనిదాన
గనుముయెరుగనిదాన గనతారొడ్డిసాని
మనపక్క సేనియోనల్లంగ పండింది
మనపక్క సేనిలో బాలున్ని కాయిలంపవలెను
తవయొక్క కొడుకూను యింటపెట్టుకొని
పగిడికాయుల పడిసిలి సేతపట్టుకొనీ
చేనిబాటలుపట్టె చేనిలోకివచ్చె
నట్టినడిచేనులో మంచెయిన వేసెను
మంచెమీదమంచె యేడు మంచెలేసేను
మంచెమీద బాలున్ని కాయలుంచినాడు
పడవి బొబ్బలకల్లె మంచెకికొట్టె
వుత్తరేనికల్ల మంచెకే కట్టెను
యినుయినుబాలుడ వినవోరిబాలుడ
పచ్చుల పపురేవుల యిటసేరనిచ్చేవు
దాసర జంగంబులకె దానంబులిచ్చేవు
ఆవుగోగుల నింగాదరిచేర నిచ్చేవు
యావార్నపలికేను అయినమాదవరెడ్డి
వాట్నుంచి వారొడ్డి యింటిబాటలుపట్టె
యింటిబాటలుపట్టి యింటికేవచ్చి
అప్వేవిలేసుడు దాసప్పవయినాడు
దాసప్పవయినాడు దావంటిబోతాడు
యినుయిను బాలుడా వినవోయిబాలుడా
తిరుపతినుంచి శ్రీరంగంపోతాను
అప్వేలంనుంచి పెన్నేవలంబోతాను
యీదోవయిడి సెంగనేం మల్లెన పోతాను
దానమివ్వారురా దర్మంబెవ్వరుబెట్రు
మంచెట్ల దిగివత్తు దానంబెట్టిత్తు
మనిసున్నమారడు దాసప్ప పెరిగాను
దాసప్పబుజాలకు ఎక్కెబాలుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



యెక్కన్నిబాలున్ని దరినిపైదించాను
నట్టినడి సేనులో మూడుయెన్నులు పీకె
మూడుయెన్నులుపీకి దానంబుయిచ్చె
వకసెంకు ప్రాదితేను యెయ్యిసెంకులు నాదేను
వకజాకెటి కొడితేను యెయ్యిజాకెట్లునాదేను
మెల్లంగ గోవింద సిన్నంగ దాసప్ప
రెడ్డిసెవలందు బన్నాది
యినయినవెలచ్చి యివరమెరగనిదాన
మనసేనుదగ్గర దాసాన దాసంగం
దావనాదాసంగం ధండిగా జరిగింది
వాటనుంచి రెడ్డిసాని సేనిబాటలుపట్టె
సేనిబాటలుబట్టి సేనిలోకివచ్చె
నట్టినడి సేనులో మూడుయెన్నులుసూపె
యిచుయినుబాలుడా వినరోరిబాలుడా
దావనాదాసంగం దండిగాజరిగింది
దాసారులేరు జంగంబులేరు
వాటనుండివారొడ్డి నగరిబాటలుపట్టె
నగరుబాటలుపట్టి నగిరీకొచ్చె
మూడుసేర్ల బియ్యంబానంబు (23) వడ్డించేను
బొట్టుపోగుదారం దుత్తాకు (24) కట్టించె
జానపుదుత్తానె నెత్తి నెయుత్తాను
గెజ్జిల్లకొడవాలి సంకాన దాచాను
వాట్నుంచి వారొడ్డి సేనిబాటలుపట్టె
సేనిబాటలుపట్టి సేనికాటికివచ్చె
నట్టినడి సేనిలో మూడుబొమ్మలు పెట్టె (24)
బొమ్మలకు పూజలుసేసానె వారొడ్డి
మంచి (25) మిందనున్న బాలున్నిదించేను
వారొడ్డిబాలున్ని వంగిమొక్కమానేను
'పొలిమేర' దేవరను మనముసేయవల్ల

Forwarded Free of Cost And
With the Compliments of The
Department of Education,
Government of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అంటానే వాబాలుడు వంగిమొక్కేను
గెజ్జల్లకొడవాలి గల్లన్నయెత్తాడు
గల్లానయెత్తేను దగ్గన్ననరికాడు
ఆటనుంచిరెడ్డి నగరీబాటలుపట్టె
నగిరిబాటలుపట్టె నగరికొచ్చెరీ
దేవతలు అందారు సేనిలోయుండారు
యమకాలు తునకాలు వడిగట్టియేరిరి
వడిగట్టియేరిరి బాలున్నిచేసిరి
బాలున్నిచేసిరి అబిమంతరించిరి
అబిమంతరించిరి అవిసులేపొసిరి
యప్పటాలాబాలున్ని మంచిమిండిడిసిరి
దేవతలు వందరూ మాయమైపోయిరి

14 మాయలకాడు బీరన్న మరియిగిత్తి పరుడమ్మ
మాయ నిక మేసెనే జంగమేసిక మేసెనే
ఈదుఈదుతిరిగెనే నడియీదుకొచ్చెనే
వమ్మరోసంగమ్మ బిచ్చామ్మ పెట్టమ్మ
సాటకొమ్మన బారెడు ముత్యాలుపోసిందో
అప్పరోజంగాము బిచ్చాము పట్టయ్యా
బిచ్చాముసెనొల్లి అన్న మేపెట్టమ్మ
సాటకు బియ్యం వాయమరపోసిందో
వాయికితగ్గట్టు పోటమరపీసిందో
ఏరిన్ని సన్నబియ్యము ఏడుబియ్యపుగింజలు
ఏడుబియ్యపుగింజలు ఏరిపక్కనపెట్టె
కంచుకుండలు కడిగిందోకలదురుసు పోసిందో
ఏరిన్ని సన్నబియ్యము ఏసిట్లోకేసిందొ
మేడల్లితెడ్డేసి మెతుకంది సూసిందో
గాజల్లిసిబ్బేసి (26) జల్లున్నవంచిందో
అప్పరోజంగాము బోంచేతురావయ్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బాలకూరలేదమ్మ బోంచేయను సంగమ్మ
వందెలతో మోగలతోనందునా గజ్జెలతో
వాడుతాపోయినాడు సన్నాని సీలయ్యా
రావయ్యా సీలయ్యా అయ్యగారు పిలిచేరు
వచ్చేటిసీలయ్యను తలవుత్తరించిందో
కాల్లుతలకాయలు తీసిందో కడగాను వండిందో
సన్నగ తరిగిందో కమ్మంగ పండిందో
అప్పరో జంగము బోంచేతురావయ్యా
కాల్లు తలకాయలు లేవమ్మ బోంచేయను సంగమ్మ
కాల్లు తలకాయలు తెచ్చిందో రోట్లోన 25 దంచిందో
కసబిసదంచింది కారం బీరం పెట్టిందో
కారం భీరం పెట్టిందో కమ్మంగ వండిందో
అప్పరో జంగమూ బోంచేతురావయ్యా
జమ్మివిత్ర 28 లేదమ్మ బోంచేను సంగమ్మ
తడిగోక పడిగంట్లు దండెక్క పొద్దులతో
దండొక్క పొద్దులతో జమ్మిరుచ్చము కాటికొచ్చె
జమ్మిరుచ్చమయితేను పరవచ్చినము తిరిగిందో
పరవచ్చిన తిరిగిందో దరినిపై నిలబడిందో
దరినిపై నిలసిందో దోసిలే వొగ్గిందో
దోసిట్లోకి అయితేను జమ్మివిత్రు వచ్చింది
అప్పరోజంగమూ బోంచేతురావయ్యా
బాలపొత్తులేదమ్మ బోంచేను సంగమ్మ
నాకున్నబాలున్ని నీకొండి పెడితేని
అపుడు పిలిచిన పిలుపు యిపుడు పిలుచు సంగమ్మ
అందెలతో గజ్జెలతో రావయ్యసీలయ్యా
ఆడుతావచ్చాను సిన్నానిసీలయ్యా
మెచ్చితినో సంగమ్మ నీబగతి మెచ్చితినే
పొందితే వాల్లను వైకుంటము జేరెనో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## జ్ఞాపికలు:-

1. వడ్లు ఒకరోజు నీటిలో నానబెట్టి, వేపాకు, వరిగెడ్డిలో ఆవడ్లు పోసి పైన బరువుఎత్తుతారు. ఐదురోజులు వాటిపై ఉదయం సాయంత్రం నీరు పోస్తారు. మొలక వస్తుంది వీటిని సదును చేసిన స్థలంలో చల్లుతారు. ఇదినెల జరిగితే 'నసి' పెరుగుతుంది.

2. కుడిచేయి అందేంత వీలున్నస్థలం. అంటే స్త్రీవంగి వరికట్టల్నివిప్పి అపైరును కుడిచేత్తో కుడి ఎడమలవైపు ఎంతవరకు వీలుంటుందో ఆస్థలాన్ని 'మునం' అంటారు.

3. ఒకరు పాడిన పాటన్ని ఇద్దరు లేక ముగ్గురు పాడటం

4. దశరథ మహారాజు

5. జిష్టితగలకుండ చిన్నపిల్లలకు నల్లటి బొట్టుపెట్టటం

6 గండములు (ఆపదలు)

7. చిక్కుపడిన స్త్రీ వెంట్రుకల్ని చెక్కతో తయారుచేసిన చిక్కంటితో విడతీసుకొంటారు.

8. బహుమానము (బహుమతి

9 రథంబండి (చెక్కబండి) కి వాడేసాధనం దొనిమొద్దు పైభాగంలో అమర్చుతారు ఒక్కొక్కబండికి రెండుకోడిపీటలుంటాయి

10 ఇరుసుకు చక్రానికి మధ్యలో కందెనవేస్తారు. బండిబిరబిర పోవ డానికి ఉపయోగపడుతుంది: నల్లగా వుంటుంది.

11 ఎద్దుల్ని తోలటానికుపయోగించేది

12 ఎద్దుల్ని పట్టుకోవటానికుపయోగపడేవి. కలబందనారతో తయారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



13 భూమినిదున్నేటానికుపయోగపడే సాధనం

14 ఎద్దుమెడకు కట్టివేసేతాడు. భూమిలో గుంజను దిగ్గొట్టి తాడును కడతారు. ఎద్దుఎక్కడాపోకుండా మెడకు కట్టివేస్తారు.

15 రెండుమూరలు పొడవున్న కట్టిని భూమిలో దిగ్గొడతారు. దీనికిఎద్దును కట్టివేస్తారు.

16 పోయెనన్న

17 బియ్యం పిండితో తయారుచేసేవి అట్లు

18 పెసరబేడలు, బియ్యంకలిపి వండితే పులగం అంటారు.

19 కొలిమి-ఇనుపసామాన్లు, బంగారుసామాన్లు కాగబెట్టడానికి కొలిమి అవసరం

20 భూమిలో ఇత్తటానికుపయోగించే పనిముట్టు

21 ఇత్తనాలు ఇత్తటానికనుకూలంగా నడుముకుగుడ్డకట్టుకొని దానిలో ఇత్తనాలు పోసుకొంటారు.

22 బెల్లం, బియ్యం కలిపివండితే బానంబువ్వ అంటారు.

23 మట్టితోచేసిన కొత్త చిన్నకడవ

24 మూడుమట్టి పిడచలు బొమ్మెప్పాలు పెట్టటం

2 చేన్లలో గువ్వల్ని తోలటానికి మధ్యలో ఎత్తుగావేసే పందిరి 'మంచి' అంటారు

26 ఎదురుదబ్బలతో గుండ్రాకారంగా అల్లుతారు. దీన్ని అన్నంవంచే టప్పుడు వుపయోగిస్తారు. అలా సిబ్బితో వంచితే కుండలోని అన్నం ఒకమెతుకుకూడ కిందపడదు.

27 రోలురాతితో చిన్నగుంతను తయారుచేస్తారు లేదా నేలపై తయారు చేస్తారు

28 జమ్మిఆకుతో విస్తరాకు కూరటం చాలాకష్టం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## పొలిపాటలు

ఉపోద్ఘాతం:- కవిలిగేయాల తర్వాత బూతుమాటలకు, పచ్చి శృంగార భావవాహికలకు ఈసాహిత్యంలో 'పొలిపాటలు" కన్పిస్తాయి 'పొలి' అనేపదం చాలా అర్థాల్లో వాడబడుతోంది. అవి పొలిగాడు-పొలిమేర-పోలిగ్గంప పొలిపదాలు పొలిపాటలు వీటివివరాలు చూద్దాం.

పొలిగాడు;- గాలిదేవునిగా చెలామణిలోవున్న గ్రామదేవత పొలిగాడు. కళ్ళంలో (1) ధాన్యాన్ని శుద్ధిచేసేటప్పుడు గాలివాటంగా తూర్పార ఎత్తేపుడు 'పొలిగొలి-పొలిగాలిగా' రారాపొలిగా-రారాపొలిగా అనిపిలుస్తారు అలాపిలిసేగాని గాలితోలదని జానపదుల నమ్మకం. కళ్ళంలో జిల్లేడు (2) కొమ్మ నుంచటం, ధాన్యాన్ని రాశిగాపోసి సుడిలో జిల్లేడుకొమ్మ పెట్టటాన్ని కూడ పొలి అంటారు కళ్ళంలోకి చెప్పుల్ని (పాదరక్షలు - మెట్లు) తొడుక్కొని పోరాదు తుమ్ము (4) వచ్చినా వెంటనే 'పొలిగాలి పొలిగా' అనాలి ఇక్కడ వరికట్టల్ని కొడుతూ ఎన్నోపాటలు పాడుతారు. పొలిపదాల్ని ఎక్కువగా పురుషులే పాడతారు. (అందులో వయసుమళ్ళినవారే పాడుతారు)

పొలిమేర:- దీన్నే సరిహద్దు అంటారు. ఒకగ్రామం 'పొలిమేర' ఎంత వరకుందో తెలుపటానికి వాడేపదం. "ఇది మా గ్రామ పొలిమేర" అంటే ఆగ్రామంలోని భూములన్నీ ఇంతవరకు ఉన్నాయనే అర్థంలో వాడతారు. పంటలకాలంలో పొలి మేరలో "కమురు" (5) వేస్తారు. అలాచేస్తే పంట బాగా పండుతుందని జానపదుల నమ్మకం. అక్కడే నల్లనిమేక పోతును బలియిస్తారు. ఇదిపొలిమేరల్లోను వారి వారి స్వంతభూముల్లోను చేస్తారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పశువులు - కళ్ళం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పొలిగంప:- గ్రామాల్లో ఒకప్పుడు ప్రతిఏటా 'ద్యావర" (జాతర-దేవర) జరిగేది. గ్రామదేవతలకు (ముఖ్యంగా పెద్దమ్మ-గంగమ్మ) దేవరపోతును (దున్నపోతు)బలిఇచ్చేవారు. ఈపోతుకు సంబంధించినకథ ఈప్రాంతంలో ఇలా ప్రచారంలో వుంది. ఇప్పటికి ప్రతిఏడాది తెలుగు సంవత్సరాది పర్వదినం మరుసటిరోజు గ్రామదేవతకు "పోతు"ను బలిఇస్తారు,

హరిజనకులంలొ ఒకరు ఒకప్పుడు పురాణాలు, శాస్త్రాలు చదువుకొని బ్రాహ్మణుడనని చెప్పుకొని బ్రాహ్మణస్త్రీని పెండ్లిచేసుకొన్నాడు. సంతానం కలిగింది. సంసారం సాగుతోంది. ఉగాదిపండుగొచ్చింది. పండుగలో ఓలిగలు చేశారు. భార్య అందరికీ వడ్డించింది. భర్త పిల్లలు తింటున్నారు. భర్త వాటిని చూసితింటూ ఎనుబోతు నాలుకల్లాగ వున్నాయికదా! అన్నాడు. అమాటలవల్ల ఆతనికులం బయటపడింది. భార్య కోపంతో భర్తను ఎనుబోతువుగాను. పిల్లల్ని మేకలు గొర్రెలు, కోళ్ళలాగా అయిపొమ్మని శాపమిచ్చింది. ఎనుపోతు కోపంతో ఆమెను చంపటానికి వెళ్లింది అమె పరుగెత్తుతూ పుట్టలోదాక్కొంది. ఎనుపోతు పుట్టను తలతో "కెలికి" (కెలికి) కాలితో దువ్వగా ఆమెకోపంతో నీతలను నరికించి, నీకుడికాలును మోకాలివరకు ఇరగొట్టించి నోట్లోపెట్టించి నీరక్తాన్ని నానుదుట తిలకంగా దిద్దుకొనేంతవరకు నిదురపోనంది. అలాఎనుపోతును ఈనాటికిజానపదులు గ్రామంలో బండాను తలపైవేసి "దేవరపోతు" అనిపేరుపెట్టి వదలుతారు అది అన్నిపొలాల్లోను తిరిగి మేసినా ఎవరు ఏమిఅనకూడదు. అలా తిని బలుస్తుంది గ్రామదేవతలకు అశాపం ప్రకారం నరుకుతున్నారు ఆ తర్వాత వరంకూడ ఆడుగుతున్నారు. తెగినమెడ ముక్కులు ఎగిరేస్తుంది అలాచేస్తే గ్రామంలో వర్షాలు బాగావచ్చి పంటలు బాగాపండగలవని మనుషులు, పశువులకు ఏలాంటిరోగాలు రావని జానపదుల విశ్వాసం. ఈ దేవరచేసే సమయంలో బలిజంతువు పొట్టలోని కసురు (6) ను రక్తాన్ని కలిపి గంపలోపెట్టుకొని గ్రామంచుట్టు బలిపిల్లలుకోస్తూ (చిన్న మెకపోతులు) చల్లుతారు. దీన్ని 'పొలిగంప" అంటారు. ఇది గ్రామానికి శాంతి లాగా భావిస్తారు. పోతును నరుకుతున్న సమయంలో ఇతర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గ్రామస్తులు రాకూడదు. దూరంగావుంచి గ్రామతలారి ఎట్టికావలుంటారు అప్పటికీ ఇతరగ్రామస్తులు ఎవరైనా కాలిబొటనవ్రేలి సహాయంతో రక్తాన్ని తీసుకొని వారిగ్రామ పొలిమేరల్లోకి పరుగెత్తితే 'పొలి' అంతా ఆగామానికే చెందుతుంది. అలాంటి సమయములో తెలుసుకొని అతన్ని వాని గ్రామపొలిమేరలోకి పోకముందే పట్టుకొని తెచ్చి అదేవతకు బలి ఇస్తారు. దీనికోసం దేవర అయిపోయేంతవరకు ఇతరగ్రామస్తుల వారిమీద కన్నేసి వుంటారు.

<u>పొలిపదాలు</u>;- దేవరచేసే సమయంలో మేలుకొలుపు పాటలు పాడేది ఆసాదులు. వీరు ఇప్పటికీ వున్నారు. (చూ. సామాజిక సంస్కృతి-ఆ ఆసాదివాండ్ల నృత్యం) వీరు పెద్దమ్మస్వామి కథ మొదలైనవి చెప్తారు. పోతును నరికిన తర్వాత 'పెద్దమ్మస్వామి' వీరికి ప్రత్యక్షమై వారిపాటలు వినాలనే కుతూహలంతో ఒరే మీరు నాశరీరంలోని అవయవాలన్నింటిని గూర్చి వర్ణిస్తూ పాడుడూ అడండి అనికోరిందట స్త్రీ అవయవాలన్నింటిని పచ్చిగావర్ణిస్తూ వారుపాడే పాటలే 'పొలిపదాలు'గా వ్యవహారంలోకి వచ్చాయి, అవివ్వారి దగ్గరే వినటం సహజం. ఈప్రాంతంలో ఎక్కువగా వున్నారు.

ఈవిధంగా 'పొలి' అనేపదాన్ని సందర్భాన్ని బట్టి అర్థంచెప్పకోవాలి ఇంకా కొన్నిచోట్ల 'గ్రామం'లో అగ్నిప్రమాదం జరిగి ఇండ్లన్నీ కాలిపోతే 'అవూరు పొలిపోయింది" అని అంటారు.

<u>పొలిపాటలు</u>;- కళ్ళంలో వరికట్టలు కొట్టే సమయంలో పాడ్దేయాల్ని 'పొలిపాటలంటారు, ఎక్కువగా పురుషులే పాడుతారు. స్త్రీలు వరికట్టల్ని మోస్తూవుంటారు. ఈపాటలన్నీ వారిజీవితానికి, శృంగార భావాలకి స్త్రీ పురుష సంభోగ' దృశ్యాలకి, మామకోడళ్ళ రంకుతనానికి సంబంధించినవి

'పొలి" అంటే లాభమని ఇంకోఅర్థం వడ్లను రాశిపోసి వానిచుట్టు' ఒకరు తలకు టువాలును 'పేటా' చుట్టుకొని క్రిందిభాగంలో నాలుగు వ్రేళ్ళను వడ్లలోవుంచి గెరిగీస్తూ 'పొలిగొలి పోలిగా" పొలిగొలిపొలిగా" అనుకొంటూ తిరుగుతాడు. అలా తిరిగిన తర్వాత అమ్మగాళ్ళకు ఇస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


మిగిలిన వడ్లను రైతుఇంటికి చేర్చుకొంటాడు ఇలా ధాన్యాన్ని శుద్ధిపరిచే దేవునిగా కళ్ళంలో వేడుకొంటున్నారు.

గేయాలు – భావాలు :- గేయాలన్నీ శృంగారసాభావవాహికలు. స్త్రీ పురుష సంభోగ విషయాల్ని కళ్ళకుకట్టినట్లు గేయాల్లో భావానుగుణంగా పాడతారు. స్త్రీ పురుషుల చక్కని ఉపమానాలతో వర్ణిస్తారు. గేయాల్లో ఎక్కువగా "చందమామ" అనే ఊతపదం కన్పిస్తుంది. మంగళంపాటలో మాత్రం 'ఉయ్యాలో' అనే ఊతపదం వుంది. ఈ ఊతపదాలు గేయంలోని భావాలకు ఊపునిస్తాయి. శృంగార ప్రధానమైన ఈపాటల్లో లోకాని కంతా 'మామ' 'చందమామ' ప్రసక్తి రావడం భావానుగుణంగాను, సమంజసముగానూ అన్పిస్తుంది. పెద్దమ్మస్వామిపై పాడే ఆసాదివాండ్ల పొలిపదాలు పచ్చిశృంగారంతో కూడుకొన్నవి. స్త్రీ అవయవాల్ని రకరకాల ఉపమానాలతో పోల్చి వర్ణించారు ఆదేవత వీరి పొలిపదాల్ని విని మైమైరచి తూలితూలి ఆడిందట. ఈవిషయం వారేచెప్తారు.

తాళలయలు:– ఈగేయాలకు వరికట్టలు కొట్టేటపుడు పుట్టే "దబదబ" శబ్దాలే తాళ్ళయలు. ఆసాడివాండ్ల పొలిపదాలకు జవికెన్ల(జమిడిక) కాళ్ళగజ్జెల నాదాలతో వినసొంపుగానూ నృత్యంతో కూడుకొని చూడ ముచ్చటగాను ఉంటాయి.

పూర్వపరిశోధన:- పొలిపదం జనసాహిత్యంలో అక్షరరూపం దాల్చిన మొదటి గ్రంథం నేదునూరి గంగాధరంగారి 'సెలయేరు' బిరుదురాజు రామరాజుగారు "తెలుగుజానపదగేయ సాహిత్యం" (పుట-511-512) లో పొలి 'పదాన్నిగూర్చి చర్చించారు. ఆర్వీయస్ సుందరం "తెలుగు కన్నడ జానపదగేయాలు" (పుట-45-46) అనే గ్రంథంలో గేయాన్ని వివరిస్తూ వాటివిస్తరణ తెలిపారు. యస్. గంగప్ప "తెలుగుదేశపు జానపదగీతాలు (పుట-24) అనేగ్రంధంలో పొలిపాటల్నిగూర్చి స్పృశించారు. యెల్దండ రఘుమారెడ్డి 'పల్లెపదాలలో ప్రజాజీవనం" (పుట-153-162) లో కళ్ళం విషయంలో 'పొలి" గుణవాచక శబ్దమైన "పొలి" నామవాచకశబ్దం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పాలిగాడు"గా మారిందని తెలిపారు. ఇంకా అదర్వణ వేదంలో "పాలి" ప్రస్తావన ఎలావుందో, "హంశవింశతి"లో కళ్ళం పాలివిషయం చెప్పేస్తూ 'పరాశరస్మృతి అచారకరెడ"లోని శ్లోకాన్ని ఉదహరించి కొన్నిగేయాల్ని చూపించారు. గోపులింగారెడ్డి 'తెలంగాణాగ్రామిక గేయాలు (పుట-93-94 లో తెలంగాణా ప్రాంతంలో పాలిపాటలు అంతగా ప్రచారంలో లేనట్లు తెలియజేశారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా ప్రాంతంలో 'పొలి' వాడుకలోవున్న విధానాన్ని చిగిచర్ల కృష్ణారెడ్డి 'ధర్మవరం తాలూకా జానపదగేయాలు' (పుట-32 57)అనే గ్రంథంలో ఉదాహరణ పూర్వకంగా వివరించారు.

## గేయాలు

1 మిద్దిమింద మిరపచెట్టు సందమామ
వానలేక వాడిపాయె సందమామ
మామగారి బిడ్డలంతా సందమామ
మొగుల్లేక గొడ్డుబర్రి (7) సందమామ

2 చాట పరక (8) తీసుకోని సందమామ
చేయను పోయర మాదిగసాని సందమామ
నిండకూగు పోస్తే చందమామ
మల్లిపాయర మాదిగది సందమామ

3 పండగ పబ్బమువచ్చిన సందమామ
చాకలిది మాయింటికొచ్చె సందమామ
ఉడుములు (9) గుండ్రాల్లు పెట్టేను సందమామ
మనగాటికి కట్టేసి సందమామ

4 గౌటుకు చెట్టుక్రింద గొల్లది సందమామ
గొల్లదానిది బెల్లమురా సందమామ
తీయంగపెట్టంగ తీపురా సందమామ
తీసినకందు దుక్కముర సందమామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



5 గంగిరేనిమానికింద సందమామ
వంగిపుల్లతేరతాంటె సందమామ
పంగలేకి పింగేసి సందమామ
గదురుకుంటె గడ్డకేసె సందమామ

6 ముంతమూగటి (11) తీసుకోని సందమామ
మంచం ఎక్కర బెట్టెన్న సందమామ
మంచంనులక పుటుక్కుమంటె సందమామ
నాదినాకర బెట్టెన్న సందమామ

7 అత్త అల్లుడు సంతకుపోతే సందమామ
ఓమత్తనాకు లేసింది సందమామ
పందిరి నిండా చుట్టాలొస్తే సందమామ
పగుతే లేసిందంటాడు సందమామ

8 వంకలోన మామయ్యాది సందమామ
ఓటురంకులు కొడుతుంది సందమామ
ఓటుతిమ్మక్కది సందమామ
ఓటుపలుకులు పలుకుతుంది సందమామ

9 అసందు యాసందు సందమామ
వీరసందులోన సందమామ
మెరిసెనే దానిది సందమామ
అలసందుపూవులా సందమామ

10 యాక్కట్నుంచి వచ్చినాడు సందమామ
పింజిరోల్లపిల్లవాడు సందమామ
యాయమ్మపున్నెముందా సందమామ
పిడితక్కువ మూరడుంది సందమామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



11 యేట్లోయంకన్నది సందమామ
పోటురంకెలు కొట్టుతుంది సందమామ
దిబ్బమీద సుబ్బమ్మది సందమామ
తైడితక్కు లాడుతుంది సందమామ

12 ఒంటికొమ్మ వాలుకొమ్మ సందమామ
దానియింటిముందర పాడియెనుము సందమామ
పాలు పెరుగు తాగవాల సందమామ
అట్లదాన్ని పొందవాల సందమామ

13 బాయిదిబంగారు బొమ్మ సందమామ
బంగపోయిన సూపదేమి సందమామ!
పుల్లపుల్లజొన్నలోన సందమామ
పుంటికూరకు (12) సూపిచ్చె సందమామ

14 అచ్చమైన నల్లరేగడి సందమామ
సెనిగాలు పండదోయి సందమామ
సెనగీల బండకింద సందమామ
సెంద్రుని తలంబ్రాలు సందమామ

15 ఎద్దునమ్మితె ఏమితీరు సందమామ
ఎన మునమ్మితె ఏమితీరు సందమామ
గుర్రితోక పందినమ్మితె సందమామ
గుత్తిలంజల పొందుతీరు సందమామ

16 పూరిపూరిగొంచిగాడు సందమామ
వాతుమీదరాసినాడె సందమామ
యాపూరిగొంచిగాడు సందమామ
దానిమీదరాసినాడె సందమామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



17 రైతు మంచివాడు సాయిబు
దండుపయినం కలగానే
గోడదూకి పోలుదుడుగుచేత్తే
గోదుపు రొట్టెలు కలిగెనె

18 కొత్తకుంటలో కోడిబుడమకాయ
కొల్లినాది గీరేవా
మామిడిపండాల మసమసలాడుతాది
మామా నాది నాకేవా

19 యంకటమ్మ మిండగాడవో సంగడన్న తిందు రారా
కాని కాని కాపుదాన కంకులీలె పోతివేమె
అదికాపురాల కరుముకాలు దానికానిగిట్ట పిలుసుకోర
వానికిని దానిగిడితే ఏమిఏమిసిగినాలు
వొటికుంటో వొనరుడ పలికె వొంటిబొమ్మరెదురాయె
యక్కడ యాదేశమన్న యెపుడొచ్చినావు
వత్తానంటే వత్తానను నువురాలేదంటే రాలేదసూ

20 దేవుడను కొండకెక్కితప్పుడు గొడ్డులంజ నాగోడుజూడు
యిరకటాన వొజగడమెందు
నీకాడతలిగె అంబుదెబ్బ బూములాను చుట్టరిక్కలబ్బె
నాగిచెట్టి నీక్కల్లమందు నాకునాగలాల వంటిదేనాది
తూరపాన వొసుకక్కపుట్టి తురకలంజ లేవదీయ
మనమద్దములో చూచుకోర మసమిద్దరము ఒక్కజోడు
యీడుజోడు బాగకుదిరె యాయింటికట్లా వత్తావుండ
యేమివంకనే చిన్నదాన సామెదరపునదాన నల్లదనము
దానంచనొగడు పంచనొగడు దానిపక్కలోన పదిమంది

21 రాములొచ్చె యాలలాయె - రామబానము యెల్లిరాదె
కొత్తగానే పెండ్లయినపాప - మీ యత్తగారి జాబులొచ్చె
వారినేత్తగాడు పూర్లోలేడు - వానికంటె రాముడెమేలు
సెనిగిసొప్పులు సానబెట్టె - సిగంపగల్లో వారిపాప
నీగుంపు లాడదిగినాయి - గుంపులవిగో వంపులవిగో గట్లమీద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



22 సందకాడ సలిపెట్టె మామా
నాసన్నులన్నా పిసకరాదా
నాకు యీడుజోడు బాగకుదిరె
మాయింటికట్ల వత్తావుండు

23 యక్కటికి యాదేశమన్న
యిక్కటికి వచ్చినావు
సైగసన్న లేనిదాన
సందకాడ తోలిపాడె

24 అక్కడజూడు బావతట్టు
ఒక్క మీసమన్న లేదు
దూడపిల్ల నేత్తగాడు
............దేమిచేతు

25 సందకాడ రావద్దు
సందడీ మా కొంపలోన
పాయిదరువులు (13) వెయ్యేతపుడు
నాకు పాలువన్నెము యిసములాయె

26 కోటకూలె పేటకూలె
కోటలోన గజనిమ్మకూలే
చుక్కబొట్టు తీసుకోర
నేనొక్కదాన్ని నీల్లకొత్తు
నీయక్కరాలు గడుపుకోర

27 గుజిగాడు గుజిగాడు పుయ్యాలో
నీతావు తలమాడ ,,
తూరపాన దేశాన ,,
తుమ్మకొమ్మలమీద ,,
పడమాట దేశాన ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పనస పెట్టలమీద వుయ్యాలో
దచ్చినాన దేశాన "
దనము పెట్టెలమీద "
వుత్తర దేశాన "
వులిసికొమ్మలమీద "
గుజిగాడు సెలరేగి "
తుమ్మకొమ్మలమీది కెగబారె "
గుజిగాడు సెలరేగి "
వడ్లరాసులమీది కెగబారె "

## జ్ఞాపికలు :

1 నేలను బాగానూకి పేడతో అలకటం వాటిపై కొత్తగాకోసిన వరి కట్టల్ని వేయటం ఆ స్థలాన్ని 'కళ్ళం' అంటారు.
2 జిల్లేడుచెట్టు పాలతోకూడుకొని వుంటుంది. ఎరువుకు వుపయోగం
3 రాలకొట్టిన వడ్లు ఒకచోట ఎత్తుగా కుప్పగా పోయటం.
4 పడిశం పట్టినపుడు 'హచ్చి' అని తుమ్మటం.
5 పచ్చనిపైరులో కొమ్ముపీచును, పందిలద్దిని కాల్చితే 'కమురు' అంటారు.
6 బలిజంతువు తినిన అహారం కోసిన తర్వాత అరిగి అరగని స్థితిలో వుండేది 'కసురు'
7 సంతానం లేకుంటే గొడ్డురాలు అంటారు. పెళ్లికాని స్త్రీలకు వరుడు లభించకున్న గొడ్డుపడటం అనే అర్థంలో వాడతారు.
8 'చాట' ధాన్యాన్ని చెరగటానికి, ఇంటిలో కసువు నూకటానికి 'పరక' ఉపయోగిస్తారు
9 సద్దపిండి జొన్నపిండితో తయారుచేస్తారు.
10 ఎద్దులుకట్టి లేసేస్థలం మేతమేయటానికివీలుగా బండలుపాతుతారు
11 కుండపై మూసిపెట్టేది 'మూగటి' మట్టితో చేస్తారు.
12 పప్పులోకి వేస్తారు 'ఆకుకూర'
13 పచ్చని సంసారంలో కొట్లాటలు పెట్టటం, ఆలుమగల మధ్యలో రగడ పెట్టటం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



# ఇసర్రాయి పాటలు

<u>ఉపోద్ఘాతం</u>:- జానపద జీవితానికి ఇది మొదలనీ, అది తుదనీలేదు. నిత్యజీవితం అంతే పురుషుడు విరామంగావున్నా, స్త్రీకి మాత్రం విరామం దొరకదు. తిండకి కావాల్సిన బత్యాన్ని రోజూచూచుకోవాలి. అందులో ముద్ద [సంగటి] (1) చేయడానికి పిండి అవసరం. జిల్లాలో ఎక్కువగా 'రాగిముద్ద' తింటారు. అక్కడక్కడ జొన్నసంగటి, కొర్రన్నం తింటున్నారు. ఇటీవల వరిఅన్నం తినటం ఫ్యాషన్ అయిపోయింది. కానీ ఊహకు రాగిముద్దలోకి చింతపండు ఊరిబిండి (చెట్ని)ని జతచేసి తింటే అరుచి స్వర్గానికి బెత్తడుంటుంది. జానపదుల వంటను రుచిచూస్తే తెల్సుకోగలం. ఇంకా రాగిముద్దకు చింతాకుపొడిని పల్లెంలో అద్దుకొని అరచేత్తో పాములాగారుద్ది చేసుకొని తింటారు.

ఇలా ముద్దను తయారుచేయాలంటే రాగిపిండి కావాలి. వీటికోసం పగలంతా కష్టించి ఇల్లుచెరుకోగానే రాగుల్ని ఇసర్రాయిలో పోస్తూ చేతుల్తో తిప్పాలి. అప్పుడు వారి అలసటకు మరువటానికి ఆరాయిని గౌరమ్మగా ఆరాధిస్తూ ఆరాయిపైన అనేకపాటల్ని పాడుతారు. వాటినే 'ఇసర్రాయి పాట' అంటారు. గుండ్రాకారంగా ఒకదానిమీద ఒకటిపుంచి, ఒకదాన్ని భూమిపై పాతటం లేదా రెండింటిని గోడకుఆనించి ఉంచటం చేస్తున్నారు. అరుగులమీద రాయికింద గోనెసంచినో, పాతచీరెనో పరచుకొని ఇద్దరు లేక ముగ్గురు ఇసరుతారు. ఒకకాలు మడచుకొని ఇంకోకాలును చాపుకొని కూర్చుంటారు.

<u>గేయాలు - భావాలు</u>:- ఇసరాళ్లు రెండురకాలు. ఒకటి పిండి ఇసరటానికి రెండవది బేడలు ఇసరేది. పిండిరాయి ఇసరటానికి ఇద్దరు, ముగ్గురుండాలి బేళ్ళరాయిని ఒకరే ఇసురుతారు. ఈ రెండు రకాలరాళ్ళు పైభాగాన మధ్యభాగంలో ఎత్తుగా కొంచెంరాయినిమలచి వుంటారు. దానిలో రెండు లేక మూడు రంధ్రాలున్నట్లు చేస్తారు. తర్వాత అదేరాయి పైభాగాన ఒక ప్రక్క అంచుభాగంలో గుంజను (మూరెడుజంపు కట్టె) దిగ్గొట్టటానికి వీలుగా రాతిలో సగంరంధ్రం తొల్చుస్తారు. అరంధ్రంలో గుంజనుదిగ్గొట్టి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సి ఓబుళమ్మ, సి. ఈశ్వరమ్మ, జి లక్ష్మినరసమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తిప్పటానికి వీలుగా వుండేటట్లు అమరుస్తారు. క్రిందిభాగంలో వుండే రాయి మధ్య ఒక 'యినుపముక్క' సుమారు బెత్తెడుపొడవున్నది గట్టిగా దిగగొడతారు. రెండురాళ్ళకు చిన్న చిన్న గుంతలు మొలచబడివుంటాయి ఏడాదికొకసారి రాళ్ళను మొలిపిస్తారు. రాళ్ళుమొలిచేవాళ్ళు గ్రామాల్లో 'యిసర్రాయిమొలపేలమ్మో' అంటూ కేకవేస్తూ పోతూవుంటారు. ఇసర్రాయిని మొలుస్తూకూడ రాగాలాపనతోకూడిన గేయాలున్నాయి. లభ్యంకాలేదు. ఈగేయాలకుతాళం అతనిచేతులో కొద్దిగాబరువైన ఇనుపముక్క కొనభాగంలో అంచు ఇసర్రాయిపై రెండుచేతులతో కొడుతూవుంటాడు. అప్పుడు ఆశబ్దాని కనుగుణంగా అతనినోటి వెంబడి గేయాలు ధారావాహికంగా బయటికొస్తాయి. వీరికి బేరం సరిపోకపోతే ఏమమ్మా ఒకసారేకదా గింజలిచ్చేది. నేను మొలచినరాయి ఏడాదివరకు వుంటుందికదా! అంటూ గొనుక్కొంటూపోతారు. అలామొలిపిస్తే పిండినున్నగా పడుతుంది. విసిరే సమయంలో ఒకరిదగ్గర గంపవుంటుంది, గంపలోని రాగుల్ని ఇసర్రాయి కుండే ఏటవాలు కవ్వాల్లోకి పొయటానికి చిన్నపావుగాని, లోటా (గ్లాసు) గానీ ఉపయోగిస్తారు. లేకుంటే 'చేత్తో' పోస్తారు. గుంజను ఒకచేత్తో ముగ్గురు పట్టుకొని విసరుతువుంటారు. కుడిచేత్తోగుంజను పట్టుకొని ఇసిరేటప్పుడు తలను ఎడమప్రక్కగా ఎడమచేత్తో గుంజనుపట్టుకొని ఇసరేటప్పుడు తలను కుడిప్రక్కగా వాల్చుతూ వుంటారు. కాళ్ళు నొప్పులు పట్టినపుడు కుడికాలు మడమకొని, ఎడమకాలు చాపుకోవటం తర్వాత ఎడమకాలు మడుచుకొని కుడికాలును చాపుకోటం ఉంటుంది. కుడిచేత్తో గింజల్ని 'రాతి'లో పోస్తున్నపుడు ఎడమచేతుల్తో రాయిని నిదానంగా త్రిప్పుతారు. తర్వాత రెండుసార్లు రాయితిరిగిన తర్వాత కుడిచేతికి మార్చకొని పిండిని పూర్తిగా బిరబిరా త్రిప్పుతారు. నిదానంగా ఇసిరేసమయంలో గేయంలోని ఒక చరణం పూర్తిగాపాడి, కుడీచేత్తో మార్చుకొన్నప్పుడు ముక్తాయింపు వేస్తారు. ప్రతిసారి గింజలు రాతిలోపోస్తున్నపుడు ఒక చరణం పూర్తిచేస్తారు. రెండవ చరణం పాడేటప్పుడు ముందుగా మొదటి చరణం మరలాపాడి వెంటనే ఇంకోచరణం అందుకొంటారు. అదేచరణంలోని మొదటిసగం రెండుసార్లుపాడి మలిసగం ఒకసారిపాడి ముక్తాయింపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వేస్తారు. ఇలా అన్నిచరణాల్ని పాడుతారు. గేయాలు ఐదారు పాదాలు మొదలు ఇరవైపాదాలవరకుంటాయి. ఇసరడం అయిపోయేలోగా పది పదహైదు గేయాల్ని పాడుతారు.

ఇసర్రాయిని వర్ణించేపాటలు కొన్ని ఈరాయిని 'గౌరమ్మ' గాను ఆరాయికి వుండే రంధ్రాల్ని మూడుకన్నులు గాను జానపదులు చిత్రీకరించారు. ఆపాటల్లోనే గౌరమ్మను ఎవరెవరు ఇసిరేది నివేదిస్తారు. ఇసరటావికి ఏరకం గింజలు తెచ్చారో తెలిపేగేయాలు వున్నాయి. ఆడ బిడ్డలు ఇంటికోడండ్లను ఎగతాలు చేస్తూ వారిని ఇండ్లలుకుదామని పిలవటం గేయాల్లో కన్పిస్తోంది. కొన్నిగేయాలు రామాయణానికి సంబంధించినవి కూడ వున్నాయి. ఇసర్రాతిపాటలు ఎక్కువగా కరుణరసాత్మకాలు.

**తాళలయలు:–** గేయం పాడుతుండగా రాతిని ఇసరేటపుడువచ్చే 'గర్‌గర్' మనేశబ్దం గింజలు రాతిలో మెదిగేశబ్దం. గంపలోనుంచి రాతిలోకి గింజలు పోసేటప్పుడు స్త్రీల హతుల్లోని గాజుల సవ్వడి రాతికున్నగుంజ ఊడిపోతే దాన్నిదిగ్గొట్టె శబ్దాలుమాత్రమే ఈగేయాలకు తాళలయలు గేయంచుట్టు వుండే వాతావరణమింతమాత్రమే.

**పూర్వపరిశోధన:-** ఈగేయాలపై ప్రత్యేకంగా పరిశోధన ఇంక జరుగలేదు మొదటి పరిశోధన గ్రంథమైన తెలుగుజానపదగేయ సాహిత్యం (పుట-500-501)లో రామరాజుగారు స్వగ్రామంలో కురుమపడుచుపాడిన గేయాన్ని మాత్రమే తెలియజేస్తూ నిరాకృత భర్తృక దుఃఖాన్ని ఆమె మనోభావాల్ని తెల్పుననీ ఇదిసంవాదరూపంలోనున్నదని గేయంలోని ఇతివృత్తాన్ని తెలియజేస్తూ ధూర్తుడగు కుమారుడు ఉంపుడుకత్తెయింట శయనించి ప్రొద్దున్న తనయింటికివచ్చి తల్లినిట్లడగుచున్నాడు అని చెబుతూ ఈగేయాలు జానపదుల స్వచ్ఛమానసముల నుండి వచ్చిన గేయములెంత హృదయ విదారకాలు ఎంత సహజ సుందరాలు అని భావించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తెలుగుదేశపు జానపదగీతాలు (పుట-10-12) అనే పుస్తకంలో యస్. గంగప్ప 'విసరాయిపదాలు' అనేశీర్షికలో అనంతపురంలో'రాగురాయి' అంటారని తెలిపారు. వారుజానపదగేయ కవయిత్రులు వుంటారని ఈగేయాలద్వారా తెలుస్తుందనికూడ భావించారు. వారు తెలియజేసిన ఇతి వృత్తాలాధారంగా ఈ ప్రాంతంలోనే నాకు అనేక గేయాలుదొరికాయి. (పుట-11)లో 'రాగులిసరలేను రాయెత్తలేనూ రాజ్యంబులేలేటి రా జు బిడ్డాను అనే వారిగేయాని కనుగుణంగా' ఇక్కడ రాగులిసరాలేనూ- రాయత్తాలేను రాగల్లసీమాకు నన్నిచ్చినారు అనివుంది.'

జానపద కళాసంపద (పుట-167-186) అనే గ్రంథంలో తూమాటి దొణప్ప విసురాతి పాటల్ని విస్తృతంగాతెలిపారు స్త్రీ సంబంధించిశాఖను తెలుపుతూ సాగరసీమలో. రాయలసీమలో ఏవిధంగా ఇసరాయిని కొలుస్తున్నారో, గేయం ఎలాపాడుతున్నారో తెలిపారు. వీరిగేయాలకు ఇక్కడ దొరికిన గేయాలకు ఎక్కువ పోలికలుకూడా ఉన్నాయి.

తెలుగు కన్నడ జానపదగేయాలు (పుట-51-52) అనే గ్రంథంలో ఆర్వీయస్. సుందరం కన్నడంలో ఇసరాయిని తిరగలి' అంటారనిచెప్తూ రెండు భాషల్లోని ఇసరాయి పాటల్ని చర్చించారు. ఈగేయాలు ద్విపద చ్ఛాయలో నడుస్తాయని పది పదిహేను పాదాలుంటాయనీ. ఎలా ఇసురుతారో శృతిలోనేగాక తాళంతో సంబంధం లేదని తాళపుబగుతుఉండదని తెలిపారు.

తెలంగాణాగ్రామీకగేయాలు అనేగ్రంథంలో (పుట-101-110)గోపు లింగారెడ్డి ఏడుగేయాల్ని చూపిస్తూ తెలంగాణాప్రాంతంలోవున్న ఇసరాయి రూపాన్ని చిత్రంద్వారా చూపించాను. దగ్గరపోలికలు ఈప్రాంతంలోకూడ ఉన్నాయి.

'ధర్మవరం తాలూకా జానపదగేయాలు (పుట-77-84) అనే గ్రంథంలో చిగిచర్ల క్రిష్టారెడ్డి ఇసరాయి రూపాన్ని గేయంపాడేవిధానాన్ని ఏడుగేయాల వివరణ చూపించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఈగేయాలపై వ్యాసాలు

1 విసురాతి పాటలు తూమాటి దొణప్ప (స్రవంతి సెప్టెంబరు 1958)

2 జానపద సాహిత్యసంపద విసరాతిపాటలు ఎస్. గంగప్ప భారతి— డిశంబర్ (1970)

## పాటలు

1 మూడుకన్నులరాయి ముత్యాలరాయి
ముగ్గురూ ముత్తయిదులు నిన్నుయిసిరేరు
ముత్తియాలు (2) తెచ్చినాము లెయ్యిగౌరమ్మ
ముత్తియాలు కాదమ్మ మొక్కజొన్నలు
రత్నాలుతెచ్చినాము లెయ్యిగౌరమ్మ
రత్నాలు కావమ్మ రాగిపిసుకుల్లు
లేవమ్మ గౌరమ్మ లేవమ్మ

2 రాగుల్లు యిసరేటి ఓరామచిలకా
మొగముచిన్నపోయె మొగుడెందుపాయె
నాగలోకముపాయె నాయుడై నిలిచె
దేవలోకముపాయె దేవుడై నిలిచె
దేవుడంపిన జావు చూసెనీలమ్మ
జావుచూసెనీలమ్మ దుక్కపోతుంది
దుక్కమేలానీలమ్మ అన్నలున్నారు.
తలమీద నీడపాయె తల్లిదండ్రులెవరు

3 సూదికంటివి సానరాకండ్లు
అమిసలంటివి రెండు అమ్మకోడండ్లు
అమ్మకోల్లిరావే మావదినా రావె
యిసినాగిరి పడసాలిఇండ్లలకుందాము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కోరిముగ్గురు పోయానూ ఓకోల్లి
మల్లిముగ్గులు పోయాను మామనుమరాలా
కోటిదానముసేయు కొడుకు రాజశేకరరెడ్డి
మల్లిదానముసేయు మనవడా మల్రెడ్డీ
నిమ్మచెట్టుమీద గమ్మగిస్తుంది
తల్లియింటికి మనసు తల్లడిస్తుంది

4 పారుటాకులచీర బంగారురవలు
రాములుపంపిన్ని రత్నాల రవికంపినాడు
వనములో వనమన్న దండంపినాడు
ఇన్నిపంపినా వారెవరన్న
రాములు పురుషుడు లచ్చుమన్న మరిది
భత్రశత్రుగ్నులు సిన్నిమరదూలు
వాలిసుగ్రీవులు వారన్నతమ్మూలు
మీవదినె సీతమ్మ పండుంపమానె
ఏమేమి పండమ్మ ఏవరుసపండు
రూకచేయనిపండు దుద్రాచ్చిపండు
కాసుచేయనిపండు కర్జూరపండు
మాడచేయనిపండు మామిడిపండు
ఆపండు తింటానె కనుపొద్దులాయె
గడపదాటె తలికెలవ్వన్న
లవ్వన్న పుత్నేల లంకచెడనేల
వనమన్న పుత్నేల వనముచెడనేల

5 వేగకనేలేసి వెయిగన్నలేసి
వేగలేసిన పురుసున్ని ఏమంటపిలుతూ
నీలివరుసలైవో విద్రమేల్కొనుమా
పాలవరసలైవో పరమాత్మవైవో
పరమాత్మలైవో జనకునల్లడలైవో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జనకునల్లడవైవో జగమేలుస్వామివైవో
అరితలతూగురితలతూ మాచెరలతూ
మాచెరలతలతూ మాచెరలచెన్నున్నీ
మాచెరలచెన్నున్ని మదితలతలతూ
మాచెరలచెన్నున్ని మదితలతు మామిడికాయలు రెండు
మామిడికాయలురెండు మానిమొదనుండు
మామిడికాయలురెండు మానిమొదనుండు మాయమ్మభ్రమలెల్ల
మాయమ్మ భ్రమలెల్ల మామీదనుండు
మాయమ్మభ్రమలెల్ల మామీదనుండు చింతకాయలురెండు
చింతకాయలు రెండు చిటికొమ్మనుండు
చింతకాయలురెండు చిటికొమ్మనుండు సీరామునీ భ్రమలెల్ల
సీరాముని బ్రమలెల్ల సీతపైనుండు

6 ఈశ్వరుడు దున్నిన - ఈదుక్కలోన
యిపరీతమైపుట్టె - యీపుడమిచెట్టు
యీపుడమిచెట్టుకింద - బ్రహ్మతేలుకుట్టె
బ్రహ్మతేలుకుట్టె - నిమ్మనీరెక్క
యక్కడ తిరిగినా - వైద్యుడేలేడు
వున్నాడు మాయన్న - లంజంటిలోన
లంజీకి లంచంబు - ఏమిత్తురన్న
చీరిత్తు మాడిత్తు - సిరిగందమిత్తు
అదిపొయ్యే దారిలో - చెరకు నాటిత్తు
చెరకుతిని చెయికడగ - చెలిమి తోగిత్తు
చెలిమిలో చెందూర్డు - చెయిబట్టినాడు
విడువిడు చందూర్డ - విడుము తెరుగము
తాలుతాలు చందూర్డ - తగవు లెరుగము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



7 యీవూర్లో నేనుపుట్టి
యీవూర్లో నేను పెరిగి
యీవూరి కమ్మరి నేనెరగ
చెయ్యారె కుమ్మరి సెల్లిలికి కడవ
గజ్జెల్ల కడవ సంకాపట్టని కడవ
గజ్జెల్ల కడవాకు యీబాయినీల్లు
కానవచ్చె పెదకోట్ల పెదబాయినీల్లు
ఆనిల్లు తాగేటి అన్ని ఎద్దుల్లు
పురి పురిమి రంకేసె వూరి పరమాట

8 తుమ్మదీ తుమ్మిదీ గండు తుమ్మిదీ
తుమ్మిదీ సూపంత దూలాలమీద
అన్నయ్య సూపంత లంజీలమీద
లంజికి లంచమంత ఏమిత్తివన్న
సీరిత్తి మాడిత్తి సిరిగందమిత్తి
అదిపొయ్యే దారిలో చెరకు నాటిత్తి
సెరకుతిని సెయికడుగ సెలిమితోగిత్తి
సెలిమిలో చందురుడు సెయిబట్టినాడు
యిడుయిడుమ చెందురుడ యిడుములంపేము
యిడుమూలు నాకాలకూతురు కావాల
కూతురు చిన్నాది కులముదొడ్డాది
సూగాయిబుగల్లు నూటొక్కగజ్జి

9 అక్కల్లు సెల్లెండ్లు - ఒక్కొక్కరికిచ్చి
ఏమిరావన్నయ్యా - యన్నటికిరావు
ఎట్లొత్తు సెల్లెలా - ఏరడ్డమాయె
ఏటికి యంపలి - తీగడ్డమాయె
తీగకు తిరుపతి - కొండడ్డమాయె
కొండకింద రెండు - గోదుంబి చెట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



10 కొండకొండరామ కోదండరామ
కొండలో మాయావు కోడెనీనింది
కొత్తదుత్తలుతేర జునుపాలు పిండ
అన్న పిండినపాలు గిన్నెలకుపోసె
వదినె చేసినసల్ల రేపల్లెవాడ
రేపల్లి రెడ్డికొడుకు సుంకమిమ్మానె
సుంకంబు మేమీము సురటి కోడలము
లంచంబు మేమీము రాజుబిడ్డలము

11 అంచనంచా నరుగులేసి పంచవన్నెల ముగ్గుపోసి
పంచవన్నెల ముగ్గుమీద వనితలిద్దరూ
మేనమామ పంపినాడు పసువన్నెల పసుపుచీర
కుంచపోసి కట్టిరమ్మ కుసుమలిద్దరు
మేనమామ పంపినాడు నాకున్న సన్నమల్లాలు
సదరదీసి ముడువరమ్మ సకియాలిద్దరూ

12 బండమీద పిండికొట్టి - ఓ బాపనయ్యా
కులమెట్ల చెడితివి - కురువ గొల్లలకు
నీతలలో చెండుంది - నాకివ్వరాదా
యిత్తపాదామురాయ - యిరపాచ్చిదంకా
ఇరపాచ్చి ఇకదాటి - ఇకనందికొత్తి
ఇకనన్న యీసామి - నీతలలోచెండు
నీకెట్లా వచ్చునె - నాతలలోచెండు
నీంకటె చక్కనిది - ఇంటి ఇల్లాలు
నమ్మివత్తిని సామి - నావారి నిడిచి
కోరివత్తిని సామి - కొడుకుల నిడిచి

13 ఉక్కుక్కు తంబాలు తుమ్మెదా పూరుపేరేమి తుమ్మెదా
పాలేటి తంబాలు తుమ్మెదా సావిడీపేరేమి తుమ్మెదా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గెద్దిపీటలపైన తుమ్మెదా రెడ్డిపేరేమి తుమ్మెదా
అల్లని అలకము తుమ్మెదా అల్లని పేరేమితుమ్మెదా
కూచోనిదంచేటి తుమ్మెదా కూతురుపేరేమి తుమ్మెదా
కంచుపీటలపైన తుమ్మెదా కరనమూపేరేమి తుమ్మెదా
తలనిండ పువ్వులోడు తుమ్మెదా తలారిపేరేమి తుమ్మెదా
నిండునిమ్మలకింద తుమ్మెదా నీరుగట్టు పేరేమి తుమ్మెదా
సలవబట్లుతికేటి తుమ్మెదా సాకలిపేరేమి తుమ్మెదా
సన్నాయిమేలంబట్టేటి తుమ్మెదా మంగలీపేరేమి తుమ్మెదా
మెడగండమోతు తుమ్మెదా మాదిగపేరేమి తుమ్మెదా

14 గంగమ్మ గౌరమ్మ నీళ్లకుపోగా
గంగకాలనునాటె సిరికలియముల్లు
ముల్లుదీమంగలి ముల్లుతీవయ్యా
ముల్లెట్లతీతునూ మునిమూపునుండే
కాలెట్లసాపదునూ కొన్నివారిలో
రాగిదెగ్గొరుగోలు (3) రాదమ్మముల్లు
పగిడిదేగొరుగోలు పట్టాదేముల్లు
యెండిదేగొరుగోలు యల్లాదేముల్లు
ఒక్కలను తమ్ముడు వాశాలపరుడు
గంగలను తమ్ముడుగాపు పోతన్న (4)
కడిమీసవోడియేస గుడ్డెరగజేసె
తొడగొట్టికేకేసె ముల్లుగుంజేసె

15 యిసరంగ యిసరంగ యెసురుకాగంగ యెసిట్లోపోయంగ గంట్లు (5) కట్టంగ
యెసిట్లా మాబావయెగుర్లాడంగ సంగటనుకారెమె తెడ్డు (6 కురసాయె
పుట్టిల్లుదూరమాయె పోరుబలమాయె నామీదమచ్చికలు మరసిరన్నలు
మరిసేదులేదు సెల్లెలామాడలంపేము తీరింతేసింతాకు తీగలంపేము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బతికుంటె బంగారుబయిరిలంపేము పెనుగొండవజ్జిరాలు వదిన
వడిబాలు
పాగొండ మిరియాలు వన్నతలవాలు యెన్నిలికాయుంగ పిండికొట్టంగ
యెన్నివచ్చినాయి వన్నల్లుబండ్లు ముందరొచ్చేబండి వన్నబసిరెడ్డి
యనకలొచ్చేబండి మరిదినాగిరెడ్డి వన్నయ్యబండికివిమేమిసొమ్ములు
బచ్చినవేకుందవాలు బంగారునగలు యెండివేపురితాల్లువాకుపగ్గాలు
కుచ్చెల్ల సెలకోలి కురిమెల్లతాడు గెలిసిన్ని బసిరెడ్డి గెడిరచ్చతీరె
వోడిన్ని నాగిరెడ్డి వారముసుకేసె

16 సముద్రాన వుతికేటి సాకల్లిపాప పైయేసు వత్తు-దే గడ్డెక్కుపాప
పైకేసువత్తుందె గడ్డెక్కుపాప వాగడ్డానమామ
వాగడ్డానమామ వుతికేవాసాకల్లి
వుతికేవసాకల్లి వుల్లిపూవల్ల మడిసేవాసాకల్లి
మడిసేవసాకల్లి మొగిలిరేకల్ల మడసిన్ని బట్టల్ని
మడిసిన్నిబట్టల్ని మాదొల్లొకట్టి మాదల్లొబట్టన్ని
మాదల్లొబట్టన్ని యేనుగేలకెత్తి పట్టావేసాకల్లి
పట్టావేసాకల్లి పట్నంబోతే
వారోరిట్టన్ని వారికిచ్చిందో పొద్దుపొయ్యె సాకల్లి
పొద్దుపొయ్యెసాకల్లి కూడెత్తుపాయ సావిట్లోవారెడ్డి
సావిట్లోవారెడ్డి సదరు తీరించె
సావిట్లోవారెడ్డి సదురుతీరించె జాజల్లపరుపుమీద జాముండిపాయ
జాజిల్లపరుపుమీద జాముండిపోతే జామూండేమనడు మల్లెల్లపరుపు
మిద
మల్లెల్లపరుపుమీద మాట్లాడిపోతే మరదివీమనడు యేలరాసితివమ్మ
యేలరాసితివమ్మ యూరాతపలము కానరాసితివో
మొగముసొనట

17 ఆకాశాన పొయ్యేటి ఓకోయిలమ్మ వార్తలేలమ్మ
పట్నమ్ముమ్వార్తల్లు ఏమివార్తల్లు నీలిచీరకట్టారు నిలకడైవారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పంచరకన్నారు పయనమయ్యారు వాండ్రకంటె పెద్దోడు
వన్నెచ్చి రాడు వాకిట్లో వారొదిన సల్లిచేత్తుండె
పందిట్లో వాయమ్మ పవ్వలించుండె వండమ్మ వరికూడు
వండమ్మ వరికూడు కట్టమ్మ సద్దియెత్తుకాపాపున్ని యెక్కు గుర్రాన్ని
యేటిగడ్లసీమ యిత్తిందేమొదలు యర్రంచుచీరలు పెట్టింద్రా మివారు
పరితిగడ్డసేను పత్తిత్తిందేమొదలు పట్టంచుసీరలు పెట్టింద్రామీవారు
మూగల్లముద్దయుడు కలిగింది మొదలు ముందరరాగిరేకుకట్రామివారు
కాల్లకుకడియాలు యేసిరామీవారు మావారికేముంది మరిపేదవారు.

18 సూదిలంటివి రెండుసానరాకెండ్లు (7) వమిసలంటివిరెండువమ్మ కోడండ్లు
వమ్మకోల్లిరాయామావదిన రాయాయిసినగిరి పెద్దసాలియిల్లలుక గాయా
కోరిముగ్గులుపోయవే కోల్లివోలమ్మ మల్లిముగ్గులుపోయవేమనవరాలు సావిత్రి
కోటిదానము సేయవే కొడుకాబసిరెడ్డి మల్లిదానము సేయవే మనవడా నాగిరెడ్డి
సిన్నిండ్లువలికించి సిరిమొగ్గపెట్టి సీతమ్మనిన్నెవరు సెరతీసినారు
మయిగలరాముడు మముచేరతీసె సింతకాయలురెండు సిటికొమ్మనుండు
సీరాముని మనసంత సీతపైనుండు మామిడికాయలు రెండు మాని మీదనుండు
మాయమ్మమనసంత మామీదనుండు నల్లకోడిరాయపిల్లలాడీను
తల్లిబయమ్మ రాయమనవలాడీను నిమ్మచెట్టుకింద కమ్మగిస్తుంది
తల్లియింటికి తలాటిస్తుంది

19 యేటింటిపాయ్యేట యెరుకల్లపాని యాయేరుపారీని సెప్పమ్మ గెట్టె
పొద్దెక్కి మద్దితేరు పొరలిపారేను జామెక్కి నరసిమ్ముడు జలక
మాడెను యూటెల్లనరసిమ్ముడు యాటెల్లనయ్యా వుత్తరాదికొండలకు వుడు మేటలెత్తె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దచ్చినాపి కొండలకు డేగాటలెల్ల పరమాటికొండలకు పందాటలెల్లె
తూరుపు కొండలకు దుప్పియాటలెల్లె దుప్పిని పొడిసి నరసిమ్ముడు
దప్పికిలెతీరె
నీల్లంపు వేలగివి నీల్లందువమ్మ మాయింటి మంచినిళ్ళుమందూలు
స్వామి
యేమేమి మందూలు సెప్పావేలగివి యేటికివూరికి యెంపిలేరొకటి
కాలవాకు వూరింది కానగేరొకటి తూరుపూకు వూరుంది తుమ్మ
యేరొకటి
యిన్నిమందులుమాకు వనుకూలమేలేయా

20 ముగ్గూరన్న పేరు యేమేమి పేరు
నీలుగట్టె బసిరెడ్డి నిజము యంకటరెడ్డి
అంచుతప్పి బాల బసిరెడ్డివన్న
ముగ్గురన్నలుకూడి బాయితోగించిరి
బాలింతవచ్చింది బాయినీల్లాకు
బాలింతపేరేమీ బాయిపేరేమీ
బాలింతవోవలమ్మ బాయిగంగమ్మ
సెల్లిలేవచ్చింది సెలిమినిల్లాకు
సెరిగాది మెట్టలది సెల్లిలీ కాంతమ్మ
కూతురు వచ్చింది కుంటనీలాకు
కుందనపు కమ్మలది కూతురావి నారాయణమ్మ

21 యిసుకాలో వాడేటి కుసుమదరిబాల యూటికో సీరంగ మెంత
దూరమో
యూటికి సీరంగమెంతదూరమో మరుసుపై సీరంగ మూపుపయనము
మరుసుపై సీరంగ మూపుపయనము ముందరొచ్చేగొడుగు
ముందరొచ్చేగొడుగు వదియెవ్వారీగొడుగు
ముందరొచ్చేగొడుగు వదియెవ్వారి గొడుగు ముద్దురంగస్వామి
ముత్యాలగొడుగు
ముద్దురంగస్వామి ముత్యాలగొడుగు నడమనొచ్చేగొడుగు
నడుమనొచ్చేగొడుగు వదియెవ్వారిగొడుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సడమనొచ్చెగొడుగు పదియెవ్వారి గొడుగు నాగలింగసామి నామాలగొడుగు
నాగలింగసామి నామాలగొడుగు యనకాలొచ్చెగొడుగు
యనకలొచ్చెగొడుగు యెవ్వారిగొడుగు సిరియంకటేసుని యేడికల గొడుగు
సిరియంకటేసుని యేడికిల గొడుగు సిన్నమ్మని గుల్లయిగో
సిన్నమ్మగుల్లయిగో సిగినాలయిగో నరసిమ్ము గుల్లయిగో
నరసిమ్మని గుల్లయిగో నామాలపెట్లయిగో

22 వట్టిచింతలవనము నీడల్ల కొప్పుగానల చిలకలు
కావరించిన కారుకోట్ల కంపజీవన కాకులు సామి కంపజీవనకాకులు
బచ్చరించిన మానికోతులు అడవిపందులు గుంపులు సామి అడవిపందుల గుంపులు
యింతపొద్దున యాలవత్తి వినతుడాయా కొండకుసామియీకొండకు
శంకునాదము సెవనబడితె శరణలో యిటువత్తినెబామాయిటువత్తినే
కొప్పలోటిసేరు మల్లెలు యింతవాసనలాడివే బామా యింత వాసనలాడివే
అవిగవిగో పూలరాసులు వరటిబోదలసామి వరటిబోదల నడుమ

23 యీయింటి గవరమ్మ యేమికోరింది జాలపోసిన రవిక
జాలపోసిన రవిక జమలుపుల్లిండ్లు
జాలపోసిన రవిక జమటపుల్లిండ్లు పుల్లిండ్లు బిర్రాయె
పుల్లిండ్లు బిర్రాయె యెట్లొదులాయె నట్టింట సిదుగాయె
నన్నింట సిదుగాయె నేనేమిసేతు పుతకారసాకలి
పుతకారసాకలి వుల్లిపూవలా కొండ్రార సాకలి బిడ్డనూ నగరికో
కొండ్రార సాకలి బిడ్డనూ నగరీకో నీబిడ్డనేనెరుగ
నీబిడ్డనేనెరుగ యిల్లునేనెరుగ తుమ్మమాను మాయిల్లు
తుమ్మమాను మాయిల్లు తూగుటుయ్యాల వేపమాను మాయిల్లు
వేసమాను మాయిల్లు ఎదురుపడసాలి
ఎదురుపడసాలి యేతేలి వుంగరాలు
యేతేలి వుంగరాలు బాలుంగరాలు
యేతేలి వుంగరాలు బాలుంగరాలు వంగదూడ ఈరప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



24 కండ్ల కాటికిదంట పండ్ల దాచ్చినిదంట
అది మాయింటికి వచ్చిందో
దానిమింద మాయన్న కన్నేసినాడో
వోద్దొద్దు వోయన్న అది మొగునాలి
అదిమొగునాలి ఎదురిల్లు కట్టుదును
ఎదురిల్లు కట్టుదును పిలుదునుదాన్ని
సాట్నిల్లు కట్టుదును సాకుదునుదాన్ని

25 నరుమూడ నీదండు యాడదిగింది అంచనంచనదిగా
అంచనంచనదిగా కంచిలోరిగా
అంచనంచనదిగా కంచిలోదిగా కంచంత తాడిపతిరి
కంచంత తాడిపతిరి దిగపేద వారల్లుడు పెన్నోవిలేసుడు
పేదవారల్లుడు పెన్నోవిలేసుడు కలిగినోరల్లుడు కదిరి నరసిమ్ముడు
కలిగినోరల్లుడు కదిరి నరసిమ్ముడు కాగిన్ని సేతుల్లు చెల్లిపచ్చల్లు
కాగిన్ని సేతులు చెల్లిపచ్చలు పేరిన్నినీతులు కండచక్కరలు
పేరిన్ని నేతులు కండచక్కరలు చిన్నన్న వారక్క చీరపెట్టెంపు
చిన్నన్నవారక్క చీరపెట్టెంపు నడిపెన్న నీవన్న డావుచేయంపు
నడిపన్ననీవన్న డావుచేయంపు పెద్దన్న నీవొక్క పెయ్యావునీయన్న
చిన్నన్న నీచీర చినిగిపోయానె నడిపెన్న నీడావు నడిమికిరిగిందో
నడిపన్న నీడాపు నడిమికిరిగిందో పెద్దన్న నిపెయ్య దొడ్డియావులు
పెద్దన్న నీపెయ్య దొడ్డియావుల్లు దొడ్డియావులయలవ
దొడ్డియావుల యలవ నువుసెప్పచెల్లెలా కొమ్ముకు కోటేలు
కొమ్ముకు కోటేలుపోసినాను తోకకు తొంబైవేలు రూకలెంచన్న
నీకున్న ఆసాలులేవమ్మ వాడున్ని పెద్దోలు ఏమానినారు
ఆడున్ని పెద్దోల్లు ఏమానినారు ఆడబిడ్డకానంగ అంతటాపాయె
ఆడబిడ్డనుగానంక అంతటాపాయె నీసారితమ్ముళ్ళిత్తెసరిబాగంకాదా
నీసారితమ్మున్నిత్తె సరిబాగంకాదా అన్నాసెల్లాలు మాటలనుకొండ్రి
అన్నాసెల్లాలు మాటలనుకొండ్రి పుట్నిల్లు యెడమాయె
పోరుబలమాయె
పుట్నిల్లు ఎడుమాయె పోరుబలమాయె సంగటనూకాయె
తెడ్డుకురసాయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



26 సెనిగ చేలోవుండే చేడెవ్వారిచేడె
సెనిగలు గాజులు నాసల్లెలీ వోవలమ్మ
కొర్రసేనిలోటి కూతురెవ్వరి కూతురె
కొర్రసేనిలోటి కూతురు పెద్దక్క
కూతురు పెద్దక్క వల్లుడు పెద్దన్న
అరికిచేనులో వుండె వల్లుడెవరమ్మ
అరికిచేనిలో వుండె వల్లుడు నాగన్న
అల్లాడు నాగన్న కూతురు పుల్లమ్మ
కూతూరు వత్తుంది కుంటనీళ్ళాకు
కూతూరూ నీలమ్మ
కూతూరు నీలమ్మ బాలింత గాజులమ్మ
బాలింత గాజులది బాయినిల్ల కొత్తుంది
బావినీళ్ళకొచ్చే బాలింత కుల్లామమ్మ
తమ్ముడు వోవన్న ఆడా బిడ్డాకు
ఆడబిడ్డ గనమ్మ నీల్లకారాగా
అరేల్లు పూరెల్లు అజలదిలోన
మగ్గోడు కులుకనకనమ్మ నీల్లాకేరాము
అచ్చట్లు ముచ్చట్లు ఆజలడిలోన
కొర్రచేనిలో వుండె కొడుకెవ్వరి కొడుకె
కొర్రచేనిలో వుండెది చిన్నన్న ముద్దు తమ్ముడు
యెద్దుల్లగాపెట ముద్దుతమ్ముడు
మాయెద్దుగెలిచినా మాయెద్దు వోడానె
గెలిచానె చిన్నన్న గజపట్న మేలె
వాడినమ్మ తుమ్మలోల్ల వొంటి కొమ్మెద్దు
వోడిన్ని పుల్లన్న వారముసుకేసె

27 ఏరిఏరి తెత్తునే ఎర్రజొన్న కంకులు
మూతీసి కొట్టగా 'ముత్తుమ్మ' రాలగా
నట్టింతు కొట్టితే నత్తూము రాలగా
పంచనేసి కొట్టగా పండుమేసిరాల టంగుటూరి జొన్నలు
అవన్నియసరాను కుండాలుచేసాను టంగుటూరి జొన్నలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అత్తకురెండిచ్చి తాను రెండుతినెను టంగుటూరి జొన్నలు
మామకు రెండిచ్చి తను రెండుతినెను టంగుటూరి జొన్నలు
మర్దికి రెండిచ్చి తను రెండుతినెను టంగుటూరి జొన్నలు
చెల్లిలికి రెండిచ్చి తను రెండుతినెను టంగుటూరి జొన్నలు
ఆవన్ని తినాను చిటపటలాడగా టంగుటూరి జొన్నలు
గెద్దన్న అడుగకా గయ్యాల మొగుడా టంటూరి జొన్నలు
ఏమాటనే అడుగుదునే ఎర్రిపెండ్లామా టంగుటూరి జొన్నలు

28 పుట్లపుట్ల యల్లమ్మ నల్లపుట్ల యల్లమ్మ తల్లిఎవరేఅమ్మ
తల్లి జానకిదేవి తండ్రి గిరిరాజు
ఆడబిడ్డ గౌరమ్మ అల్లుడు బల్లిశెట్టి
కోడలికో చందరమ్మ కొడుకురో రామయ్యా
బూబూది పెట్టడు బూదియెల్లిరాడు
బూసురుడు బసంపల్లి బూదీ బసవయ్యా
బండారు పెట్టడు బయిలెల్లిరాడు
బాలుడు ధాదులూరు బయటిపోతన్న
నామంబు పెట్టడు నగరెల్లిరాడు
నాయకుల ముట్టూరు నలకాటమయ్యా
సిక్కంటి నామంబు సిగనిండాపూలు
నాయకుల గొట్లూరు సంజీవరాయుడు

29 ఊరిముందర సేను వుసుర్ల సేను
గెజ్జెల గౌరిపాట్లి చేనంతమేసె
చెలికాడు శ్రీనివాసులు ఏటికిపోయె
లంజండెగేరికి చెండ్లాడపోయె
లంజీకి లంచంబు ఏమిత్తువన్న
చీరిత్తిమాడిత్తి సిరిగందమిత్తి
అడిగిందె వెండిత్తి ఆకుతోటిత్తి
పూసిందె యిండిత్తు పూలతోటిత్తి
అదిపోయె దావలో చెరుకు నాటిత్తి
చెరుకుతిని చెయికడుగ చెలిమితోగిత్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


చెలిమిలో చెంద్రుడు చెయిపట్టినాడు

30 పట్టవగులే యాపట్నంబులోన సరసమల్లెమ్మ జొన్నల్లోబండి
సరసమెల్లమ్మ జొన్నల్లబండి జొన్నల్లబండీకి
జొన్నలాబంఠికి ఏమిసొమ్ములు
సీమెండి బరుద్దులు తోలుమోకుల్లు
బంగారి పట్టెండ్లు యెండిపగ్గాలు
ముందరొచ్చెబండి అనిఎవరిదో బండి
ముత్యాల సెలకోలి మునిబండ్ల ఎరుపు
ముందరొచ్చే బండోడు అన్న సంజన్న
పగడాల సెలకోలి పోలువరుస ఎరుపు
సారొచ్చె బండొడు అల్లుడు యంకటేసు

31 చుక్కలంటివి రెండు సూదిరాకండ్లు
అమసలంటివి రెండు అమ్మకోడండ్లు
అమ్మకొల్లిరాయా మావదినరాయా
వేపమాను మాయిల్లు ఇండ్లలికి ముగ్గుపెట్టి
మల్లెపూలుజల్లె అక్క చూతురాయా
నాయిల్లుతీరె నీయిల్లు నీనెరుగ
నిన్నునేనెరుగ వేపమాను మాయిల్లు
విదురపడసాలు తుమ్మామను నాయిల్లు
తుమ్మామను నాయిల్లు తూగుటుయ్యాలు
రాగిమాను నాయిల్లు రచ్చపడసాలి
జమ్మీను నాయిల్లు జగతిపుట్నల్లు
అన్నకొడుకు రారా అల్లుడురారా
మామకొడుకు రారా నాకొడుకురారా
ఎండిగిన్నెలతోన ఎన్నపోసేను
అన్నకొడుకురాగా అల్లుడారారా
పగిడిగిన్నెలతోన పాలుపోసేను
మాయమ్మతమ్ముల్లు మాదిగోలైతె మాకేమితక్కువ
బిల్లచెప్పులు మాయత్తమ్మతమ్ముల్లు
చాకలోల్లయితే మాకేమితక్కువ
సలవచీరలు పోయెసలవల్లెపాయె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



32 అక్కల్లు సెల్లెండ్రు ఒక్కూరికిచ్చి
ఏమీరావన్నయ్యా ఎన్నటికిరావు
ఏమిచేతుచెల్లెలా ఏరు అడ్డమాయె
తీగకు తిరుపతి కొండడ్డమాయె
కొండకింద రెండు గోదుంబిచెట్లు
కోసెవారలులేక కొండల్లుకుండె
కోపించుయంగటయ్యా కొడుకుల్లాచేత
మోపించుసాలమ్మ కోడండ్లచేత
నరికేటి గొడ్డండ్లు నగురూగట్టించి
కోసేటి కొడవండ్లు కోటగట్టించి
మొద్దుమానుగొట్టి మొదలల్లోనరికి
ఎద్దులైన యంగటయ్యా అడబిడ్డాను
మేడిమానుకొట్టి మేకల్లమరిపి
మేకలామాను సుబ్బరాయుడు మేనకోల్లీను
చిగరమానుకొట్టి చిలకల్లామరిపి
చిలకలను సంజప్ప చిన్నకూతురిని
ఆరిమానుకొట్టి అపుల్లామరిపి
అవులావుల సంజప్ప ముద్దుసెల్లెలను

33 పిండికొట్టిదామా బండెక్కుదామా
రామగిరికి పోదామా రాయాచెల్లెల
రామగిరి రత్నాలు రింగునీలాలు
పెనుగొండ వజ్రాలు అన్నాతలవాలు
అన్నకయి మిగిలినవి వదినావడిబాలు
సుత్తిరాజమురా పరదేశిపెండ్లి
పరదేశికాదమ్మ పత్తిరాములు
ఎన్నడు రానోడు అన్నొచ్చినాడు
కాల్లకునీల్లిచ్చి కన్నీరెపెట్టి
తుడవమ్మ కన్నీరు ముడవమ్మపూలు
ముండలున్న యింటిలో నేనుండలేను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


బావలున్న యింటిల్లో నేనుండలేను
బాలుజిగంపల మీదతొక్కి చూడన్నా
మరదలున్నయింటిలో నేనుండలేను
మంగచెట్టులా మీదతొక్కి చూడన్న
మాఅత్త కన్నుల్లో మాయమైపోతే
మద్దిలేటన్నకూ మిద్దికట్టింతూ
చిన్నత్త కన్నుల్లో చీమత్తైపోతే
చింతల్లాయునికి చిగినామెత్తింతూ

34 అక్కపాదమురాయు అంకమ్మగుడికి
అంకమ్మగుడిచుట్టు సంపంగివనేము
వనములో వుండేటి ఒలచ్చుమయ్యో
మీపదిన సీతమ్మ పండ్లంపమానె
ఏమేమి పండ్లమ్మ ఏవరుసపండ్లు
రూకచేయనిపండ్లు రుద్రాచ్చిపండ్లు
మాడచేయునిపండ్లు మామిడిపండ్లు
కాసుచేయనీపండ్లు కర్జూరపండ్లు

35 యుద్ధలంటిఘోరెమె ముద్దుతమ్మోమ్రత
యూయెద్దుగెలిసాను యూయెద్దువాడేను
గెలిచినమ్మ చెలబాతున్నది గెజ్జెలకోడి
వాడినమ్మ బండ్లెల్లది ఒంటికొమ్మెద్దు
గెలిచినాడు యంకటేసు గెచిరచ్చతీరె
వాడినాడు శ్రీరాములు వారముసుకేసు

36 అయిపాయ గవరమ్మ అయిపాయనమ్మ
అయిపోయినవారిండ్లు వాడిరావమ్మా
సరిపాయ గవరమ్మ సరిపాయనమ్మ
సరిపోయినవారిండ్ల సరసమాడమ్మ
మూడుముక్కలరాయి ముత్యాలరాయి
ముద్దుడు అనుమంతు ఏసిందెరాయి
ముత్తైదు అచ్చమ్మ యిసిరిందిరాయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## జ్ఞాపికలు

1. రాగిపిండి బియ్యం కలిపి చేసేది ముద్ద

2. ఘుత్యాలు

3. మంగళివారు గోర్లను కత్తిరించటానికుపయోగించేది గొరుగోలు

4. (చూ వివరాలకు చిగిచర్ల కృష్ణారెడ్డి ధర్మవరం తాలూకా జానపద గేయాలు పుట.109-114)

5. బియ్యం పుడికిన తరువాత పిండిపోస్తారు. తెడుకట్టితో బాగాతిప్పాలి. లేకుంటే పిండి అఎసురులో గంట్లు కట్టుకుంటుంది

6. రాగిపిండి ఎసురులో వేసి తిప్పిన తర్వాత గుండ్రని చెక్కపై వేసి చిన్న చిన్న ముద్దలుచేస్తారు. అలా చేసేచక్కను తెడ్డుఅంటారు.

7. రోకండు (రోకలి)

# గృహ సంస్కృతి

## అ. కాన్పు పాటలు.

ఉపోద్ఘాతం:- జానపద జీవితంలో స్త్రీ ప్రముఖపాత్ర వహిస్తోంది. కష్ట నష్టాలకు ఓర్చుకొని గృహంలో అన్నిపనుల్ని చేసుకొంటూ అత్తమామల్ని వినయ విధేయతతోను, ఆడపడుచుల్ని అదరణతోను, మరదిగార్ని మక్కువగానూ చూసుకొంటూ సంసారం సాగిస్తూ భర్తకు ఇవ్వాల్సిన సకల సదుపాయాల్ని కలుగజేస్తూఉంటుంది. భార్యాభర్తలు అన్యోన్యంగా వుండటం, వారికి సంతానంకలగాలని ఆరాటపడటం, తల్లికావాలనేఆవేదన మరింత ఎక్కువగాకనిపిస్తోంది. జానపదస్త్రీకి సంతానంకోసం ప్రతిచెట్టును పుట్టను పూజిస్తూ చివరికి మంత్రతంత్రాలద్వారానైన సంతానంకలుగుతుం దనే నమ్మకంతో ఎదురుచూస్తుంది. చివరికిగర్భంధరించినపుడు ఆమెకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


తొమ్మిదినెలలు నిండి కాన్పు అయ్యేముందు నొప్పులు రావటం సంభవిస్తుంది. ప్రసవించటం మళ్లీజన్మ ఎత్తుటమని జానపదుల నమ్మకం. కొద్దిమంది ప్రసవించలేక మరణించటం కూడా జరుగుతూవుంటుంది.

గేయాలు-భావాలు;- నొప్పులు మొదలవుతూనే 'మంత్రసాని' (మాలిగిత్త)గా అనుభవమున్న స్త్రీఅనేకవిధాలుగా సహాయపడుతుంది. ఇంకా అనుభమున్నవాళ్ళుచె దోడువాదోడుగాఉంటారు దేవతల్నిస్మరించటం నారాయణ శతకం పఠించడం జరుగుతుంది ఆసమయంలో కొంతమంది పాటలు పాడుతారు. అవి కరుణరసాత్మకంగావుంటాయి. ఆపాటల్ని వింటున్నపుడు ఎంతటి కఠిన హృదయమైనా ద్రవించిపోతుంది. పాటపాడేవారితో పా టు నొప్పులుపడే స్త్రీతోపాటు. మనమూ ఆబాధనుపంచుకోక తప్పించుకోలేము నేను ఈగేయాల్ని సేకరిస్తున్నపుడు నివేదించిన స్త్రీ కళ్ళనిండా నీళ్ళు కారటం, ఆమెపడే ఆవేదనను ఆమె తన్మయత్వాన్ని చూసి అక్కడ 'గర్భిణీస్త్రీ' ఉందా అన్నంత భ్రమను కల్గించింది. చాలా నాటకీయ మనస్తత్వముంది,

తల్లికడుపులో వుండేశిశువు ఎలావుంటుంది. ఏవిధంగాపెరుగుతుందో మనకుగేయాలవల్ల తెలుస్తుంది. 'చలనచిత్రం' 'ముద్దమందారం' లో ఈ పాటల ఛాయలుకొన్ని కన్పిస్తాయి. గుంపులోనిస్త్రీలు కొద్దిమంది ఆబాధను భరించలేని స్త్రీనిచూస్తూ ఇంక భర్తదగ్గరకు వెళ్ళకూడదని నిర్ణయించుకొంటారు. భర్తను బాధపెట్టలేక పోవటం తల్లికావాలనే తపన వాళ్ళ నిర్ణయాన్ని సడలిస్తుంది ఇదేవిషయాన్ని ఇలాంటిబాధ నెనెరుగనమ్మ ఆలా అయివుంటే అతని మొగమే చూడనమ్మ' అని జానపదులు భావిస్తారు. నిజానికి స్త్రీ ప్రసవించటం మరోజన్మ ఎత్తడమన్నమాట

స్త్రీలపాటల్లో కరుణరసాత్మకమైన ప్రసవనొప్పుల గేయాలుఇంకా ఎన్నో అట్టడుగున పడివున్నాయి.

స్త్రీ బాధపడేటప్పుడు ఎదుటిస్త్రీ కన్నీళ్ళు కార్చకమానదు. కానీ పురుషుడు కన్నీళ్ళు కార్చకపోయిన బాధపడుతాడు. ఇందుకోసం మాటకంటే ముందు నవ్వే ఆడదాన్ని, మాటకంటే ముందుఏడ్చే మగవాన్ని నమ్మరాదు. అని జానపదులంటారు. ఈ గేయాల్లో ఇంకా గర్భంనుంచీ శిశువు ఎలాబయటికి వస్తుందోకూడా తెలియజేస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


తాళలయలు:- ఈగేయాలకు ఏలాంటి వాయిద్యాలుండవు. గేయంపాడే స్త్రీ గద్గదస్వరంతో పాడుతుండగా, గుంపులో అనేకమంది 'గొనుగుల్లు' (గొనుక్కోవటం) ఏడ్చేటప్పుడు 'ముక్కు' చీదటం, గర్భిణీస్త్రీ కాళ్ళు చేతులు కొట్టటం ఇతరస్త్రీలు ఆమెనోదార్చటం ఇవన్నీ ఈగేయాలచుట్టూ వుండే వాతారణం.

పూర్వపరిశోధన:- ఇంతవరకు ఈ మండలంలోని 'స్త్రీలపాటలు' అనే అంశంపై పరిశోధన జరిగింది. పరిశోధకులు;- జి. యస్. మోహన్,

'స్త్రీలపాటలు' అనేశీర్షికలో బిరుదురాజు రామరాజు తమగ్రంథ లో (తెలుగు జానపద గేయసాహిత్యం) విపులంగాచర్చించారు. ఆర్వీయస్ సుందరం కన్నీటి పాటలు స్మృతి గేయాలంటూ తన గ్రంథంలోచర్చించారు. (తెలుగు కన్నడ జానపదగేయాలు పుట-207) యెల్దండ రఘుమారెడ్డి గర్భిణీస్త్రీకోర్కెలు, ప్రసవం, పిల్లలు నామకరణం మొ॥విషయాల్ని తెలియజేశారు. (పల్లెపదాలలో ప్రజాజీవనం పుట-302-303) చిగిచర్ల కృష్ణారెడ్డి ధర్మవరం తాలూకా జానపదగేయాలు అనే గ్రంథంలో (పుట-58-60) కుటుంబగేయాలు అనేశీర్షికలో వీటి ప్రస్తావన వుంది.

1 తలతాల నొప్పులు కలకాల పిండాము
యెక్కొచ్చె సూరునికి యేకదండముసామి
కాసిగుడ్డలదాననయా నారాయనసామి కాపాడు పసిబాలను
నెత్తినా కిరీటముకలవాడె బాలునికి ॥యెక్కొచ్చె॥
బూజాన బూచక్రాలు కలవాడె ॥యెక్కొచ్చె॥
చేతిలోచక్రాలు కలవాడె బాలునికి ॥యెక్కొచ్చె॥
బొడ్డూన చింతామని కలవాడే బాలుని యెక్కొచ్చె॥
అరికాల దామిరలు కలవాడె బాలునికి ॥యెక్కొచ్చె॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


2 సోమారము కలాగంటి సోమారము కలాగంటి
సామీని పడాగంటి కలగంటినో దేవాకలగంటినో
యీాకట్టములు కడతీర్చె వారెవరూ
మంగులారము కలాగంటి మంగులారము కలాగంటి
మానందీశుని పడాగంటికలగంటినో దేవాకలగంటినో ॥యీాకట్టము
బుదవారము కలాగంటి బుదవారము కలాగంటి
బూమిదేవున్ని పడాగంటికలాగంటినో దేవాకలగంటినో॥యీాకట్టము
బేత్రవారము కలాగంటి బేస్త్రవారము కలాగంటి
బెమ్మదేవున్ని పడాగంటి కలగంటినోదేవా కలగంటినో ॥యీాకట్టము॥
శుక్కురారము కలగంటి శుక్కురారం కలాగంటి
సుక్కుల్లో సెంద్రున్ని పడాగంటినోదేవా కలగంటినో ॥యీాకట్టము॥
శనివారము కలాగంటి శనివారము కలాకంటి
సంగమేశుని పడాగంటి కలగంటినో దేవాకలగంటినో ॥యీాకట్టము॥
ఆదివారము కలాగంటి ఆదివారము కలాగంటి
ఆదినారాయనున్ని పడాగంటి కలాగంటినోదేవా కలగంటినో॥యీాకట్టము

3 మూడేసి నెలలాయె మాతల్లిగర్బంలో ముద్దయ్యి నిలుచుంటినో
లింగయ్యా
నాలుగేసి నెలలాయె ,, నవుసూత్రాలేర్పడెనో లింగయ్యా
అయిదేసి నెలలాయె ,, ఆవీసులు పోసుండె బెమ్మయ్యా
ఆరేసినెలలాయె ,, వరటి పండంటినో లింగయ్యా
యేడెసినెలలాయె ,, యలగపండంటినో లింగయ్యా
యెనిమేదినెలలాయె ,, యేగిపండంటినో లింగయ్యా
తొమ్మిదేసినెలలాయె ,, తొడలపై జోగ్గాడెనె లింగయ్యా
వూదుకప్లెసి వుగ్గులోనచేరి మావూరికే నన్నంపు లింగయ్యా
వూరికేప పమని వడిగితే బాలుడానీకు తల్లులెందరూ నికు తనియా
లెందరూ
తల్లిఒక్కతెగాని తనియాలెందరో నేనెరుగ దండము రక్షించు
తప్పు మన్నించు
వుక్కుఅంగసముతో పాదపాదమని పాతేరుదాటించు లింగయ్యా
నీలనీలమని నీతేరుదాటించు బాలుడేబయిలెల్లె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


మాయిమంత్రసాని మరిపోతులారమ్మ బొడ్డుమీ సదుడ్డు బొడ్డులే కోసింది
4 పాలమరి తాలూక రాములమ్మ గెడ్డీకి వచ్చింది రాములమ్మ
సెట్టుసెట్టు తిరిగింది రాములమ్మ గెడ్డీని కోసింది రాములమ్మ
మోపైనకట్టింది (1) రాములమ్మ కడుపులో నొప్పికిరాములమ్మ
కడుపులోనొప్పికి తాలలేక రాములమ్మ చెట్టుకింద కూసుండె
రాములమ్మ

ముందుబెదురొచ్చె లంబెడన్న యనక బెదురొచ్చె లంబెడన్న
నడిమిద్దెలోనైతె లంబెడన్న వంటిగరొచ్చె లంబెడన్న (2)
రాములమ్మతట్టు సూసెలంబెడన్న యావూరు యాదేశము కాపురాలా
యెందుకొత్తివి కాపురాలా ఏపనికొత్తివి కాపురాలా
పాలమరి తాలూకా లంబెడన్న గెడ్డీకి వత్తీని లంబెడన్న
గుట్టగుట్ట తిరిగీతీ లంబెడన్న చెట్టుచెట్టు తిరిగితి లంబెడన్న
గెడ్డీనికోసితి లంబెడన్న మోపైన కడితిని లంబెడన్న
కడుపులో నొప్పికి లంబెడన్న చెట్టుకింద పంశితి లంబెడన్న
మాతాండా (3)కు రావమ్మ కాపురాల మందైనయిచ్చేము కాపురాలా
మీతాండవయితేను యంతదూరము లంబెడన్న
యగమిట్లు యక్కాల దిగమెట్లు దిగాల కాపురాలా
యగమిట్లు ఎక్కితె దిగమిట్లు దిగితె లంబడన్న
యామంట్లు సెసుతాడె లంబడన్న
యగమిట్లు తగ్గుల్లు కాపురాల చెట్టుకింద కూసేయే కాపురాలా
పారగుద్దిలి (4) తొగి ఏర్లుకాని ఏర్లులాగె లంబండన్న
ఏరుగాని ఏరుతీసి లంబడన్న ఏకంగా దంచానే లంబడన్న
గిన్నెలకు పిండెనె లంబడన్న యీమందు తాగవే కాపురాలా
కడుపులో నొప్పికి కాపురాలా
ఇట్లాంటిమందుతే లంబడన్న అప్పడే తాగుంటి లంబడన్న
మూదెల్లు శిశువురెడ్డి ఎంతఏడుస్తాడె లంబడన్న
మాయత్తబాదలకు తాలలేక గెడ్డికినేనొత్తి లంబడన్న
తనియపాలైతె లంబడన్న నేపట్టసాలను లంబడన్న
యింటికాడ శిశువురెడ్డి లంబడన్న ఎంతఏడుత్తాడె రెడ్డికొడుకు
తనియపాలుంటె కాపురాలా నాబిడ్డలకు తాపుకాపురాలా
నీబిడ్డలైతేను పాడన్నగానాను లంబడన్న
పుట్టి[illegible] (5) [illegible]న్నాయి బిడ్డాకు(6)కూరలున్నాయి కాపురాలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దండాన సీరలున్నాయి పెట్టానాసొమ్ములున్నాయి కాపురాలా
నీసీరలుంటేను నీబిడ్డలకు పెట్టు లంబండన్న
నీసొమ్ములుంటేను నీబిడ్డలకు పెట్టు లంబండెన్న
పాలమరితాలాకా ఏడుగురన్నగారు లంబడన్న
ఏడుగురు అన్నలు ఎతుకుతూ వచ్చేరు లంబడన్న
పాలమరితాలాకా దిక్కులకు పెట్టిందిపేరు లంబడన్న
ఏడుగురు అన్నగారు లంబడన్న కండాలు చెక్కరె లంబడన్న
ఎగుమిట్లు ఎక్కితిని దిగిమిట్లు దిగితివి లంబడన్న
నావూరుకనలేను లేనులంబడన్న సన్నంపు లంబడన్న
నీయన్నలు రానేల కాపురాలా నాపానాలు పోనేలకాపురాలా
వచ్చినదావ సూపిత్తు కాపురాలా నిన్నంపుతానె కాపురాలా

## జ్ఞాపికలు

1 గడ్డిని కొద్దికొద్దిగా వరుసగా బారెడుజంపు అందంగా కడతారు. దాన్ని ఎత్తుకోటానికి వీలుగా మోపుకడతారు.

2 లంబాడి (సుగాలి)

3 లంబాడీలు నివసించే గ్రామం

4 మట్టినిపారకేసి పారి, త్రవ్వటానికుపయోగించేది గుద్దిలి

5 సద్దపిండి: జొన్నపిండి, రాగిపిండితో తయారుచేసేవి రొట్టెలు

6 బొద్దాకు-ఆకుకూర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



# అ. పిల్లల పాటలు

ఉపోద్ఘాతం;- ఇది రెండురకాలు. పిల్లలనుద్దేశించి పెద్దలు పాడేవి, కొన్ని పిల్లలు పాడేవి కొన్ని. పిల్లలకు తల్లి మొదటి గురువు. శిశువు పుట్టినప్పటి నుంచి చాలాజాగ్రత్తగా పెంచుతుంది. పిల్లల ఆలనాపాలనా చూసేదితల్లి అందుకే చాలా ఓపిక, ఓర్పు గలిగివుండాలి. ఇలాంటి లక్షణాలున్నది స్త్రీ కాబట్టి "మాతృమూర్తి" అంటారు.

గేయాలు–భావాలు;- ఈమండలంలో పిల్లలగేయాల్ని సుమారు ఐదారు ఏండ్లనుంచీ పదేండ్లలోపు వయస్సువారిని మాత్రం సేకరించాను. ఇవి భక్తికి సంబంధించినవి కొన్ని వున్నాయి. భవిష్యజీవితానికి కావలసిన ప్రాతిపదిక చిన్నప్పుడేఏర్పడాలి అందుకే మొక్కైవంగనిది మానైవంగునా అని జానపదుల నమ్మకం. అందుకోసం చిన్నవయస్సులోని అలవాట్లు అలాగే వుంటాయని మంచిగా పెంచుతారు.

ఈ గేయాలకు ఎలాంటి వాయిద్యాలుండవు. చేతుల చప్పట్లతో సాగిపోతాయి. కొన్నిగేయాలు రెండుజట్లుగా విడిపోయి పోటీగాపాడుతారు. భక్తిగేయాలు పాడేసమయంలో చేతులతో చప్పట్లు కొడుతూ, తాళాలు లయతో కొడుతుండగాపాడుతారు. కొన్ని గేయాలు ఆలనాడు చిలిపికృష్ణుని చేష్టలు కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తాయి. ప్రతిగేయంలోనూ ఇతివృత్తముం టుంది. పిల్లల 'గొంతులు' మృదువుగా వుంటాయి కాబట్టి వినటానికి ఇంపుగా వుంటాయి.

పూర్వ పరిశోధన;- తెలుగు బాలగేయ సాహిత్యం అనే గ్రంథంలో శ్రీమతి దేవకి బాలలవయఃపరిమితిని బాలసాహిత్య వికాసాన్ని, బాల సాహిత్య ప్రక్రియల్లో గేయసాహిత్యానికి ఉన్నస్థానాన్ని వాటివైవిధ్యాన్ని కూలంకషంగా చర్చించి, పిల్లల సాహిత్యంమీద పరిశోధనకు ఒరవడి కల్పించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



Forwarded Free of Cost And ... of the Department of Education ... Government of India, New Delhi

'పిల్లలపాటలు' అనే గ్రంథంలో అనేక రకాల గేయాల్ని ఉదహరించారు. వెలగా వెంకటప్పయ్య

తెలుగు జానపద సాహిత్యం అనే గ్రంథంలో రామరాజు స్త్రీల పాటలు అనే శీర్షికల క్రింద చర్చించారు. పుట-472)

జానపద గేయవాఙ్మయ పరిచయం' అనే గ్రంథంలో శ్రీహరి ఆదిశేషువు స్త్రీలపాటలు, బాలబాలికల గేయాలు అనే శీర్షికల క్రింద (పుట-244) చర్చించారు.

తెలుగు కన్నడ జానపదగేయాలు అనే గ్రంథంలో ఆర్వీయస్ సుందరం పిల్లల పాటల్ని తులనాత్మకంగా పరిశీలించారు. (పుట-132-152)

తెలుగుదేశపు జానపద గీతాలు అనే గ్రంథంలో యస్. గంగప్ప 'లాలిపాటలు' (పుట–52) తెలిపారు

పల్లెపదాలలో ప్రజాజీవనం అనేగ్రంథంలో యెల్దండ రఘుమారెడ్డి (పుట–303–304) ప్రసవం తర్వాత శిశువుకు చేయాల్సిన జాగ్రత్తల్ని విపులంగా తెలిపారు

ధర్మవరం తాలూకా జానపదగేయాలు అనేగ్రంథంలో చిగిచర్ల కృష్ణారెడ్డి పిల్లలగేయాలు (పుట-63-69) క్రింద వివరించారు.

ఇంకా పిల్లల సాహిత్యంపై అనేక పుస్తకాలు వచ్చాయి. వీరికోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహాయంతో బాలల అకాడమినికూడ స్థాపించింది.

## గే యా లు

1 సీతుండే కోనలోన
సింగారి వనములోన
వక్కదాన్ని యెట్లుంటివె
ఓసీతదేవి ఒక్కదాన్ని వెట్లుంటివే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పదివేలకు తీరినాడు
పచ్చాలి పతకమొకటి
మూడువేలకు తీరినాడు
ముక్కరా పతకమొకటి

2 చుట్టుపక్కలా సీమడా పొక్కలాపామాకు నేరయా
పావలాను సేతికిత్తి తీసకపోరాదేమయా
చింతమాను పట్టుకొని చింతలాలసేసెవయా
చింతలాలుమాకు తెలుసు తీసకపోరాదేమయా
బాయిగట్టన బట్టపరసి బంగినీరు తీసివా
బంగులెప్ప మాకుతెలుసు తీసకపోరాదేమయా
యాపమాను పట్టుకొని యాపలుతీసుకొని
యాపలాలు మాకుతెలుసు తీసకపోరాదేమయా
యాలపోయింకాలపో నామింద బమలుయాలపో
యాలగాని మాలపిల్లలు పూసకేదేమయా

3 దూన్నుకట్టేసి దిగ్గుబగ్గు ఎదిరేసి
కోన్నిజట్టేసి కొట్టమెనక గింజేసి
ఏమినరుసూ నీమొగుడేడమ్మా
కోటిడబ్బాలుకొవిరి (1) నూనిడబ్బాలు
బరువెతగలంగ కిందికె దించంగ
ఏమినరుసూ నీమొగుడేడమ్మా

4 కాకరపూత పూసినపుడు నేను కాపురమిడసినొత్తి విగదురా
యాడుగోర యింటిదారుడునే నెన్నదెరుగ యింతసుకము
బీరపూత పూసినపుడు నేబీర్నడిసి నొత్తిగదురా
యాడుగోరా యింటిదారుడు నేనెన్నదెరుగ యింతసుగము
గుమ్మడిపూత పూసినపుడు నేగుమ్మడిడిసి నొత్తిగదురా
యాడుగోరా యింటిదారుడు నేనెన్నదెరుగ యింతసుకము
యాపపూత పూసినపుడు నేయాపనిడిసి నొత్తిగదురా
యాడుగోరా యింటిదారుడు నేనెన్నదెరుగ యింతసుకము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



5 కానగచెట్టుకింద వెన్నలా కలిగింది కడవవెన్నలా
మునగచెట్టుకింద వెన్నలా మునిగింది కడవ వెన్నెలా
తొలిసిసెట్టుకింద వెన్నెలా తొలికింది కడవ వెన్నలా
కట్టంటిపోయేటివాడ వెన్నలా కడవెత్తరాదా వెన్నలా
ఎత్తకేమి ఎత్తుతాను వెన్నలా నీవెవరాడబిడ్డావు వెన్నలా
నేబూముతేలే బూదేవిబిడ్డాను వెన్నలా బూదేవిబిడ్డాను వెన్నలా

6 యలగనీయే యెల్లులాయె తోట్లల్లో బాలుడాయె
ఆతోట్లో జారిపడితె నీతలలు పగులుసామి
యిండ్లల్లో యెండుంది బంతిటల్లో బంగారుంది
పాపిట్టివత్తగారు ననుగట్టనీదు సామి
దండానసీరలు దగదగ మెరుసును ॥పాపిట్టి॥
దండాన రవికలు దగదగ మెరుసును ॥పాపిట్టి॥
పెట్టెల్లో సొమ్ములు దగదగ మెరుసును ॥పాపిట్టి॥

7 గంగమ్మ తిరనాలు నిమ్మాయిలో
రాడంట రాములు నిమ్మాయిలో
నిక్కర్లు లేవంట నిమ్మాయిలో
రాడంట రాములు నిమ్మాయిలో
నిక్కర్లు మేమిత్తాం నిమ్మాయిలో
రాముల్ని రమ్మాను నిమ్మాయిలో ॥గంగమ్మ॥
అడ్డపంచలు లేవంట నిమ్మాయిలో
రాడంట రాములు నిమ్మాయిలో
అడ్డపంచలు మేమిత్తాం నిమ్మాయిలో
రమ్మాను రాముల్ని నిమ్మాయిలో ॥గంగమ్మ॥
అంగీలు లేవంట నిమ్మాయిలో
రాడంట రాములు నిమ్మాయిలో
అంగీలు మేమిత్తాం నిమ్మాయిలో
రమ్మాను రాముల్ని నిమ్మాయిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



8 రెడ్డోరి సేన్లో తుమ్మితా సన్నతేలె కుట్టింది తుమ్మితా
మాయమ్మతోసెప్పండితుమ్మితా బలెమంచి మందిత్తుందితుమ్మితా
మాయమ్మతెచ్చినమందు తుమ్మితా బలేమంటలాయె తుమ్మితా
మాయన్నతోసెప్పండి తుమ్మితా బలెమంచితెత్తాడు తుమ్మితా
మాయన్నతెచ్చినమందు తుమ్మితా బలెమంటలాయె తుమ్మితా
మానాయన్నతో సెప్పండి తుమ్మితా మంచిమందు తెత్తాడుమ్మితా
మానాయన్న తెచ్చినమందు తుమ్మితా బలెసల్లగాయె తుమ్మితా

9 రెడ్డోరి జీతగాడ అనద్దు లమ్మిడి
పుప్పరుప్పర జీతగాడ అనద్దు లమ్మిడి
నాదగ్గరుండె గొల్సులు కొండపోయి గొర్లోనికత్తుంది
దాంచేతపెట్టిరి గుడ్డకొనుక్క తీసిన
సున్నపుదారం చిక్కుండి దెరికరారా
దర్మారం సంతలో డావులంగాటికాడ
కూకోయె గంగులో
తూకమెట్ల తూగుతుందో నిరెకన్నులతో నిల్సొడి గంగులో
తూకమెట్ల తూగుతుందో
అనంతపురం సంతలో కాలిమెట్లకాడ
కూకోయె గంగులా
తూకమెట్లు తూగుతుందో సీరెకన్నులతో నిల్సొడి గంగులా
తూకమెట్లు తూగుతుందో
పామిడి సంతలో పూలంగీటికాడ
కూకోయె గంగులా
తూకమెట్లు తూగుతుందో నీరెకన్నులతో నిల్సొడి గంగులా
తూకమెట్లు తూగుతుందో
దాదులూరి సంతలోన గాజులంగీటికాడ
కూకోయె గంగులా
తూకమెట్ల తూగుతుందో నీరెకన్నులతో నిల్సొడి గంగులా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



10 అన్నలోడి సిన్నదేమో కన్నెదిరించె
సిన్నసిన్న సీరలేమో తెచ్చినాము యాపాపకు
సన్నసన్న గొలుసులేమో తెచ్చినాము యాపాపకు
సన్నసన్న కమ్మలేమో తెచ్చినాము యాపాపకు
తెచ్చినాము పెట్టినాము అన్నలోడి సిన్నదేమో కన్నెదిరించె

11 ఓరామ సీరాము రామరామ సీయంకటేసుడు (2) మనసామి
సన్నమల్లెలు తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామా॥
ఇప్పపూవలు తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥
జాజిపూవలు తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥
గుండుమల్లెలు తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥
సెండుమల్లెలు తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥
పచ్చిదవనం తెచ్చినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥
యంతదేశం తిరిగినగాని కానరాడేమి సామి ॥ఓరామ॥

12 కొండకొండ లెగరగొట్టి కొండలోన యిండుకట్టి
ఇరుగు పొరుగులేని జల్మము ఓయంకటేశ ఒక్కదాన్ని చేసిపోతి
గుంటిమీద పాలునెయ్యి కలిపాము పాలు
అన్నమిసమాయెరా ఓయంకటేశ వక్కదాన్ని చేసిపోతివే
కాతపూత కందిలోన వారండవడవిలోన కాకిసోకమయిపోతే
తియ్యతియ్యని నామము తీరాని చుక్కబొట్టు
అద్దములో చూసుకొంటినో వుద్దరముకక్కపోలికే
ఓయంకటేశ వక్కన్ని చెసిపోతివె

13 యర్రసీర కట్టుకోని యర్రజాకెట్టు వేసుకోని
వాలుజడ లేసుకోని సిరుసుపాలైతివా
ఓమాయదారి మావదిన రగురాముని పాలైతివా
నల్లసీర కట్టుకోని నల్లరవిక తొడుక్కొని
వాలుజడ లేసుకోని సిరుసూపాలైతివా
ఓమాయదారి మావదిన రగురాముని పాలైతివా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పచ్చిచీర కట్టుకోని పచ్చజాకెట్టేసుకోని
వాలుజడ లేసుకోని సిరుసూపాలైతివా
ఓమాయదారి మావదిన రగురాముని పాలైతివా
తెల్లసీర కట్టుకోని తెల్లజాకెట్టేసుకోని
వాలుజడ లేసుకోని సిరుసుపాలైతివా
ఓమాయదారి మావదిన రగురాముని పాలైతివా

14 సలవసీర కట్టుకోని సాకిరేవుకు నేనేపోతిని
సన్నమల్లాల వరసము కురిసెనె సలవసీర సగమెతడిసె
నను మందలించవాకురా గోపాలకిట్న మంచిసేయవా గోపాలా
రోటినిండా జొన్నలుపోసి రోటిపైన గిన్నెలుచేసి
గిన్నెల మోజులకు జొన్నలల్లై మెదిగెనె కిట్నా ॥నను మంద॥
ఆనపసేనుకు ఆవులతోలి మంచిమాటలాడుతుంటే
సుట్టుపక్కల జాతీవనము నట్టనడుమ నాగులయ్యా
నాగులయ్యా నడుమెయిరిగె ననుమందలించవాకురా గోపాలకిట్నా

15 చీరలన్నియిడిసి బామా చిటాపైనపెట్టి బామా చిటాపైనపెట్టి
రవికలన్నియిడిసి బామా రెమ్మపైనపెట్టి బామా రెమ్మపైనపెట్టి
సొత్తులన్నిపీకి బామా సెటుపైనపెట్టి బామా సెటుపైనపెట్టి
మునుగుతూ తేలుతూ బామలు తానబోమాడబోయిరి బామలు
దామిరిచెట్లల్లో కిట్నుడు ధాగిదాగివచ్చె కిట్నుడు దాగిదాగివచ్చె
నీమిరిచెట్లల్లో కిట్నుడు నీగినీగివచ్చె కిట్నుడు నీగినీగివచ్చె
ముట్టుబట్లనుకుండా కిట్నుడు ముదిరి సంకనపెట్టె
అంటుబట్లనుకుండా కిట్నుడు అడిమి సంకనపెట్టె
వంటిచేత దండము కిట్నున కొప్పగించిరేమో
రెండుచేతుల దండము కిట్నున కొప్పగించిరేమో
పకపక నగినాడు కిట్నుడు పైకిపారవేసినాడు
కిలకిల నగినాడు కిట్నుడు కిందికేసినాడు
ఒయెండిదీ పుల్లగొయ్యా కిట్నుడు పట్టిపారవేసె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పగిడిదీ పుల్లగొయ్యి కిట్నుడు పట్టిపారవేసె
రేపల్లెవాడలకు మీరువెన్నె తేరాదా పాలుతారాదా
సీమనుకలేను నిన్ను చిటారించలేను నేను చిటారించలేను
జెర్రిపోతునెయ్యి నిమ్ము జెమిలికరవనాని నిన్నుజెమిలికరవాని
నాగుపామునెయ్యి నమిలికరవనాని నిన్నునమిలికరవనాని
మాయమ్మ తమ్ముడు వక్కయ్య మీమేనమామ వక్కయ్య
దొడ్డకొల్లివాడె దొంగ కేశవులు

16 వచ్చెపొయ్యె పసతులార గోగులుకాసె గొర్లల్లారా
మెడనవున్నది చెండు మల్లెలారము చూసిరాండి సిన్నికిష్ణయ్యను
మెడనవున్నది మల్లెలారము చూసిరాండి సిన్నికిష్ణయ్యను
మెడనవున్నది ఇప్పపువ్వలారము చూసెరాండి సిన్నికిష్ణయ్యను
మెడనవున్నది గుండుమల్లెలారము చూసెరాండి సిన్నికిష్ణయ్య

17 రామరామ యనుచునూ రామభజనలు చేసుకుంటూ
వకసారి రామాయనరాదా ఓపాపిమనసా వకసారి రామాయనరాదా
కసువూలు (3)నూకుకుంటూ సమసారము చేసుకొంటూ॥వకసారి॥
వకసారి రామాయంటె లెక్కలేని పాపంపోవు
కాల్లుమొగము కడుగుకొంటూదీపరాజనముచేసుకొంటూ॥వకసారి॥
లాలిలాలి నువ్వనుకొంటూ లాలిపాటలు పాడుకొంటూ ॥వకసారి॥
తిన్నిచోట వున్నిచోరు లాలితో ముద్దాడుకొంటూ ॥వకసారి॥

## జ్ఞాపికలు:

1 కొబ్బెర

2 శ్రీ వెంకటేశ్వరుడు

3 కసుప్ప వూడ్చేసమయం

★ ★

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## ఇ. పెళ్లిపాటలు

ఉపోద్ఘాతం :- వధూవరులకు పెండ్లిజరిగిన తర్వాత ఇద్దర్నీ ఒకచోట ప్రక్కప్రక్కన కూర్చోబెట్టి 'నలుగులు' పెడతారు. అపుడు పాడేపాటల్ని నలుగు పాటలంటారు. 'నలుగు' అంటే రొక్కం రూపంలో లేదా వస్తు రూపంలో నూతన వధూవరులకు ప్రేమతో ఇచ్చేదినలుగు ముత్తైదువులు ముగ్గురు లేదా భార్యాభర్తలు. బియ్యాన్ని (వధూవరుల ముందర 'సేసబ్రాలు' పోసినవి) తీసుకొని స్త్రీ వరునకు నలుగు పెట్టేటపుడు పాదాలదగ్గర, మోకాలిపైన, భుజాలపైన బియ్యాన్ని వదులుతారు. తర్వాత రెండుచేతుల్తో తలకు మొక్కుతారు. పురుషుడు వధువుకు నలుగు పెట్టేటపుడు మోకాల్లపై. భుజాలపై మాత్రమేపెట్టి తలకు మొక్కుతారు. తర్వాత స్త్రీ వధువుకు పురుషుడు వరునకు నలుగుపెడతారు. ఇలా బేసిసంఖ్యలో నలుగుపెడతారు భార్యాభర్తల జతలు మూడు కానీ ఐదుగానీ నలుగులు పెడతారు. వధూవరుల్ని తలవాకిట నిలబెట్టి మంగళివాళ్ళు, స్త్రీలుపాడేపాటల్ని తలుపుపాటలని అంటారు. ఇక్కడే ముత్తైదువులు హారతిఇస్తూ పాడేపాటల్ని హారతిపాటలని అంటారు.

గేయాలు-భావాలు:- నలుగు పాటలు సమర్తఅయిన సమయంలో పాడుకొంటారు. స్త్రీ పన్నేండ్లతర్వాత సమర్తకావటం జరుగుతోంది. ఈసమర్తనే పుష్పవతి, పెద్దమంచయింది, పెద్దదయింది, ఎడిగింది, రసజ్వల, మూలకూచుంది, మైనేరుతీరింది అని రకరకాలుగా అంటారు. ఇలాంటి స్త్రీని మూలకూర్చోబెట్టి ఐదవదినం తలంటుస్నానం చేయించి, పెళ్లికూతురిలాగా అలంకరించి కూర్చోబెడతారు. ఆ స్త్రీ బంధువులంతా ఒక్కొక్కరు ఒక్కరోజు వైభవంగా "నలుగు" తీసుకొనివస్తారు. ఆ రోజు గ్రామంలోని అమ్మలక్క లందర్నీ కులమత భేదం లేకుండా పిలుస్తారు. అలాంటి సమయంలో పాడేపాటల్ని 'నలుగు' పాటలంటారు. కొన్ని రామాయణానికి సంబంధించి సీతసమర్తను తెలిపేవి, నలుగుతెచ్చే విషయం తెలియజేసేవి. కొన్ని కులాల్లో బాల్యవివాహలు జరిగేవి అలాంటి సమయంలో ఆ స్త్రీ సమర్త అయిన తర్వాత భార్య-భర్తల్ని ఇద్దర్నీ కూర్చోబెట్టి పాటలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పాడేవారని గేయాల్లోనే తెలుస్తుంది. ఇపుడు ఎక్కువగా 'సమర్త' అయిన తర్వాతనే పెళ్లిళ్లు చేస్తున్నారు. దీన్నే 'పండేండ్లపీడ' అంటారు. స్త్రీలు జరుగబోయే రోజుల్లో ఎలామసలుకోవాలో సంసారంలో ఎలాంటి కష్టనష్టాలుంటాయో ఈ పాటలు తెలియజేస్తాయి. శివునిగూర్చి పార్వతి, గంగ సవతిపోరునుగూర్చి తెలిపేగేయాల్నికూడా ఈసమయంలో పాడుతారు.

పెళ్లిఅయినరాత్రి ఊరిబయట వధూవరుల్ని, నల్లకమ్మిడి (కంబడి)పై 'సేసబాలు' పోసి కూర్చోబెడతారు. అచ్చట ముగ్గురు నలుగుపెట్టి మెరవణితో గ్రామంలోని అన్నిదేవతలకు మొక్కి ఇంటిదగ్గరకు మంగళ వాయిద్యాలతో తెస్తారు. కాని ఆసమయంలో పాటలుపాడరు. కాలినడకతో కానీ, బండిపైకానీ తీసుకొని వస్తారు. కాలినడకతో వస్తున్నపుడు ఇద్దరి చిటికెన వేళ్ళను పట్టుకొని (కొలికివలె తగిలించుకొని) వస్తారు. ఇలా అగ్రకులాల్లో మెరవణి చేయరు. ముఖ్యంగా ఈ పాటలు సమర్త, పెళ్లిలో మాత్రమే పాడుతున్నారు.

పూర్వపరిశోధన :- తెలుగు జానపదగేయ సాహిత్యంలో బిరుదురాజు రామరాజు పెళ్ళివిషయాలు సమర్తవిషయం తెలియజేశారు. (పుట౪౩౬)

తెలుగు కన్నడ జానపద గేయాలలో ఆర్వీయస్ సుందరం పెళ్ళి పాటల్నివివరిస్తూ నలుగు ఏసమయంలో పెడతారోతెలిపారు. (పుట-155)

పల్లెపదాలలో ప్రజాజీవనంలో యెల్దండ రఘుమారెడ్డి సమర్త అయినపుడు జరిపే కార్యక్రమాల్లో ఆ నాటికి ఇప్పటికి వున్న తేడాను తెలిపారు. (పుట-299)

స్త్రీల పాటలు (అనంతపురం మండలం)లో జి. యస్. మోహన్ సమర్తపాటలు, పెండ్లిపాటలు ఈ మండలంలో బ్రాహ్మణ కులంలోని ఆచారాన్ని చక్కగా తెలిపారు. (పుట 50-170)

ధర్మవరం తాలూకా జానపద గేయాల్లో చిగిచర్ల కృష్ణారెడ్డి నలుగు పాటలు, సమర్తపాట, ఎత్తివేత పాటలు, తలుపు పాటల్ని పరిశీలించారు. (పుట 69-77)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## నలుగు పాటలు

1 నలుగూకు పాండురంగ కృష్ణ వేగరావయ్యా
కరునాల వాలగోపిలోల కరుణబోవరా
అగరత్తరు పన్నీరు (1) గంధము అమరియున్నది
చిత్తముతో సత్యాబామ తెచ్చియున్నది
విరిజాజి పూలపూల కాయరమనులందరు
సరికాదు కోపాలకిట్న జాగుసేయుట
నరసింహకవి నేలుకొనుట రారా గోపాల

2 నలుగూకు రావయ్యా నాసిన్ని కిట్నా
వేగము రావయ్యా నేను గోపాల
వెండిగిన్నెలతో వెన్నెలేసెదము
వెలతని గోపలసామి (2) వెన్నందుకోరా
పగిడిగిన్నెలతోన పాలుపోసెదము
పనితిగోపులసామి పాలందుకోర
సన్నమల్లెలుతారా సరము కట్టెదము
సరనూడ నాచేత సరమందుకోర
గుండుమల్లెలుతారా దిండుకట్టెదము
గునవంతూడ నాచేత దిండందుకోరా

3 రమ్మనారె నలుగుకు నాతితోడ విబుసితోడ
నలుగూకు పిలిచీతే వతనికెంత కోపమూ
మల్లాలుమల్లాలు మరువిరజాజులు జడచుటుచుట్టారె
మందలాడరుడు మదనగోపాలుడు అందముతోడుత
గందముపూయరే
గోపాలకిట్నుడు గోపకుమారుడు అందముతోడుత గందముపూయరే
చీరలుచీరలు, పట్టుపీతాంబ్రాలు చీరలు రవికలు సీతనుపిలవారె
చీరాలుకట్టారె రవికెలు తొడగారే. గందాము పూయారే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



4 బామా నలుగూకు పిలవా వచ్చినాది
గోటంచు మేటంచు రవికె తెచ్చింది
బామా మల్లెలు మల్లెలు తెచ్చినవి
మంచిమల్లెలుతెచ్చి మగువకు యిచ్చినది
బామా చెంగాయివన్నెచీర కట్టినాది
బామా నలుగూకు పిలువావచ్చినది

5 రావెబామా నలుగీడలేమా రావేబామా
నందితోపి్రయునివద్ద కూర్చుండబెట్టి
ముద్దులుకులుకుచూ సుద్దులు చెప్పచూ
అత్తరు పన్నీరు చిత్తారగిన్నెలతో
తట్టలతో నీకు తెచ్చియున్నాము
గంధము కస్తూరి చుక్కపెట్టెదనీకు
చుక్కపెట్టదనీకు చెలియ యిటురావె
మల్లెలు మల్లెలు మల్లివిరజాజులు
సరసూడ నాచేత సరమందుకోర
పచ్చివిపోకలు పండుటాకులు యాకులు
తట్టలతోనీకు తెచ్చియున్నాము

6 నలుగెంతొ గనంబవునా యినదంజౌసుందరీ
నలుగూకు పిలాసితే పలుకవు ఏమిరా
పశ్రిలాచ్మిని సుతుడ పాటలుపాడుమా
రేపల్లెవాడలోన గోపికాస్త్రీలలు

7 జలజబ్రవశీల నలుగీడబాల
నలుగూకు నీవేల చెలియాయిటురావె
కుసుమకోమలి నీకు పసుపు పూసెదము
కుసుమహారము లన్ని వశముచేసెదము
ముక్కుకు ముక్కర మునిచేతి చిలువ
రత్నాలుతాపిన రాయి రూకాయి
మోసైన కాటుక గోటనున్నది
మాటకు మాటకు వక్కపాట పాడెదము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



8 పసుపూలు నసకరస పనితీ నేనెరగ పనితీ నేనెరగ
పనితి మాలచ్మిదేవికి పసుపూలు పూసెదము
కుంకుమ నసకరన కునితి నేనెరుగ కునీతీ నేనెరుగ
కునితీ మాలచ్మిదేవికి కుంకుమ పెట్టెదము
గంధము నసకరన గెవిరీ నేనెరగ గెవిరీ నేనెరగ
గెవిరీ మాలిచ్మిదేవికి గందము పూసెదము
సీరాలు నసకరన సీతా నేనెరగ సీతానేనెరగ
సీతా మాలచ్మిదేవికి సీరలు కట్టెదము
రవికలు నసకరన రమనీ నేనెరగ రమనీ నేనెరగ
రమని మాలచ్మిదేవికి రవికలు తొడిగెదము

9 యిడుకన్నెలంత జోడుగా మనమీక సింగారి వనములో
రంగైన మల్లాలుచూసి కోత్తాముౡరారే ॥యిడు॥
యర్రరోజాపూలు ఏరిదండలుగుట్టి పెపంచామేలేటి
పట్టాభిరామునికి అరమేతాము రారే ॥యిడు॥
యర్రగన్నేర పువ్వులు ఏరిదండలుగుట్టి వడవిలో వుండేటి
వీరాంజనేయునికి అరమేతాము రారే ॥యిడు॥
తెల్లగన్నేర పువ్వులు ఏరి దండలుగుట్టి రామునీ తమ్ముౕనికి
లచ్చుని మెడకు అరమేతాము రారే ॥యిడు॥
సన్నమల్లెలాపూలు ఏరి దండలుకుట్టి
సీతమ్మదేవికి ఆరమేతాము రారే ॥యిడు॥

10 అద్దంపు పడకింటిలో అమరినా గంధాము
నీకు నేతెచ్చినానే నలుగూకు రావా
పిలిచినా పలుకవుగా అలిగినావో
అలునీడలీలా పిలిచేనా పలుకవేబామా
మల్లెలు మల్లెలు మరువిరజాజులు
నీకు నేతెచ్చిన నలుగూకు రావా
పసుపూలు కుంకుమ బరినాల గంధాము
నీకు నేతెచ్చినానే నలుగూకు రావా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కొబ్బరిగిన్నెలు రౌవికగుడ్డలు
నీకు నేతెచ్చినానే నలుగూకు రావా

11 రామాసీతాను పిలవారే ప్రేమముతోన రామాసీతాను పిలవారే
పాలవారదిదాటి గోరారి మొనదుౄంచి
పారవారదిపైన పవ్వలించిన రామా
కాంతారములతోనే కైకేయి కోరుచూ
కాంతారములతోన కానకేగిన రామా
పర్ణశాలిలో వుండే పలములు తినుచుండా
పన్నపానుపుపైన పవ్వలించిన రామా

12 ఏలిట్ల శివుని పెండ్లాతి గైపూరిరాలవే పనితిగవరమ్మ
ఘాయాల శివునిట్లామలు కొంటివమ్మ
కట్టవత్రము (3) లేక కాయిపత్రముకాని
వడవిలో పులితోలు వక్కా నీమొగునికి
పూయ గంధములేక పునుగు కస్తూరిగాని
కాసిలో యిబూది వక్కా నీమొగునికి
పెట్టసామ్ములులేక పేడుదండలెగాని
కాసిలో రుద్రాచ్చలక్కా నీమొగునికి
యక్క ఏనుగులేక యలపటేనుగుగాని
అవల్ల ఆంబోజవక్కా నీమొగునికి
పండమంచములెక పంచటరుగులేగాని
ఇంటింట బిచ్చమెత్తేటిసామీ

13 పచ్చన్ని పచ్చన్ని పందీటిలోన వసుపూలు నూరేటి పనితలిద్దరు
నూరిన్నిపసుపెంత నునుపెంతనునుపు బోగిబోసిననీల్లు ఏరులైపారె
పేరుకు తగ్గటనిచ్చు మల్లిచెట్టు పుల్లపుల్లసినుకులొచ్చెపూసెమల్లెల్లు
రవ్వరవ్వగాలిసిరె రాలెమల్లెల్లు రాలిన్నిమల్లెల్లు రాసమరపోసి
రాసికిదగ్గట్టి బండెమరగట్టి అట్నుంచి ఆబండి దర్మారముపాయె
దర్మారం యీదిలో పూలమ్మోపూలో పూలూను యలఏమి
చెప్పరతొంబల్లి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ఆకుగెన్నరపూలు అరవైవేలు తొడిమిగెన్నెరపూలు తొంబైవేలు
అట్నుంచి ఆబండి సుబ్బరాంపేటకొచ్చె సుబ్బరాంపేట
యీదుల్లో పూలమ్మో పూలో
పూలూనుయలయేమి చెప్పరతొంబల్లి ఆకుగెన్నిరపూలు అరవైవేలు
తొడిమెగెన్నెరపూలు తొంబైవేలు యవరు కొననిపూలు
రాంసామి కొన్నాడు
రాంసామి చేతినుండి సీతమ్మోల్లోకిపోసె చీరెవరు కట్టిరే
బొమ్మ సీతమ్మ
బొట్టుమీద బాసింగం కట్టెరాంసామి కడిమియవ్వరు కట్టిరే
బొమ్మా సీతమ్మ
కాలుదొక్కి కంకనం కట్టెనెరాంసామి సీరెవరుకట్టిరె బొమ్మసీతమ్మ
సిరుసుమీద సిత్తాలు యగజల్లెరాంసామి రవికెవ్వరు తొడిగిరె
బొమ్మసీతమ్మ
రవికమీద నత్తాలు యగజల్లె రాంసామి

14 బంతులు ఆడరారే కాంతతో విరబాజి
కాంతులెల్లగూడి కమలపూల చెండ్లు
మోదమంతాగూడి మొదలిపూల చెండ్లు
మోహనాంగిచేత అందుకోర చెండ్లు
బంతులాడరారే కాంతతో విరబాజి
దరన గోర్లదిన్నెదాము యంకటేశ

15 పడకింటికి రావమ్మ రూపృనిదేవి
మీతల్లి బూదేవి మీతండ్రి జనకూడు
తల్లిదండ్రులమాట తగని మీరకుమమ్మ
నీమామ దశరతుడు మీఅత్తు కమసల్య
అత్తమామల మాట అతియ మీరకుతల్లి
గోవర్దనగిరిలోన గొడుగు పెయిబట్టి
గోపాలబాలుడమ్మ రూపృనిదేవి గోపాలబాలుడమ్మ
గోపాలబాలుడమ్మ లోలు శ్రీరాముడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



16 కాలెకాలె బండమీద యెన్నిలాయిలో
కప్పలక్క సమర్తమాయ యెన్నిలాయిలో
పుడతపొయ్యి పూర్లొసెప్పె యెన్నిలాయిలో
తొండబిక్క తప్పుటికొట్టె యెన్నిలాయిలో
నాగుపాము నలుగుతెచ్చె యెన్నిలాయిలో
పూడుపాంపూల్దెచ్చెయెన్ని లాయిలో
జెర్రిపోతు జడలల్లె యెన్నిలాయిలో

## మంగళం పాట

17 ఆకుతోటలోన వాకుకోయమంటె
ఆయాకుతెచ్చి సీనివాసకిచ్చి
మంగలాంబిదేరా యాదవాంబురారా!
పాకుతోటలోన పాకుకోయుచుంటి
ఆపాకుతెచ్చి సీనివాసకిచ్చి
మంగలాంబిదేరా యాదవాంబురారా
మల్లితోటలోన మల్లికోయుచుంటి
ఆమల్లెలుతెచ్చి సీనివాసకిచ్చి
మంగలాంబిదేరా యాదవాంబురారా
మార్గంతోటలోన మర్గంకోయుచుంటి
అమర్గంతెచ్చి సీనివాసకిచ్చి
మంగలాంబిదేరా యాదవాంబురారా

## పరస పాటలు

18 మాలపిల్ల మాలపిల్ల మానముకాదా
మాలపిల్ల సీరకడితె బలెయానముకాదా
సీరలు కట్టింది రొవికలు తొడిగింది వత్తుందొమడుగు
నానిసూసిన కంట్లో సూదులు పొడవ యేమిత్తాడంటా
యాలదానికి యాలదానికి మంట
నామనసుకొచ్చిన ముక్కాలురూపాయి రిబ్బనుకొనిత్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అగ్గిపెట్టికి అగ్గిపుల్లకి తిక్కపడిందె
వానిజేబులో వుండె జాడిబీడికి బొక్కపడిందె

19 ముప్పైఆరు కోడిగుడ్లు
మూడుముంతల సారాయి
దొబ్బిదొబ్బి తాగిరమ్మ
దోనికడుపు మామగారు
కోలుకోలన్నలే
చెలిమిరాయి మేలుమేలన్నలే

## హారతి పాట

20 ఆరతిగైకొనుమా సీరామచంద్ర
పచ్చలావారతి భక్తితోసేనిచ్చి
వంచెనా చేయకు వద్దనకుసామి
నారచీరలుకట్టినాతిని చెయిబట్టి
క్యాతిబొందితివయ్యా సీరామచంద్ర
కర్పూరవారతి కరుగోతగైకోను
కమసల్య వర్తతనయా సీరామచంద్ర

## తలుపు పాటలు

21 యెవరమ్మమీరు మాయింటనుండేటివారు
యెవరో మీరు తెలుపరమ్మ
నీలనీసుభద్ర నాసెల్లలయితె వాకిటానిలసిన కారనామేమి
వాకిటనిలసెనా సెల్లెలయితె వాకిటానిలసిన కారణమేమి
చిన్నాది నీపుత్రి సిరిమల్లెనీయవలెను పెద్దవాడు నాకొడుకూ
యేమేయేమే యామెమాటలు యింటివానీవు
యామెపలుకులు వింటివే
ఆమెకన్నె మనకు బందుగులున్నారా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అందరికి సమ్మతాయె నీవదినెకు సమ్మతాయె
నాబిడ్డనిప్పుడిత్తినీ నాపుత్రిక నిత్తినమ్మ
నాబిడ్డనిచ్చినానుమెచ్చి పెండ్లాడినాడు
సమ్మతిగా సూడమ్మ సెల్లెలా సమ్మతిగా సూడమ్మా సెల్లెలా

22 యెవరమ్మమీరు మాయింటవాకిటనుండేటివారు
యెవరో తెలుపరమ్మ మీరు విన్నపాలుచేయరమ్మ
గనుపతి గనుపతి గనులచ్చుమన్న వాలీసుగ్రీవులు
వారన్నతమ్ముళ్ళు అష్టదిక్పాలకులు వారంత షూడంగ
పురంతసూడంగ వారి కన్నతండ్రి నాదగ్గరకురాగ
నాపద్దుగెలిసింది నామరది తెలియ నాపద్దుగెలిపించు

23 వోయమ్మ మాయింటనుండేటివారు
వివరమెరుగక తెలుపరమ్మా మాకువిన్నపాలు చేయరమ్మా
కమలగాన పాలెన్నపును పంకనులుమీరే
సుబచర్యనీసెల్లెలినన్నా నెనూ సుబద్రనీ సెల్లిలినన్నా
వాకిలియేసుకవాట సంతాముతోనా
తెలియపరచరమ్మ మాకు తేటపరచరమ్మా సెల్లెలా
సిన్నదానిమనుకొన్నా సమ్మాతలేకున్నా
నిన్నెప్పుడడ్డగిస్తినన్నా నేనిన్నెప్పుడడ్డగిసినన్నా నేను
వోయమ్మ నీపుత్రుడు సామాన్యుడుకాదంటా బాపాలుసెప్పిరమ్మా
నాకూ ప్రేమలందరూ సెప్పిరమ్మా నాకూ
వాలికొక్కపగవారుపల్కెరు నామీదయీమాటమామీదుంచరాదమ్మా
సందుసందున నీపుత్రులు సామాన్యుడగాదంటా
బామాలందరూ సెప్పిరమ్మ నాకుప్రేమలందరు సెప్పిరమ్మానాకు
సందుసందున నాపుత్రుడు సామాన్యుడు గాదన్న
మాటామోదకరినీ అల్లుడన్న
అవునా యేలేయింటిలే యీవార్త సమ్మతామాయె
నా సకియ నీవేసమ్మతామయినట్లేసల్లా అయమ్మకిచ్చె
అయమ్మకన్నా సుట్టాలెవరు అయమ్మకన్న బంధుగులెవరూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సిన్నవాన్నిచ్చి నాకుసొమ్ములే యిస్తివన్న
యీమాటకుదుంచనన్న యీమాటయియ్యనొంచనన్న
పట్టంచుసీరలు ఒక్కొక్క శాల్వాలు బావగార్కి
యెయ్యివరహార సొమ్ములిస్తామమ్మ యేల్లకూ వుంగరాలిచ్చేము
పట్టాంచుసీరా లొదినకు శాల్వాలన్నగారికి కూచోను కుర్చీలు
తెత్తామన్న కొడుకపల్లెరములిచ్చేను
యిదుగో రండన్నలారా యెప్పుడు వస్తారనుచు గప్పనవాకిలి
తీసేనూగప్పన తల్పాలు తీసేను
మాగమాసమునాడు మంచీది ముహుర్తనా మనుచుపాంచాలి
నచ్చుత్రము పెల్లి

## జ్ఞాపికలు

1 అగరబత్తి-అత్తరు-పన్నీరు

2 గోపాలస్వామి—ఇక్కడ 'ప' హ్రస్వంగా పాడతారు

3 కట్టవస్త్రము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పెద్దమ్మస్వామి పూజ – కుమ్మరి నారాయణస్వామి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



# సామాజిక సంస్కృతి

## అ. పూజా పునస్కారాలు

జానపదుల పూజ అనేకరకాలు. చెట్టును, పుట్టను, రాయి రప్పను భక్తితొ పూజిస్తారు మూఢభక్తితో ఒక్కొక్క దేవతను పూజించే సమయం లో ఒక్కొక్కరకంగా తమ తను భక్తిని చూపిస్తారు. ముఖ్యంగా జానపదులు పూజించే దేవతలు గంగమ్మ, పెద్దమ్మ, చల్లాపురమ్మ, వీరతిమ్మమ్మ, నల్లలమ్మ, అంకాళమ్మ, శ్రీరామచంద్రుడు, ఈశ్వరుడు, అంజనేయులు, పోతలయ్య, చెండ్రాయుడు, బొడ్రాయి, నడూరిపెద్దమ్మ పడమటి ఈరన్న, కాటమయ్య మొ॥ ఈదేవతలకు మొక్కుబళ్లు కూడా చెల్లిస్తారు అనేకరకాలుగా కన్పిస్తున్నాయి. దేవతలు వరంఇవ్వకపోతే తిట్టేస్వభావంకూడా జానపదుల్లో కనిపిస్తోంది. మంగళవారం గంగమ్మ స్వామిని అదివారం వీరనారాయణస్వామిని పూజిస్తారు. పూజ ఒక్కొక్క దినం ఒక్కొదేవతకు రకరకాలుగా చేస్తారు. ఇక్కడ మంగళవారంనాడు చేసే గంగమ్మస్వామి పూజమాత్రం వివరిస్తాను. ఉరుము వాయిద్యం వాయిస్తుండగా పూజారి సుమారు 12 గంటలప్రాంతంలో దేవత ఎదురుగా బయిల్లో నిండుకడవ నీటితో వారనీల్లుపోసి మధ్యలో నిలబడి అన్నిదిక్కులకు తిరుగుతూ కుడిచేతిలో పూదుకడ్డీలు పట్టుకొని ఎడమచేతిలోగంటను పట్టుకొని వాయిస్తూ అన్నిదిక్కులకు మొక్కుతాడు. అపుడు ఉరుము వాయిద్యాన్ని రకరకాల ధ్వనులతో వాయిస్తాడు. పూజారికి పూనకం (పయిలోకి) రావటం వచ్చిన భక్తులు భయభక్తులతో అపూజారిని వేడుకోవటం వారికి ఆదేవత జరిగిన జరుగబోయే దినాల్లోని సంఘటనలను చెప్పటం జరుగుతుంది.

ఈ గేయాలు దేవతయొక్క రూపాన్ని ప్రదర్శించేవి పూజపాటలకు ఉరుము గతులకు వాయిద్యం లయనుగుణంగా వాయిస్తూ పాడుతారు.

ఈపూజ పాటలపై పరిశోధన జరుగలేదు. పూజలోపాడే గేయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



పరాకు పరాకు యచ్చరిక (1) పరాకు
మనవాలకించమ్మ (2) మావూరి గంగమ్మ
మనవాలకించమ్మ మా వూరి పెద్దమ్మ
మనవాలకించమ్మ మావూరి చలాపురమ్మ
మనవాలకించమ్మ మావూరి అంకాలమ్మ
మనవాలకించమ్మ మావూరి ఏరతిమ్మమ్మ
మనవాలకించమ్మ మావూరి నల్లాలమ్మ
పరాకు పరాకు యచ్చరిక పరాకు
మేలుకో మేలుకో వేగంగ మేలుకో
శివుని శిరసు (3) మీద వుండేటి పాలేటిగంగ
మల్లెసుకోనలో వుండేటి మూడవతర్రాలు
పన్నెండు అస్త్రాలుగల బాగీర్తి గంగనె
యిరవైనాలుగు అస్త్రాలు గలవమ్మ విపరీతి (4) గంగవు
ముందర మూపెడురూపుయనక యానాది రూపు
పగలు శక్తిరూపు రేయిసిమ్మమురూపు
నాదం ముంగాయినై వీపున వెనకు
శివాశివాయని శివగంటనాదంచెసేది మాదిబారంబు
మమ్మురకించు బారంబునీదే
పెద్దలకిచ్చినమాట పిన్నలకు తప్పనంటివి
పిన్నలకిచ్చినమాట సిసుబాలులకు తప్పనంటివి
మనవాలకించమ్మ కటకటదుర్గాలకాడ
కాసిండేది నీపాలకులు మోసేది నీచెరుగు
కట్టేది నీ వస్త్రము తినేది నీఅన్నము
నేనువాడినమాట అపద్దమనేవు
యెంగిలిగద్దవని యెంగిలిముద్దుపెట్టుకుంటే
వకనేలతల్లినేము వకవేలమరిసేము
కండ్లకావరముచేత మదమచ్చముచేత
నిన్నుమరచిమేని నిన్నుమరచిన వేలమదిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



చెప్పితిని ముందరబోతానని యనకలొత్తివి
యనక పోతానని ముందరొత్తివి
మనవాలకించవమ్మ శివగంగుమాలమ్మ
నీపూజసేసేము నిన్నుకొలిసేము
మమ్ముర‌చ్చించి కాపాడు నీకు దండమమ్మ

అర్థాలు;– 1 హెచ్చరిక

2 మనవి ఆలకించవమ్మ

3 శిరస్సు

4 విపరీతి

## ఆ. సామూహిక వినోదాలు

జానపదుల వినోదాలలో ముఖ్యమైనవి ఆసాదుల నృత్యం-కోలాటం ఉరుముల నృత్యం, గురువయ్యల నృత్యం, లంకీపు నృత్యం, నామాల సింగడు, తప్పెటగతులు మడిలి కుంచెల నృత్యం, పండరిభజన, చెక్క భజన, జడకోపులు. గంగిరెద్దులాట, చెంచునాటకం, దొమ్మరాట, సుగాలి నృత్యం, గొబ్బినృత్యం

రాత్రిసమయంలో ఆరుబయట వెన్నెల్లో చేసేనృత్యాలు అనేకంగా కన్పిస్తున్నాయి. వాటిలో ఆసాదుల నృత్యం, కోలాటం నృత్య విషయాలు మాత్రం ఇక్కడ వివరించడం జరుగుతుంది

ఆసాదులు హరిజనకులంలో ఒకతెగ. వీరిశక్తికథలు చెబుతారు. పెద్దమ్మస్వామికథ, అంకాళమ్మకథ ముఖ్యమైనవి. వీరు ముగ్గురుంటారు ఏరువాడే వాయిద్యం జవికిని కల్లుబాగాతాగి కథచెబుతారు. 'పెద్దమ్మ స్వామికి మేలుకొలుపు పాటలు పాడుతారు. వాటిలో ఆరింటిని పరిచయం చేయటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కోలాటం జానపదుల వినోదాల్లో ఒకటి. సుమారు ఇరవైమందికి పైగాపాల్గొంటారు. ఇది ప్రాచీన నృత్యం. వీరికి గురువుంటాడు. అయ్యవారు అంటారు. గురువు తాళాలు లయగాకొడుతూ మధ్యలో వుంటాడు. గుండ్రాకారంగా కోలాటగాళ్లు నిలబడతారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని మూరెడుపొడవు కల్గిన కట్టెల్ని చేతపట్టుకొని వుంటారు. వీరికి వుద్దులు అనిపేరు. (లోవుద్ది వెలుద్ది) వీరులోపలిభాగంలో కోలాటవేసేవారిని లో వుద్దులు వెలపలిభాగంలో కోలాటమేసేవారిని వెలుద్దులుఅంటారు. వీటిలోని రకాలను కోపులు అంటారు. తాళుపుకట్టి సెలకట్టి రెండుచిత్తారి, యెలుద్దు చిత్తారి, బిత్తరిచిత్తారి. పరమానంద చిటుకులు-ఐదుచిటుకులు-ముంగారి కోపు-బాలనారికోపు- తూగుడుకోపు- శివికోపు- బజారుకోపు రెడ్డివారికోపు వుద్దితిరుగుడుకోపు-ఘూడిగనారికోపు కోలాటలో 'తయ్యకు తద్దిమిత్త అనే పదం ఎత్తుగడకు ఉపయోగిస్తారు. నిలిపే సమయంలోకూడా ఇదేపదం వుపయోగిస్తారు. నృత్యవిన్యాసాలు అనేకరకాలు వెలుద్ది. లోవుద్దిలోపలికి బయటికి బిరబిరా తిరిగే సమయంలో చూడముచ్చటగా ఉంటుంది.

గేయాలు స్థానిక చరిత్రలకు గ్రామాల పేర్లకు, పందివేటకు, శృంగారానికి సంబందించినవిగా కన్పిస్తున్నాయి,

గేయాలకు తాళలయలు కంచుతోచేసినతాళాలు తక్‌తక్ గతిలో కట్టెలనాదం, గజ్జలసవ్వడి మాత్రం వుంటాయి.

<u>పూర్వపరిశోదన</u>;- ఆర్వీయస్ సుందరం తెలుగు కన్నడ జానపదగేయాలు అనేగ్రంథములో (పుట-163) కోలాటం పాటలు తెలియజేశారు. చిగిచర్ల క్రిష్ణారెడ్డి ధర్మవరం తాలూకా జానపద గేయాలు (పుట-87-103) కోలాటం పాటలు వివరాలు తెలియజేశారు.

వ్యాసాలు;— 1. కోలాట కిర్తనలు ఎస్ వి గోపాల్ అండ్‌కో-1948
2. కోలాటపాటల రూపురేఖలు డా॥ తూమాటి దోణప్ప- తెలుగులో కొత్తవెలుగులు-1972
3. కోలాటము— చక్రవర్తి — భారతి-డిశంబర్-1951
4. జానపద సాహిత్యసంపద-కోలాటపాటలు-ఎస్. గంగప్ప భారతి-మార్చి 1971

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆసాది నాగన్న,   ఆసాది చిన్నవీరప్ప,   ఆసాది గంగన్న,
కళాకారులతో రచయిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



# అసాదు గేయాలు

1 అమ్మకుమ్మగముకులానిద్ర మేలుకొనవె ఆదిసత్తి
అమ్మఏదమ్మ నీవరము యంతకాలముకాడ
యెక్కువైన దైవము మొక్కుతె వరములిత్తావంటివమ్మ
అమ్మకుమ్మ కోనేరు లోకులవదిరి పరవతము
యిూశురుని పురటలమ్మ అమ్మబుగబుగన తెల్లవారె
బూమండలం కదిలె దగదగన కోపము దనకొంటివమ్మ
అమ్మబుగతేటి రాములకు అరములపెట్టి బానములతోటి
నిత్యకల్యానమమ్మ బండారి ముగ్గులు సామాని రూపము
కొండాల కరినెలిగిత్తమమ్మ వారాది పరవతాలు వెలిగిస్తవమ్మ
చేతుల సెలకోల చెడలసుచ్చుల నీడరాతికి తెత్తుముదరనిపందిండ్లమ్మ

2 పూరికని వుత్తరాన మేకిదున్నల మేక పోతులు
కారుసున్నల కడవ బానము పందమైన నీలవేని
రెండు కొండల నట్టనడమీన పూరతలుపుల రానివాసముూరాసివమ్మ
రాముడులచ్చుమన్న భూములు భూముల్లతల్లివమ్మ
కొన్ని భూములేలిన సూతల్లివమ్మ

3 తిరనాలు పోయెద్దామా సాతేవలవల్లానల్లమ్మకు
తిరనాలు పొతురెు తిరునా మనయిల్లు
బానాలు పడుదుము యాటాలు కొడుదుము
భూమిరెడ్డోరియింట్లో యిద్దరిని నరుకుదుము
వక్కాలు సెల్లెండ్లు వందరూ కలిసిరి
పూలసెట్లకుపోయి తానాలు సేసిరి
పూలపానుపుమీద పండినారక్క

4 చూసుకోగంగమ్మ బీడలను వత్తంగా
అమ్మరావు గంగమ్మ ఆదిపరంజోతివమ్మ
బక్తులను కాపాడే పరంజోతవమ్మ
యూహాధికొకసారి యూకాశిపండగదినము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కంచు పురుములతోను కనకతప్పెటలతోన
సన్నమేళంబులతోన కదలి కదలిరావమ్మ
కలిసిమెలసి పోవమ్మ శివగంగ మాలమ్మ
అమ్మరావు గంగమ్మ ఆదిపరంజోతివమ్మ
నీవెడలు పూజకు దరశనమమ్మ నీసేవకు వందనమమ్మ
భక్తులను రక్షించె శివగంగ మాలుమాగంగుమాలు

5 భూములమీదాచ్చినావమ్మ నీవు భూలోకమాతవమ్మ
రాసులు యెక్కినానమ్మ నీవురడగూత తీసినావమ్మ
మావూరిపెద్దమ్మవమ్మ నీవు రేనుకా పరంజోతివమ్మ
బల్లారిలో వుండేటి బల్లారి దుర్గమ్మకు తెత్తుము టెంకాయల బండ్లు
నీకుతెత్తాము గండదీపాలు మావూరిపెద్దమ్మవమ్మ
గూగూట్లోవుండేటి గూగూటి కుల్లాయిస్వామికి తెత్తుము
టెంకాయబండ్లు నీకుతెత్తుము చక్కెరబండ్లు
ఆదోనిలోవుండేటి ఆదోనిమల్లమ్మ తెత్తుము టెంకాయబండ్లు
నీకుతెత్తుము గలముగుత్తలు
తాడిపత్రిలో వుండేటి తాడిపత్రి చింతలరాయునికి తెత్తుము
టెంకాయబండ్లు నీకుతెత్తుము దనపాడిపండ్లు
ముదిగుబ్బలో వుండేటి ముడిగుబ్బ మరిటలమ్మ
మల్లికొండలో వుండేటి పోతలయ్యకైన తమ్ముడు పోతలరాజుకు
తెత్తుము టెంకాయబండ్లు నీకుతెత్తుము యాటబానాలు
నల్లమలలోవుండేటి నల్లమలల్లోని లేసునికి తెత్తుము
టెంకాయబండ్లు నీకు తెత్తుము దవనాపందిండ్లు
సానేవల వుండేటి సానెవలనల్లలమ్మకు తెత్తుము
టెంకాయబండ్లునీకు తెత్తుము యాటబానాలు
కదిరిలోవుండేటి కదిరి నరసింమ్ముకు తెత్తుము
టెంకాయబండ్లు నీకు తెత్తుము దవనపుదిండ్లు
ధర్మారంలో వుండేటి దర్మారం రాములాకు తెత్తుము
టెంకాయబండ్లు నీకు తెత్తుము దవనపుదిండ్లు
నీమాయ కనలేముతల్లి మేమునిజమాడలేము తల్లి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



6 యేడేడుమేడలు విడచికంచు దీవకమేడేవిడచి
కలియంపుది వకమేడేవిడచి యిత్తలిది వకమేడేవిడచి
యినపది వకమేడేవిడచి రాగిదీ వకమేడేవిడచి
రలియంపది వకమేడేవిడచి యెండిదీ వకమేడేవిడచి
బంగారుది వకమేడేవిడచి అన్నిడిచిపాయరగంగమ్మ
వీరన్నరామన్నగౌరు పాయనె గండుమలకమ్మ
తల్లినీ యల్లమ్మను విడచి తండ్రిని జమదగ్నివిడచి
వత్తను జలగన్నిడిసి మామను గౌతన్నినిడిసి
వన్నను పరుసురామున్నిడిసి వన్నాజంపాన్నినిడిసి
వన్నఒటికిలాతున్నిడిసి వాడుతున్నిపడుసాల్లు నిడిసి
వూగుతున్న వూయలిడిసి యుఃమవారినేసమ్మనిడిసి
కోమటివారి వన్నమ్మనిడిసి అన్నలిడిసి మలిన్చెట్టు
యంబడి పాదుల గంగమ్మ

7 జయజయ మంగలం రామసుబమంగలం ॥జయ॥
పుట్టలోనపుట్టి పుట్టలోనపెరిగి
పుట్టలోపట్టుచీర మరగట్టి
రకతవన్నెల వడిబాలు కట్టుకొని
తరలొచ్చెసీతమ్మ తలనాలుక ॥జయ॥
తెల్లాచీరాగట్టి తెల్లరవికాతొడిగి
తెల్లబాకులకట్ల చేతబట్టి
తనుకుతనుకున మెరిసేటి
తనుకు పాపిటిబొట్టు
తగునమ్మమేటి కోర్లపెద్దమ్మకు ॥జయ॥
పచ్చచీరగట్టి పచ్చరవిక తొడగి
పయ్యోల్లబండారు బొట్టుపెట్టి
అంగతుల సెలరేగె అవునెయ్యిపోసి
అకాశదరినమ్మని కారతీ ॥జయ॥
యిరపాచ్చి బల్లారి యిదుగ్రామ దుర్గాము
అంచనాగూడూరి ఆనెగొంది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



ముద్దుజగడముకాడ ముద్దుచౌడమ్మ
ముద్దుపెద్దమ్మతమ్ముడు పోతలారాజు
చెల్లిలీచౌడమ్మ చెల్లిలి నల్లాలమ్మ నికేరతి ॥జయ॥

## గేయాలు

### తాలుపు కట్టె

1 బతికానన్ని బాలేనని సుంచుమిద్ది కట్టించుకొంటి
సుంచుమిద్ది పెంచలాయె మాయన్న పల్లెన్న
చూసెవాడికి యేడికాయున్న
బతికానని బాలేనని కుంటసేను యిత్తుకొంటి
కుంటసేను గుకగుపండె సూసెవాడికి యేడుకాయెనన్న
వక్కకాడి యెద్దులిత్త వక్కన్ని జీతగాన్నిత్త
యేరెటన్ని బూములిత్త చావకుండ బారమిత్త
వక్కకాడి ఎద్దులొల్ల వక్కన్ని జీతగానొల్ల
యేతేటన్ని భూములొల్ల సావులిచ్చి సాగనంపు
మాయన్నపల్లెన్న సావులిచ్చి సాగనంపు
గుండముతోగి వన్నలారా గురువుకు దండము మీకొక్క దండము
నాలుగుమూల్ల సదరముసేయండి నట్టనడుమ న దేవతలందరు
మంచులోకొట్టిన మామిడిమొద్దులు కత్తిరించిన కానగమొద్దులు
వుత్తరించిన వూడగమొద్దులు సంతతోపైయి చింతమొద్దులు
తోలించన్న గుండములోకి నువుతొలించవన్న
కొత్తబాట కొత్తగంప యక్కడపోతవు చిన్నాగులమ్మ
బుక్కపట్నం సంతతావులు గెలిరినోములు నోమనుపోతాను
ముత్తిమంతా పొద్దులేదన్న మల్లెలాకుపోయినబండి
మీరుట్ల కనములో యిరిగింది నన్నుగన్న బావలైతేనీ
పెదనాగిరెడ్డి మాడకాని మల్లికానిపంపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోలాట బృందం - నిండు చిత్తారి కోపు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



2 యట్లామరతునమ్మ నేను రంగన్ని ఏమనితల్తునూ
యీగంటికాడ వూరేగిటికాడ మంచుడిబావి నీల్లకాడ
పట్టెమంచము పానుపుపైన పక్కబెట్టి నేపండేతలికె
అట్లెరంగడు మతిలోకొచ్చి రెట్టబట్టి రాయతీసినట్లుంది ॥యట్లా॥
బద్దలాపురమోడీ బలిజోల్ల చిన్నోడు బల్లారిపేటకు
వాడుబేరంపాయ వక్కబేరంపాయ మూడుబేరంపాయె
ముక్కరాజేయించి ముత్యాలుచుట్టించి ముంగేముక్కురా పెట్టించే
రాగితేలిందంటివే మంగీ రాలేదు పొమ్మంటివే
సత్తుతేలిందంటివే మంగీ సరిపాయ పొమ్మంటివే
రొడ్డోరియింటికి బొడ్డుసావిటి కాడ
బోగమాటాడిత్తిని బొమ్మలాటాడత్తివి
నాశీతిరూకిత్తిని నిన్నుపొగడిత్తినే
అదినీకు తెల్లేదుగా సంతోసపల్లేదుగా
యీపొద్దుకవిలొంతు రేపుగూడొంతు
గూడపోసి యింటికొత్తె అంటాపన్నానంటివే
మంగీ అంటరాదు పొమ్మంటివే యంతప్పుడుదానవే
మంగినుమయంత మాదరచేదివే

3 పోతుందిరా ఫిల్లపోతుందిరా
సింతపువ్వ జాలపిల్లి పోతుందిరా
నల్లగుట్ట కనములోన పిల్లపోతుందిరా
యర్రరాతి కి[illegible] సిక్క కుండ పోతుందిరా
ఏడుగురికి సిక్క కుండ పోతుందిరా
గుంటిమిందద గుంటికాడ పోతుందిరా
దానిగురుతైన తెలియకుండ పోతుందిరా

## సెలకట్టి

4 యాపూరయా మంది యాపూరయా
పరబమ్మమునిరుమానికు యాపూరు
రాసంగ రాసంగ రానూరయా
రాయితట్టు రాయిశంటూ నిలబడయా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దుసరతీగలు మాదిజూబూరయా
కనముకిందుండే మావూరు
కనవచ్చు కనరాదు మావూరు
కందిమల్లయపల్లె మావూరు ॥యావూరయా॥
సాలుతప్పకుండా సంపంగి వనము
సాలుకె నూరుకోల్లు దిగినాయి
కొట్టించిరి కనకతప్పెట్లు
పట్టించిరి సన్నాయిమేలాలు
బాపనయ్య కోన్ని తూకమేసిరి
పక్కనా పదిమంది పట్టీయెత్తిరి
నడమాన నలుగురు పట్టీ యెత్తిరి
యనకాల యేడుగురు పట్టీ యెత్తిరి
గాజురెక్కలకోడి పైకిలేసింది
బాపనయ్యకోడి పైకి లేయదు ॥యావూరయా॥

5 యింతలుగింతలు సేత్తివిగదనే యిప్పమాను
సందులు బొందులు తిరిగితివి గదనే సంద్రమాను
నువుకూతలు గీతలు కూత్తివి గదనే కూటికిమాను
నువునెరవాదయితె నాతోసెప్పు నేరడుమాను
నీకుముందిరికొత్తె నాతొసెప్పు మునగమాను
నువుమాట్లుగీట్లు వంటివిగదనే మామిడిమాను

6 కూకుండెసినదాన కురుల్లుకుంటాడు
కులకొద్దు నీవెరమె సిన్నోడ యిదుగోదుర్గం దగ్గర
ఒక్కనా పాపిటిదీ పక్కగా పాపిటిది
సుక్కబొట్టు సిన్నాది పక్కనొత్తుంది సూడరా
దాన్నేల పిలిసేవు ఓన్నోడ యిదిగో దురాము దగ్గర
నిలిసిరాకట్టుకోని నీటుగావత్తుందో అడగర
అపాపను నాపానం బోతుందగరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మాబావవత్తాడు ఏమితెచ్చినాడు అడగండర్రా
మాబావను నాకుపుట్టి పోదామనొచ్చినాడోవడగండి

7 పోతానుమామా నేసంతాకు పోతాన్‌మామ నేపోతాన్ మామ
వద్దుపిల్లా పోవద్దు పిల్లానువు పోవద్దుపిల్లా
ఆదివారం సంతాకుపోతే పిల్లానువు ఆకులోల్లపాలైతావు ॥వద్దు॥ పోతాను॥
సోమవారం సంతాకుపోతేపిల్లా సాకలోల్లపాలైపోతావు ॥వద్దు పోతాను
మంగులారం సంతాకుపోతేపిల్లా మాదిగోల్లపాలైపోతావు ॥వద్దు॥
బుదవారం సంతాకుపోతేపిల్లా బుడబుడకలోల్లపాలైపోతావు ॥వద్దు॥ పోతాను॥
బేత్తువారం సంతాకుపోతేపిల్లా బెత్తీలపాలైతావు ॥వద్దు॥ పోతాను॥
శుక్కురారం సంతాకుపోతేపిల్లా శూదరోల్లపాలైతావు ॥వద్దు॥పోతాను
శనివారం సంతాకుపోతేపిల్లా శెంచోల్లపాలైతావు ॥వద్దు॥ పోతాను॥
దర్మారం సంతాకుపోతేపిల్లా దాసరోల్లపాలైతావు ॥వద్దు॥ పోతాను॥
అనంతపురం సంతాకుపోతేపిల్లా ఆకులోల్లపాలైతావు॥వద్దు॥ పోతాను॥

8 ఆటాదిరాబొమ్మ లాటాదిరా
తీటాదిరా కొత్త చీటాదిరా
యేటంటిరమ్మని బీటంటివచ్చింది
దొల్లోపినా బీటి పల్లీదిరా ॥ఆట॥
గాడుపట్టిన గాండ్లోల్లాటపెట్టింది
యిప్పమానిక్కింద రెప్పలేగేసిందిరా॥
యిప్పతయిరిగాల వల్లీదిరా ॥ఆటా॥
చెరుకుపచ్చలతోన చిల్లాటమాడింది
చెర్లోజానకం పిల్లీదిరా ॥ఆటా॥
దొడ్డెకిరమ్మని దుడ్లని పీక్కుంది
దొడ్డదీర నడిమిదొడ్డిదీరా ॥ఆటా॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రమ్మనిసెప్పింది రాల్లతోయేసింది
రంకుదీరా రాపతాడుదీరా ॥ఆటా॥

9 యేమిరాసెనమామా పాతానంటావురా
యాగటిసేసి యేలుకుంట్లకు పాతానంటావురా
గుడ్డనక గుసురసక పాతానంటపురా
సముర్నక సల్లనక పాతానంటపురా
మల్లేనివల్లె గెడ్డాములో మున్నాల్లనిద్దరా

10 రామనా బీమనా రామనాబీమనా రాతిరొక్క కలనుగంటినో రామన్న
వుత్తాకలాలుగంటి నక్కానివనుమంతుడయ్యి ముట్టడేసెమానలంకను
వద్దువద్దురామనా బుద్ధిగలరావనా వారితోటి వైరమొద్దురావనా
పచ్చతరమనివాడు పదిబార్లతోకవాడు పైనవచ్చెమానలంకకు వద్దు॥
యర్రతిరమనివాడు యెయ్యిబార్లతోకవాడు యెగిసివచ్చెమానలంకకు
వద్దు॥

## ఐదు చిటుకులు

11 రాజరాజరాజ పానన్నాతా సామిపానన్నాతా
రాజునే దయలనుతొలుతవుయ్యా
యక్కట్నుంచో వక్కరాజువచ్చె నాసామివచ్చె
పేరపేర ఓబ్రాబొమ్మడయ్యా ॥రాజా॥ రాజును
వాడితేను తప్పానిరాజును పల్కిక్షేమమ్మంటానడిగినాడు ॥రాజా॥
సత్తిమైన అరిచ్చంగుదలోన వక్కబారునిడిసి
యేన్నిగ్గిసెక్క గవ్వమీటినంత దానమిమ్మంటానడిగినాడు ॥రాజా॥

## యాడిగనార కోపు

12 నాపేరు మల్లన్న నాదిరేకలకుంట
నగురేమన్నాడు మల్లన్నటంకముల జేరినాడు
తనపేరు తెగజెప్పినాడు మల్లన్న నందిమాలజేరినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


పొద్దుటూరికాడ పల్లెటూరికాడ కామటోరికమ్మకుప్ప
కోయించినాడు మల్లన్న చెట్లకే కట్టించినాడు
యెద్దడుగు కనములో యేడుగురు జవాన్లగొంతులు కోయించినాడు
మల్లన్నగుట్టకు కట్టించినాడు తనపేరు మల్లన్న తెగజెప్పినాడె

13 వద్దంటె సేత్తివిగదనాయిన్నా యెద్దట్ల పెండ్లామును
నన్నాడతొక్కుతుందో పిల్లల్నాడతొక్కుతుందో ॥వద్దంటే॥
సందకాడపోతుంది సగిరిపొద్దునొస్తుంది
పుట్టిమింద పెట్టమంటె జుట్టుమింద పెడుతుంది ॥వద్దంటే॥
పొయ్యిమీద పెట్టమంటే పొంతమీద పెడుతుంది ॥వద్దంటే॥
కూడుగీడు పెట్టమంటే గుండ్రాయి పెడుతుంది ॥వద్దంటే॥

## పరమానంద చిటుకులు

14 తానతందనాన తందాని తందనాన
గురుగుపూసె గురుగుకాసె గూనిపల్లె రామిరెడ్డి
మల్లిపూసె మల్లికాసె మలిని బయటియెరికలరెడ్డి
కొత్తకోట కులుకాయి ఘాముదుర్తి పాలికాల్లు
అగ్గురారం గుడికాల్లు మంచిమంచి మొనగాల్లంత
పందియాటలెల్లినారు
తెల్లవార్లు కవిలితోలి యిడుపొద్దుయింటికొచ్చి
యెద్దుల్నికట్టేసినాడె యర్రజొన్నసొప్పవేసే
రామసామి రచ్చకొచ్చె
ఏడుమూల్లవల్లవాడు బాడిచ్చిపరసినాడు
పక్కపెట్టి పండినాడు యర్రగొండదాడిలోన వేగున్నియంకట్రాముడు
ఏమంటాను పలికినాడో ఛేవరా యెరికలరెడ్డి పందిలేసిందంటాడు
కూతలాడేసినాడు దిగ్గునాలేసినాడు యింటికొచ్చినాడు
యెండికట్ల బందుకడ యెత్తిబుజానపెట్టినాడు
యిల్లువాకిలి దాటగానే యిల్లాలే తుమ్మినాది
తలవాకిలి దాటకానే తమలపాకులనేలపడె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సందులోకి వచ్చేతలికి నమ్మోడొకరెదురాయె
వూరవాకిలి దాటకానే వూరపిల్లులడ్డమాయె
దున్నిన్నిచేనులోన దుప్పిఒకటి యడ్డమాయె
పాసిన్నిచేనులోన పాముొకటివడ్డమొచ్చె
యర్రనీల వంకలోకి యెదిగిపాయ ఎరికలరెడ్డి
యర్రకొండదాడిలోన ఏగున్న యంకట్రాముడు
వచ్చెరో వో యెరికలరెడ్డి పందివచ్చెనంటానే
కూతవాడ ఏసినాడు యెండికట్లు బందుకీడ యెత్తుబారుకేసినాడు
తొలియేటుకొట్టినాడు తొలిఏటు తప్పాయె
మలిఏటు కొట్టినాడు మలిఏటు తప్పాయె
యర్రకొండధాడిలో ఎగున్ని యంకట్రాముడు
ఏమంటాని పలికినాడు ఏలరా యెరికలరెడ్డి వాడదానివైతివిగదరా
గనుమైన యెరికలరెడ్డి గాజులన్న తొడుక్కోరా
సింగారమైన యెరికలరెడ్డి చీరైనా కట్టుకోరా
బజారులంజవై ఓసిత్తన్న కుట్టుకోర
యెండికట్లు బందుకాడ యెత్తినాలకొట్టినాడు
పారిపోయిన యెరికలరెడ్డి పందిమీదకరుసుకుండె
పందిరాజుమిందబాడె యెరికలరెడ్డి కిందబాడె
యర్రకొండదాడిలో వేగున్న వెంకట్రాముడు
యెదిగొచ్చి వేటు బల్లెముయిసిరినాడె
పంధిరాజుకు తప్పాయె యెరికలరెడ్డికేటుపాడె
ఏమిరా యంటాృముడు మోసగూర్తముచేస్తితిరా
పందిరాజు ముందుపాయ యెరికలరెడ్డి యనకలపాయ

15 పోతులయ్యా కందిపోతులయ్యా
వూరుకుండేదేందిరా వూగేలాడేందిరా
కాల్లిసందురేందిరా కమ్మికుండేదేందిరా
వూరకుండేదెనుమురా వూగులాడేసండ్లురా
కాల్లిసందుది ముంతరా కమ్మికుండేదిపాలురా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



## రెడ్డివారి కోపు

16 కోలన్నయాతాము కోడెవవతులారా
తాలమృదంగా వీన దత్తయదీమియనే
ముద్దులుగులిపేటి వుద్దితిరుగుడుకోపు
పెద్దలందరూగూడి రద్దాగవేతురాట
వుద్దులుద్దులుబట్టి నడ్డీనిలుచుకోని
వొద్దుగట్టైముమీద రొడ్డోరికోపులేసె
అందముగలదయ్యా ముందరొంటియనెడి
పొందుగచూడ మానందిలోన లేదయ్యా
జెత్తారుమల్లును జెలశ్యాలనుకట్టి
బల్లెబాటువేసిమెంతొ చెలియా కోపువేసె
దరనుశ్రీసుబ్బరాంపేట రాముకరునచేత
జెడిమికాబట్టి తాల్లు జడకోపులేతురంట
17 యవ్వాడెకోలన్న వేసేదెవ్వాడే
యవ్వాడెకోలన్న యవ్వాడెతాలాము
యవ్వాడెవాడు జవ్వనిపుడే వాడెవ్వాడె
కంచుమేటినట్టి కంటాముర్రాగము
పొంచిపొంచి కడులు పొనివ్వాదె
అల్లిబల్లిగను అడుగులు నాట్యము
పిల్లోల్లకు సెప్పె ప్రేమగరుగు వాడెవ్వాడు
వందము తెలికిలో పొందుగకరుని
ముందుగకాసేటి ముద్దులమనముండె

## నిండు సిత్తారి

18 ఆనందమానంద తానందునా శివా
తాననేమూలం జ్యోతందునా
కామదున్నానిబట్టీ తెచ్చితీరలింగా
అంబముందర బలిపెట్టితీరా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


యేడుగొర్రెలు బట్టి తెచ్చితీరాలింగ
అంబముందర బలిపెట్టితీరా
అండాండమూనె తప్పెటాకరముగజేసి
వుండాలచుట్టి నిలుచున్నాడురా

19 దనముపోయి ఋణమాయే దానవాంతక గోపబాల
పన్నెలాడి వెన్నెలాలో సన్నజాజుల పాన్పుపైన
కురుటదివ్వి మరులుగొలుపు దిరులునాపకరించెనకటా
యింకఏమిచేయువాడ దిక్కులేరె దైవమా
పంకజాచ్చి నమ్మినందుకు వంకపాలుజేసెనయ్యో
బోగజనిత రోగబాధ రాగరోగాతిశయంబు
రాగదీయనీతిని నిలుపమోము జూపదాయనకట
చింతతీసుపాదమున దానిచెంతకు పోవనయ్యో
పంతమేల పరమపురుష సంతసింపు మాధవా

## జడకోపులు

20 దూరెదూరె తందన్న పెల్లమీ పాపడతనె తానందనా
దూరువాడందొక్కచోట దురగలచిందొక్కచోట
దూడదానికొప్పమీద దుంకినదొక్కచోట
దూరుబాయి దుగ్గాంచెరె వాడుపోయిదానిల్లుచేరె
వానికంటె పెద్దవాడు నిప్పుల నిడిగల్లుచేరె
కుంటసేను దంటుతీపు కూనినీచుట్టాంతీపు
వాడువుండేది గంటసేపు వాడినాడంటెంతతీపు

21 పోతుందిరా జానపోతుందిరా
పోకవనము దాటిపోతుందిరా
వకన్నియింట్లోసి ఒకన్నిబయిటేసిక
వకన్నితోలుకోని పోతుందిరా ॥పో॥
యువర్నియింట్లోసి యువర్నిబయిటేసిక
యువర్నితోడుకోని పోతుంటివే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గడిమాను యింట్లోసి తలుపూలుబయిటేసిక
చెంబూను తీసుకొనిపోతుంటి రామానుపోతుంటిరా
వకన్ని కిందేసిక వకన్నిమిందేసక
వకర్ని పక్కలేసక పండింటినే
మంచాముకిందేసక పానుపుపైనేసక
బాలున్ని పక్కలేసుకోని పండింటిరా
వకనికి కాలిచ్చి వకనికి చేయిచ్చి
వకన్నిమీద నేను వొరిగింటిరా
యవనికి కాలిచ్చి యవనికి చేయిచ్చి
యవనిమీద నీవు వొరిగింటివే
కంసలోనికి కాలిచ్చి గాజులోనికి వేయిచ్చి
వడ్డేనిపీటమీద వొరిగంటిరా మామావొరిగింటిరా

22 యింతులారా రారే యూనగలూరి కాంతామానిని సూడరే
సంతసంబగు రంతరంబులు చింతలెల్లను విడచి
దానంతపడుచును వేగనామె సంతపేరెదంతగనులు
దనదానములు వాడిగగ్గిన శూరులు వేడుకచేతను
ఆడికెవారాలు జోడుపోతులుపెట్టి జాగానేమొక్కుతూ
కోడెకాండ్లును కోలాటిపదములు పాడుచును కోలన్నలేయుచు
నేడుమమ్ము కాపాడమని అతివేడుకతో కొలుచునువారలు
చిల్లారవస్తువులు చూచితే మనసుతెల్లారె చెప్పాను
కోల్లమేకపోతులు కల్లుకడవలు బలిపిల్లలతోచాలు
చల్లానితల్లికి వల్లనాచురువెల్ల మల్లెలు
మల్లెలును చేయించి విరులచే పల్లకీలోనుంచి
జలదికి యెల్లదీసిరి యెల్లజనులు
దేశదేశము వారాలు అపడాలగాచేసి పొందినా వారాలు
నాసిగామూడు పూవులుతీసుకతేగానే బాసురాంగికడకు
బక్తితోనివ్వడు కాసికాపురి కందనూరు
దేశములో నివాసులగుచు దాసులము దయచూడమని
అతివేడుకతో కోలుచున్నారమలు
పన్నారపు బండ్లాను హేమముచేయుచున్నారటి కండ్లూను

Forwarded Free of Cost And With the Complements of the Department of Education, Government of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri


పన్నూగచెయరాని పార్వాతికన్నాను మిన్నయగుచు నిలుచున్న
మారెమ్మకు
చెన్నపట్నము కంచి తిరుపతినున్నవారలు పయినమయితె
వన్నెగలమని భూషనామములన్నీ పెట్టియున్నవారట
బేరిమృదంగములు వాద్యములచె బోరుగొల్చుచున్నారు
దారునియినగవాలి నడివీథిలో పేరుగావిలచిన
వూరిపెద్దలకు సారసాచ్చులంతగూడి
సరవిలో స్నానంబుచేసి మరకతను మానిక్యములచే మంగలారతు
లిచ్చివారట

23 పిల్లగా పిల్లగా వోరోరిపిల్లగా నాజోడుపిల్లగా నాముద్దుపిల్లగా
నెబోత నావూరికి గుత్తికొండ పత్తిసేనులో
నమ్మిచ్చి తోలకొత్తి వే బొంకించి తోలకొత్తి వే
గొల్లోల్లపిల్లదాన్నిరా దండాన సీరలంటివే
కట్టేవారు లేరంటివే పెట్టాన సొమ్ములంటివే
పెట్టేవారు లేరంటివే మావిటివి మా వూరిలో
మారెమ్మ తిరనాలురా నెబోతమావూరికి
మావిటీకి మావూరిలో సత్తెమ్మ తిరనాలురా
నేబోత మావూరికి నాదండ నాకివ్వరా
ఎద్దడుగు దాటివ్వరా యర్రకనుము దాటివ్వరా

24 కిలకిల నగినావు లచ్చుమన్నదేవుడా
నవ్వినా కారనంబు తెల్పవయ్యా
నేనందుకు నగలేదన్న య్యారాగవా
ఇంగొక్క యిదాస నగితినో
పున్నమానికింద పచ్చిపలికెనాని
పోకరంపునాగులు నగితిని ॥నే॥
చిక్కులుసెట్టుమీద చిలకపలికెనాది
నీహారంపు నగూలు నగితిమి ॥నే॥
అరటిచెట్టుమీద అమసపలికినాని
ఆహారంపు నగూలు నగితిని ॥నే॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



25 కోలుకోలన్న సెలియా మేలుకోలన్న దిందరి
కలియకొండలు సైకమబ్బులు అవలకాసె అన్నలారా
మూడుకదుపులా మేసినావుల ముందరగెడి మందలమ్మ
పచ్చిగెడ్డి పాలగెడ్డి అడవిదునరా తాటిగెడ్డీ
అద్దుగా బల్లపినర అలుము అగ్గిపంకన నీల్లుతాగి అడైమల్లైఅవులన్నీ
పోవద్దే మేటితరుపా పలములన్నీ పాడుచేసెవు
పూరకొండ పెద్దపులి ఏటిమిందరారు నిల్వా
తాలసచ్చిన సావవల్ల ముక్కునొచ్చినసాయువల్ల
పులినోటబడితెరన్న పున్నెలోకము కలుగునన్న

## యెలుద్ది సిత్తార

26 రావనా రావనా రావనా విశేసునా రాతిరొక్కకలను గంటినోరావనా
వద్దు వద్దు రావనా బుద్దిశాలిరావనా బుద్దులుండే భూములేలెమూ
సీతమనకు తోడబుట్టు శీరాములు బావమరది
వారిసీతనారికిచ్చి వారికి దండాముపెట్టి
మానలంక ఏలుకొందుము రావనా
మూరాడు మూతివాడు బారాడుతోకవాడు
బారితీరె మానలంకకు రావనా
యెండితెరమనివాడు యెయ్యిబార్లతోకవాడు
యెగిసెవచ్చె మానలంకకో రావనా
పచ్చతెరమని వాడు పదిబార్లతోకవాడు
పైనవచ్చె మానలంకకో రావనా
కాలిలోటి కంచుమెట్టి కంచుమించులాయెపాయె
కానిపాని కాలనుగంటినో రావనా
అరితిలోని నల్లపూస అదినేసెనాలబాడె
అన్నికాదికాలమాంతె నోరావను
సేతులోటి నల్లగాజు సెదరి రెండొప్పలాయె
సేటుమారి కాలనుగంటినో రావనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



# నిండు సిత్తారి

27 పుట్టింది సుబ్బరాంపేట తుమ్మిద లాయిలో
పెరిగింది సుబ్బరాంపేట తుమ్మిద లాయిలో
రాయవే గరిగన్నయింట్లో తుమ్మిద లాయిలో
యిాములందవోవలప్ప తుమ్మిద లాయిలో
తలారి బుడ్డోడే తుమ్మిద లాయిలో
తనుతాను తమ్ముడు తుమ్మిద లాయిలో
రెడ్డిపల్లి సమ్మతులోన తుమ్మిద లాయిలో
ఆతప్పయ్యగారి పల్లికలదు తుమ్మిద లాయిలో
తిప్పయ్యగారిపల్లిలో తుమ్మిది లాయిలో
రెడ్డిపల్లి నారాయనరెడ్డి తుమ్మిది లాయిలో
యాడాదికొక్కసారి తుమ్మిది లాయిలో
ఎక్కువైన వుగాది పండుగ తుమ్మిది లాయిలో
మటమటమధ్యాన్నము తుమ్మిది లాయిలో
మంగులారము దినమునాడు తుమ్మిది లాయిలో
పంది పదను పావలంట తుమ్మిది లాయిలో
పాలిగాళ్లకు జావులేమె తుమ్మిది లాయిలో
సుట్టుసుట్టుపలెలాకు తుమ్మిది లాయిలో
జావులేమె రాసినాడు తుమ్మిది లాయిలో
తనుతాను తమ్ముడు తుమ్మిది లాయిలో
తుమ్మలప్పకు జాబులేమెరాసినాడు తుమ్మిది లాయిలో
జావులట్టుచూసుకోని తుమ్మిది లాయిలో
యిద్దుయిడిసి యింటికొచ్చె తుమ్మిదలాయిలో
యెంతికొప్పిలవే వ్యానీళ్లుకేసి తుమ్మిది లాయిలో
పగిడికొప్పిలతోన పాటుమరపాపిటితీసి తుమ్మిది లాయిలో
సీకాయియానెకళ్ల ,,
సిరిసొప్పనొంటవారి ,,
జాజికొమవాలి కల్ల ,,
సంపంగివానూని ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



జలజారి బండకెల్ల తుమ్మెది లాయిలో
జలకమాడెవో వల్లప్ప ,,
బాదపువలసెడ్డి సవడు ,,
బిగువమీద తొడిగినాడు ,,
కాసిమిండ కాసిపోసి ,,
రేనిమంత ముడివేసి ,,
రేనిమంత ముడిమీద ,,
ఆవకాయంత ముడివేసి ,,
ఆవకాయంత ముడిమీద ,,
తమలపాకు ముడివేసి ,,
వంటిరేకు రుమాలు ,,
సుంగులిడిసి కట్టినాడె ,,
పుల్లిపూవల దావతులు ,,
వల్లిబట్టకేసినాడె ,,
మాదిగింటికి పోయినాడె ,,
తప్పిటోన్ని పిలవనంపె ,,
కొట్టించె యినప పలక ,,
సకనంపు సన్నయింటి ,,
మొక్క భుజానపెట్టె ,,
మచ్చరంపు మలబాకు ,,
మొల్లోన జెక్కనాడు ,,
యిల్లువాకిలి దాటతలికె ,,
యిల్లునాలి తుమ్మినాది ,,
తలవాకిలి దాటతలికె ,,
తనుకొడుకు తుమ్మినాడు ,,
యిరుగుపొరుగు మాటవినడు ,,
యిదులోకిరాక తగిలె ,,
పిడికిటాకులు నేలబాడె ,,
బయిలెల్లి పోవతలికె ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బొపనముండ లడ్డమాయె ,,
పూరువాకిలి యెల్లతలికె ,,
పూరపిల్లులడ్డమాయె ,,
సేనిమేరకు పోవతలికె ,,
సెవ్వుల కుందిలడ్డమొచ్చె ,,
కనికిరాళ్ళ మొరుముకింద ,,
తప్పిటోన్ని యిడిసినారె ,,
గుండ్లకుంట సాలులోన ,,
తెల్లగుత్తి పాదలగలవే ,,
తెల్లగుత్తిపాదలకాడ ,,
తెల్లనీళ్ళ సెలిమిగలదు ,,
గుండ్లకొండ్లసాలులోన ,,
లేపెరన్న పందిరాజును ,,
పారిపోయె పందిరాజు ,,
ఏసివచ్చె ఏటిగట్టు ,,
జారిపాయె బల్లెమేటు ,,
జారెడుమీద నిలినేసెర ,,
పోరిపాయె పందిరాజు ,,
యెనికితుంట్లు పట్టినాడు ,,
పందిరాజు మిందాయె ,,
పాలిగాడు కిందాయె ,,
పాలిగాడు వోవలప్ప ,,
పాలపేగులెల్లిపాయె ,,
యెల్లిన్ని పేగులన్ని ,,
దట్టిలోన గట్టినాడు ,,
ఏసెనన్న మరసంకనబాకు ,,
పందిరాజు పడిపాయె ,,
వోవలప్ప పడిపాయె ,,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వూరిలోటి జనమంత ,,
వేవలప్ప పాలిగాన్ని ,,
పందిరాజుకు బండిగట్టి ,,
పుద్దురూని కండపోయి ,,
వూరిమెరవని చేసినారు ,,
వూరిముందర చేనిలోన ,,
సామాదిగట్టినారు ,,

卐 卐

## ౭. తత్త్వ దృష్టి

జానపదులు నిరంతర జీవితంలోని ఒడుదుడుకుల్ని అనుభవించి ఇతరులకు ఆలోచింపచేసే విధంగా నర్మగర్భంగా కొన్నిగేయాలను కవి కట్టారు వాటిని తత్త్వగేయాలు అన్నారు. బ్రహ్మంగారితత్త్వాలు అందర్ని ఆకొట్టుకొన్నాయి. బ్రహ్మంగారి ప్రభావం ఈనాటికి గ్రామీణుల్లో గట్టిగా ముద్రవేసుకొంది. ఈనాడు గ్రామాల్లో కరెంటునుగూర్చి ఇలా ప్రచారంలో వుంది. బ్రహ్మంగారు ఆకులెనితీగ గ్రామగ్రామానికి అల్లుకొంటుంది ప్రతిమారుమూల గ్రామానికి అల్లుకొంటే ఒక్కసారిగా భగ్గుమంటుంది అని తెలిపారట. అలాగే వేపచెట్లు కల్లుకారట్ం ఇవన్నీ జరిగిన సంఘటనలు. తత్త్వగేయాలు గ్రామీణుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి. పాపులమ్మ తత్త్వం లింగతత్త్వం మొ॥ పేర్లతోకూడా కన్పిస్తున్నాయి వీటిని తెల్సుకోవాలంటే చాలాకష్టం అర్థం తెలుసుకొంటే ఇంతేనా అనుకొంటారు. ఈగేయాలపై ప్రత్యేకంగా పరిశోధన జరుగలేదు. పరిశోధనా గ్రంథాలలో పరిశోధకులు వివరించారు. కొన్నివ్యాసాల రూపంలో వెలువరించారు. ఈ గేయాలను ఏకునాదం లయగావాయిస్తూ ఇల్లిల్లూతిరుగుతూ బిక్షుక గాయకులు ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



—; పూర్వ పరిశోధన :—

ఆచార్య బి. రామరాజు తెలుగు జానపదగేయ సాహిత్యం (పుట-४०० ४४२) లో వేదాంత సంబంధములు శీర్షికలో వివరంగా చర్చించారు. ఆర్వీయస్ సుందరం తెలుగు, కన్నడ జానపదగేయాలు (పుట-89-92) లో వేదాంతమార్గము క్రింతం వివరించారు. చిగిచర్ల క్రిష్టారెడ్డి ధర్మవరం తాలూకా జానపదగేయాలు (పుట-123-126) అనే గ్రంథంలో తత్త్వ గేయాలు శీర్షికలో తెలిపారు.

వ్యాసాలు

1 తత్త్వగేయాలు-బ్రహ్మసారం-ఎం. హనుమంతప్ప (స్రవంతి-జనవరి 1982)

2 తత్త్వగేయాలు-చిగిచర్ల క్రిష్టారెడ్డి-సప్తగిరి-జులై-1984

## తాత్త్వికపు పాటలు

1 గంగానకల కోడికూసె మేడలోన కొలువుతీరె
భక్తురాలు పాలరెడ్డెమ్మ రెడ్డెమ్మతల్లి భక్తురాలు పాలరెడ్డెమ్మ
చిత్తూరుజిల్లాలోన వాయిలాపాడు తాలూకాలో
పుట్టింది చెర్లోపల్లిలో రెడ్డెమ్మతల్లి పెరిగింది చెర్లోపల్లి
చిగురుమాను సిగ్గేనమ్మా పలువరేడు దువ్వేనా
చిక్కుదీసి కొప్పుకట్టమ్మ రెడ్డెమ్మతల్లి
సిరిగందంబొట్టు పెట్టమ్మ వూరికొత్తరానా దారికేదెచ్చినాన
ఏడుమంది వన్నగారమ్మ రెడ్డెమ్మతల్లి ఏడుమందికన్నెరమ్మ
ఏడుమంది వన్నగారు ఏడుగాండ్ల ఎద్దులాగట్టా
యర్రజొన్న యిత్తినారమ్మ రెడ్డెమ్మతల్లి యర్రజొన్నలిత్తినారమ్మ
ఏడుమట్లబాయికాడ యర్రజొన్న చేనికాడ వతిశలరాయి
తీసుకొని కావుకావున గువ్వలుతోలును రెడ్డెమ్మతల్లి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



తల్లితురకవారు దండువచ్చి ఆమెపైన బ్రమచినారు
గుండురెండు వప్పులాయెను రెడ్డెమ్మతల్లి వప్పులోననిలిచినావమ్మ
పిల్లలేని గొడ్డువారు వరానికి వచ్చినారు
వరములిచ్చి పంపవేవమ్మ రెడ్డెమ్మతల్లి

2 రామనవమికిపోయి నీవు సింతఏలర వన్నయా
సీగ్రముగ నాచెంతచేరి చెప్పవేమిరా వన్నయా
సెల్లెలా వో శారదాంబ సెప్పజాలను గోరమూ
కల్లకాదని నిజముతెలిపెద కరుణలేలని సంగతి
సెప్పజాలక దుక్కపోయె సంగతేమిరా వన్నయా
ఆదరముగ నొకరినొకరము పడవయెక్కితిమి సెల్లెలా
గోదావరిలో పడవమునిగి గోరమైన మరనమూ
మరనామని వినిపింతు వక్కడ ఏమిజరిగెర వన్నయా
మహిమగల శ్రీరామనవమిలో మరనమేమిటి రన్నయా
వంటిరిగ నువ్వచ్చినావె వదినయేదిరా వన్నయా
జంటబాసి యింటికిటుల వచ్చినావురా వన్నయా
వదిన వదినాయని బాదపడెదవూ ఏమిలాబము సెల్లెలా
యెన్నిసెప్పినా నిజముకాదని నిక్కమ్ము నిన్నడిగెద
అందరమిటుల మరణమైయిరో అసలు తెల్పర వన్నయా
బక్తితో శ్రీబద్రాదిగిరికి మేముపోతిమి సెల్లెలా
ముక్తిపొందను శక్తిలేక మునిగిపోతిమి సెల్లెలా

3 కొండకొండాన రామ కోదండరామ కోదండ రామరామయ్యో
కొండనాయావు కోడెనీనింది దూడనీనిందో రామయ్యో
మనయావు పాలన్ని రేపల్లెచెరె రేపల్లెచెరె రామయ్యో
పారువాతికిప్పించె పావులతోపాలు పావులతోపాలు రామయ్యో
భూదేవికిప్పించె బుడిగెలతోపాలు బుడిగెలతోపాలు రామయ్యో
కొట్టాకుమాలమీద నెమిలికూసెండె నెమిలికూసుండె రామయ్యో
యాటగాడొచ్చినాడు లేచిపాయెనెమలి లేచిపాయెనెమలిరామయ్యో
యాయాటగాడమ్మ యేరెడ్డికొడుకు యేరెడ్డికొడుకు రామయ్యో
మనయాటగాడమ్మ మనమద్దులేటి మనమద్దులేటి రామయ్యో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



రాయచోటితాలుకా నన్నిచ్చినారు నన్నిచ్చినారు రామయ్యో
రాకుండా పోకుండా రాగెనాటినారు వరినాటినారు రామయ్యో
బాయిలోన బాపనయ్యజపము సేయంగ జపముసేయంగ రామయ్యో
మాదిగోల్ల పడుచుపిల్ల నీల్లకొచ్చింది నీల్లకొచ్చింది రామయ్యో
నామిద మనసుంటే మావిటికి రామయ్య మాయింటికే రామయ్యో
మీయిల్లుచూల్లేదు నిన్నుసూల్లేదు మీయిల్లుసూల్లేదు రామయ్యో
వూరికుత్తరాన వుయ్యాలపల్లి వుయ్యాలపల్లిరో రామయ్యో
వుయ్యాలపల్లికాడ వేసెనాముకొట్టాలు బేసినామకొట్టాలు రామయ్యో
రాజులాకు వేసినాము రాజుమేడాలు రాజుమెడాలు రామయ్యో
చుట్టూరి పారుగోడ సున్నపుగట్టు సున్నపుగట్టు రామయ్యో
చున్నవుగట్టుకాడ జాలారిబండ జాలారిబండో రామయ్యో
జాలారిబండకాడ జారిరావయ్యా దూరిరావయ్యా రామయ్యో
వచ్చినానె వచ్చినానె మాదవాసెరంబ నువుసెప్పినట్టు రామయ్యో
రెడ్డోరిదొడ్లోన దూడసచ్చిందో పడ్డసచ్చిందో రామయ్యో
నాలుకాళ్ళుకట్టుకోని ఎత్తుకురావయ్యా తీసుకరావయ్యా రామయ్యో
తెచ్చినానె తెచ్చినానె మాదవాసిరంబ నువుసెప్పినట్టు రామయ్యో
వుప్పుకారముపెట్టి మెప్పుంగ వండవయ్యా రామయ్యో
వండినానె వండినానె మాధవసరంబ నువుసెప్పినట్టు రామయ్యో
తొలిగెంటి మలిగెంటి నువ్వేతినవయ్యా నువ్వేతినవయ్యా రామయ్యో
తిన్నానె తిన్నానె మాదవాసిరంబ నువుసెప్పినట్టు నువుసెప్పినట్టు
రామయ్యో
జాలారిబండకాడ జారిపోవయ్యా దూరిపోవయ్యా రామయ్యో
పొయ్యినానె పొయ్యినానె మాదవాసిరంబ నువుసెప్పినట్టు రామయ్యో

4 తంధన్నతానె తందనాన తానందన్నతానె తందానాన
వుత్తరాది పాయెరా యిత్తనాలు తెచ్చెరా
సాలుబండలకాడ సల్లొచ్చె మేదరి
మొలిచిందోలేదని చూసొచ్చె మేదరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



సూసికడవెడు నీరు పోసెచ్చె మేదరి ॥తందన॥
మేదారి నీబిడ్డ పైపైన గట్టెరా
పచ్చమల్లాకుపోయి పదివేలు తెచ్చెరా
యర్రమల్లాకుపోయి ఏడువేలు తెచ్చెరా
నల్లామల్లాకుపోయి నాలుగువేలు తెచ్చెరా ॥తందన॥
నీల్లుపోసింది నూరింది నున్నపైన పెట్టింది
పాలుపోసి నూరింది పదునైన పెట్టింది
తనచేతి కత్తితో తరిదెబ్బతీసింది
చిన్నచిన్న దబ్బలన్ని చించాటలల్లెరా
పెద్దపెద్ద దబ్బలన్ని పెద్దచాటలల్లెరా
జారిపోయిన దబ్బలన్ని జల్లెల్లు అల్లింది
యిరిగిపోయిన దబ్బలన్ని యిసనకర్రలల్లింది ॥తందన॥
యెండికాగులతోనా వేడినీళ్ళు కాసింది
ముంచుకోను మున్నూరు ముంతలేకావించి
జాలాటిబండెక్కి జలకంబు లాడింది
వంకోని పోసెరా వంకల్లు పారంగ
పూరుతిరిగి ఆనీరు పసుపుతోట పారింది ॥తందన॥
చాటతోమె అల్లింది మోపైనకట్టింది
అత్తరో బైయుత్త విసనగిరి పట్నము చాటలమ్మ పోతానే
వద్దొద్దుకొడలా నాముద్దుకొడలా
విసనగిరి రాజుకొడుకు ఓమారుత మయినోడు
పొయ్యేవాళ్ళు కానంట వచ్చేవాళ్ళు లేదంట ॥తందన॥
భూదేవి నేడుకోని భుజానకెత్తింది
తల్లిదండ్రి నేడుకొని తలపైకి నెత్తినాది ॥తందన॥

5 యెండియెండని చెరువుకింద నిండియెుక్క వానకురిసె
నండానన్నాది యండానన్నది
యెద్దులు మడకలు లేనివారు చేసిరి యకరాసెద్యమన్నా
యెద్దులులేవన్నా వకనికి మడకలేదన్నా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



వచ్చిరియిద్దరు సుట్టాలన్నా కాళ్లులేవన్నా వకనికి కండ్లులేవన్నా
కాళ్లుకండ్లు లేనివారు చిల్లరమల్లర తీసుకొని
ధర్మరం సంతకుపోతే సంతేకానన్న సంతలో సరుకేలేదన్నా
అడుగులేదన్నా వకనికి అంచేలేదన్నా
అడుగు అంచులేని కుండలోపోసితి ఘూడుశేర్లబియ్యం
వుడకానన్నది వకటి యడకనన్నాది
వుడకని యడకని కూట్లోకి వచ్చిరియిద్దరు చుట్టాలన్న
నోరులేదన్నా ఒకనికి కడుపేలేదన్నా
నోరుకడుపు లేనివారు వుడకనియెడకని కూడుతినీ
పండలేరన్నా వకరు కూర్చోలేరన్నా

6 ఏవూరు పాములన్న ఏదేశం పాములన్నా
తూరుపుదేశం నాదమ్మ తుంగభద్ర నాదమ్మ
పడమటిదేశం నాదమ్మ పత్తికొండ నాదమ్మ
ధచ్చినదేశం నాదమ్మ పనికొండ నాదమ్మ
వుత్తరదేశం నాదమ్మ వుయ్యాలవాడ నాదమ్మ
తూరుపుదేశం పోయితిని పాములులేక వచ్చితిని
పడమటదేశం పోయితిని పాములులేక వచ్చితిని
దచ్చినదేశం పోయితిని పాములులేక వచ్చితిని
వుత్తరదేశం పోయితిని పాములులేక వచ్చితిని
నెల్లూరుదేశం పోయితిని నీరుగట్టు పురుగునే తెచ్చితిని
యింతపెద్ద పామన్నా యాడతెచ్చినావు పాములన్నా
మడూరు మాసనపల్లెలో తల్లిపేరిమఖ్ఖలోనే తెచ్చితిని
యర్రయర్రని పామన్న ఎంతినేర్చగా వున్నదన్నా
పచ్చపచ్చాని పామన్న పారాడుచున్నది పాములన్నా
పామూకు పాలన్న పాములన్నా పంచదార చక్కెరపామన్నా
ఎంతమంచివాడవు పాములన్నా ఏతల్లికన్నది పాములన్నా
మావూరుమంచిదిపాములన్నా వుండటానికియిల్లులేదు పాములన్నా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



7 అన్నలారా నాయన్నలారా నను ఆదరింపుమోరన్నా
దిక్కులేని యీదీనునిపైకరున చూపరన్న ॥అన్న॥
ననుగన్నతల్లి గోవిందమ్మ పూలకుననుపంపె
వచ్చేతల్లికె వీరబ్రహ్మము జీవసమాధాయె ॥అన్న॥
యెవరిని చూస్తును ఎందుబోదును అన్నావీరన్న
వక్కసారి ఆవీరబ్రహ్మమును చూచివెల్లెదన్న ॥అన్న॥
కులముతక్కువ సిద్దయ్యనీవు ఏలయిటువస్తివి
యింతవరకు నీఆటలు సాగాయి యింకసాగవులేరా ॥అన్న॥
కొట్టదన్న తిట్టదన్న అండజేరితి వోరన్న
వక్కసారి ఆవీరబ్రహ్మమును చూచివెల్లెదన్న ॥అన్న॥
అన్నహారమువదలిపెట్టి నీఅండజేరితి వోరన్న
తనివితీరగా వీరబ్రహ్మమునుచూచి వెల్లదన్న ॥అన్న॥

8 నాదోబ్రహ్మనంద నాగురువుసామి
దేవరా గురువురా నావో బ్రహ్మనంద నాగురువుసామి
గుడిచుట్టుతిరిగాను గుడిలో ఎవ్వరులేరు
గురువుతేని శిష్యుడై పోతినయ్యోయ్యో ॥నాదో॥
కొండవంటిది ఆశ గొడుగువంటిది నీడ
నీడలేనితనయుడై పోతినయ్యయ్యో ॥నాదో॥
రుక్షములొకటైన పక్షులు పదివేలు
రుక్షములొదలిన పక్షినయిపోతినయ్యయ్యో ॥నావో॥
తండ్రిలెంచ రాగాని తల్లివక్కతెనాకు
తండ్రిలేని తనయునై పోతినయ్యయ్యో ॥నాదో॥
తండ్రి వీరబ్రహ్మం తల్లిగోవిందమ్మ
తండ్రిలేని తనయునైపోతినయ్యయ్యో ॥నాదో॥
బనగానిపల్లెకు పూలాకునసుపంపి
నిలువుసమాదిలో కొలువైన మాతండ్రి
దరనిలో వన్నూరుదాసె మహెబాబు
కందిమల్లయ్యపల్లె కారనవాస
నమ్మివచ్చితినయ్య నాపాలిదేవ ॥నాదో॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



9 దేవదారుపూలకు నేవెళ్ళేదా
దేవదేవుని పూజకే నేవెళ్ళేదా
మనోరంజనిపూలు మనసైన మాధవపూలు
నాఆత్మారాములపూలు నానిత్యారాధనపూలు
పూలునేను కోసుకొని తెచ్చేదా
దేవదేవునిపూజకే నేతెచ్చేదా ॥దేవ॥
నాతల్లిదండ్రివి నీవే నాగురువుదైవంనీవే
నిన్నునేను నమ్మినాను బ్రహ్మయ్యా
నీవేనాకు సర్వం గురుదేవ ॥దేవ॥
నేకోరిన కోర్కెలు తీరునాజన్మతరించునునేడు
పరమాత్ముని నమ్మినదినమూ
నాపూర్వజన్మఫలము పావనంబు పాదసేవచేసేదా
సాధుసిద్ధుని బ్రోవవయ్యా బ్రహ్మయ్యా
మహిలోనన్ను పురమహిమబాటు నీవేపురము
కందిమల్లయపల్లెవాస గురుదేవ
సాధుసిద్ధుని బ్రోవవయ్యా బ్రహ్మయ్యా ॥దేవ॥

10 విడువరాసిద్ధా విడువారా గురుమతమునీవు
రమ్మంటేరావేమి సిద్ధా నీకుపోషించేవారెవరు
మంకుతనములు మానిరారా పోవుదమేగ।
విడువనో తల్లి విడవనో గురుమతమునేను
నేనువిడువానో తల్లివిడవానో
విడిచిరాలేనమ్మ తల్లీ వీరబ్రహ్మమును విడచినేను
విడచిపెట్టుటకైన మనసొప్పదమ్మ
భక్తిమార్గంచూపే ముక్తినిచ్చేటి గురువు
విడచిరాలేనమ్మ తల్లీ వీరబ్రహ్మమును విడచినేను
సాహసించలేనురా హిందుగురువుని చేరుకట్టిన
చిత్తుడక్కలు బ్రష్టుడాయెమె
రమ్మంటేరావేమి సిద్ధా నీకుపోషించేదెవరరో బిడ్డా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కోపమేలను తల్లి కాదునాగురుసేవ
జన్మరహింతబాయె జాడతెలిపేటి గురువు
విడచిరాలేనమ్మ తల్లీ వీరబ్రహ్మమును విడచినేను
ఏకవరమున కన్నవక్క పుత్రుడవు నీవు
జనని జనకుల మాట జవదాటకూడదు ధర్మము
రమ్మంటేరావేమి సిద్దానీకు పోషించేదెవరురాబిడ్డా
తల్లినేచేసిన గోహత్యదోసమున గోగును చంపినపాపినే
వోతల్లివిడచి రాలేనమ్మ తల్లి వీరబ్రహ్మమును విడచినేను
దిక్కు ఎవ్వరులేరు దయచూడునాకు
ముసలితనమున ముద్దెవరిస్తారు
రమ్మంటె రావేమిసిద్దా నీకు పోషించెదెవరు బిడ్డా
భయమేల ఓతల్లి భగవంతుని కొలుసు
విడచిరాలేనమ్మతల్లీ వీరబ్రహ్మమును నేను ఇప్పుడు
కోరికలెన్నియు కొడుక నీటిపాలాయన
ఆసలన్నియు తనయ అడవిపాలాయన
రమ్మంటే రావేమి సిద్దా నీవు పోషించేదెవరు బిడ్డా
ఎంతవేడినకానీ రానమ్మ ఓతల్లి
వీరబ్రహ్మము పాదము విడచి రాలేనమ్మ
విడచిరాలేనమ్మా తల్లి వీరబ్రహ్మమును విడచిరాలేను
నోముపలమంతయు నీటముంచితివినీవే
రమ్మంటేరావేమి సిద్దా నీకుపోషించేవారెరు బిడ్డా
సిద్దయ్యే ధరనిలో నన్నురు దాసేమ హేబాబు
కండిమల్లయ్యపల్లె కారననెలకొన్న వీరబ్రహ్మముపాదం
విడచిరాలేనమ్మ నేను విడచీ రాలేనమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

# ఉపయుక్త గ్రంధసూచి

1 ఆదిశేషువు శ్రీహరి (1967) జానపద వాఙ్మయ పరిచయం
నవ్యవిజ్ఞాన ప్రచురణ

2. కృష్ణారెడ్డి చిగిచర్ల (1984) ధర్మవరం తాలూకా జానపదగేయాలు-
జానపద కళాభారతి-సుబ్బరావుపేట-ధర్మవరం-అనంతపురం

3 గంగప్ప యస్. (1976) తెలుగుదేశపు జానపదగేయాలు.
పౌరసంబంధశాఖ-హైదరాబాదు

4 దొణప్ప తూమాటి (1975) జానపద కళాసంపద-నిర్మలా పబ్లికేషన్స్
విశాఖపట్నం-3

5 దేవకి యం. కె. (1983) తెలుగు బాలగేయసాహిత్యం-పండుపెన్నెల
ప్రచురణలు-ఆంధ్రభారతి-యస్. కే. యు-అనంతపురం

6 మోహన్ జి యస్. (1981) జానపద విజ్ఞాన వ్యాసావళి శ్రీనివాస
పబ్లికేషన్స్-మలయనూరు-515761 కళ్యాణదుర్గం-అనంతపురం

7 రామరాజు బి. (1974) తెలుగు జానపదగేయసాహిత్యం- విజ్ఞాన
ప్రచురణలు-చిక్కడపల్లి-హైదరాబాదు

8 రఘుమారెడ్డి యెల్దండ (1979 పల్లెపదాలలో ప్రజాజీవనం-గురుకుల
పీఠం-హైదరాబాదు

9 లింగారెడ్డి గోపు. (1982) తెలంగాణా గ్రామికగేయాలు-సుషిమా
పబ్లికేషన్స్-కరీంనగర్

10 సుందరం ఆర్వీయస్ (1976) తెలుగు, కన్నడ జానపదగేయాలు
జానపద విజ్ఞానభారతి-మైసూరు

11 ప్రేమలతరావి (1984) తెలుగుజానపద సాహిత్యం పురాగాధలు
2-2 11 5-10 తిలక్‌నగర్-హైదరాబాద్

पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय
79661

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Access on
Class 717153
Dat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded Free of Cost And
With the Compliments of the
Department of Education,
Government of India, New Delhi



పుట్టింది : సుబ్బరావుపేట,
1954 జూలై 25

చదివింది : సుబ్బరావుపేట, ధర్మవరం.
అనంతపురం.

వృత్తి : తెలుగు అధ్యాపకము
శ్రీ వై. యస్. రాజారెడ్డి డిగ్రీ
కళాశాల, పులివెందుల.

జీవితధ్యేయం: అనంతపురం జిల్లా జానపద
విజ్ఞాన సేకరణ, నృత్యాల్ల సేక
రణ, నృత్య ప్రచారం, నృత్య
కళాకారులకు సహాయపడటం.

★

ముద్రిత గ్రంథాలు

1. ధర్మవరం తాలూకా జానపద గేయాలు.
2. గ్రామీణ సంస్కృతి (అనంతపురం జిల్లా జానపద గేయాలు)

అముద్రితాలు

1. జానపద నృత్య కళారూపాలు.
2. ధర్మవరం జానపద గానం
3. జానపద కథాగేయాలు (సుబ్బరావుపేట)
4. జానపద కళారూపం – చెక్కభజన
5. జానపద కళారూపం – కోలాటం
6. జానపద కళారూపం – ఉరుములు
7. జానపదుల ఆటపాటలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar